పేజీలు :12
వెల :5/-

జాతీయ తెలుగు దినపత్రిక
www.mediatodaydaily.com

# మీడియా టుడే

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 | సంచిక : 51 | శుక్రవారం 22-5-2026 | పేజీలు 12 | వెల 5/-

# కేటీఆర్ అసలు మనిషేనా!?

**కేటీఆర్‌ది ముమ్మాటికీ శాడిజమే**

**బాలికను అడ్డం పెట్టుకుని రాజకీయాలు చేస్తారా!?**

**బండి సంజయ్‌కు, కేటీఆర్‌కు మధ్యన ఏదో పంచాయితీ ఉన్నట్లుంది**

**కేటీఆర్ జడ్జిగా.. ప్రవీణ్‌కుమార్ దర్యాప్తు అధికారిగా శిక్షలు కూడా వేసేశారు**

**డ్రగ్స్‌తో దొరికిన బావమరిది, పార్టీ మాజీ ఎమ్మెల్యే గురించి మాట్లాడలేదేం!?**

**బీఆర్ఎస్ వాళ్లు మనుషులేనా? రైతు మృతదేహం దగ్గర నవ్వుతూ సెల్ఫీలా!?**

**బీఆర్ఎస్ అనుకూల మిల్లర్లు, నేతలు ధాన్యం లారీ లోడ్ దించనీయడం లేదు**

**బీఆర్ఎస్‌ది ఆర్గనైజ్డ్ క్రైం: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపాటు**

**అమ్మాయి దుస్తుల గురించేనా.. అబ్బాయిల పెంపకాన్ని ప్రశ్నించరా?: మీనాక్షి**



**హైదరాబాద్, మే 21: మీడియా టుడే**

"కేటీఆర్ అసలు మనిషేనా!? రాజకీయాన్ని, సమస్యను వేరుగా చూడాలి. రాజకీయంగా నాతో కొట్లాడాలి. కానీ, మైనర్ బాలికను అడ్డుపెట్టుకుని రాజకీయం చేయడమేంటి!? బాలికను అడ్డం పెట్టుకుని ఏదో చేయాలనే శాడిజం ఏంటి!? ఇది ముమ్మాటికీ శాడిజమే" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మనిషికి ఉండాల్సిన కనీస విలువలు గానీ, మానవత్వం గానీ బీఆర్ఎస్‌కు, ఆ పార్టీ నాయకులకు లేవని, వాళ్లు అసలు మనుషులుగా కూడా వ్యవహరించడం లేదని మండిపడ్డారు. వరి వేస్తే ఉరి అని చెప్పినవాళ్లు ఇప్పుడు సిగ్గు లేకుండా రైతుల కల్లాల దగ్గరకు వెళ్తున్నారని, పైగా మరణించిన రైతు దగ్గర నవ్వుకుంటూ సెల్ఫీలు తీసుకుంటున్నారని మండిపడ్డారు. వాళ్ల దగ్గర దొంగ సొమ్ము చాలా ఉందని, రైతు కుటుంబానికి ఎంతో కొంత సాయం చేయవచ్చని, అయినా చేయడం లేదని తప్పుబట్టారు. సాయం చేయకపోగా ఈ శవ రాజకీయాలు ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి వివేక్‌తో కలిసి గురువారం సచివాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా.. ఇటీవల రాష్ట్రంలో చర్చనీయాంశంగా మారిన మైనర్ బాలిక పోక్సో కేసు విషయం గురించి సీఎం రేవంత్‌ను విలేకరులు అడగ్గా.. దానిపై ఆయన స్పందించారు. "మైనర్ బాలిక వ్యవహారంలో ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నారు. ఇది చాలా సున్నితమైన అంశం. దానిని కూడా రాజకీయం చేస్తున్నారు. బండి సంజయ్‌కు, కేటీఆర్‌కు మధ్యన ఏదో పంచాయితీ ఉన్నట్టుంది. దానిని పిల్లల మీద పెట్టి కేటీఆర్ రాజకీయం చేస్తున్నారు. ఇది ఎంతవరకు సమంజసమో వారే ఆలోచించుకోవాలి" అని వ్యాఖ్యానించారు. బండి భగీరథ్‌ను అరెస్టు చేశామని పోలీసులు చెప్పారని, తాను దానినే నమ్ముతున్నానని తెలిపారు. పోలీసులను ఇంటికి పిలిచి అప్పగిస్తే దాన్ని సరెండర్ అంటారని, అప్పా జంక్షన్ దగ్గర నాకాబందీ నిర్వహి స్తున్న సమయంలో భగీరథ్‌ను అదుపులోకి తీసుకున్నామని పోలీసులు తనకు చెప్పారని తెలిపారు. అరెస్టు చేశామని పోలీసులు చెబుతుంటే, సరెండర్ చేశామని సంజయ్ అంటున్నారని, అప్పా జంక్షన్ ఎవరి ఇల్లు అని ప్రశ్నించారు. భగీరథ్‌పై పోక్సో కేసు విషయంలో ప్రభుత్వం చట్టపరంగా చర్యలు తీసుకుందని, కానీ, కేటీఆర్ జడ్జిగా, ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్ దర్యాప్తు అధికారిగా (ఐ.వో)గా వ్యవహరించి వాళ్లే శిక్షలు కూడా వేశారని తప్పుబట్టారు. "ఈ కేసు చాలా సున్నితమైనది. ఎవరి పేర్లు చెప్పడానికి వీల్లేదు. బీఆర్ఎస్ నేతలు మాత్రం సదరు మైనర్ బాలికను రోడ్లపైకి తీసుకొస్తున్నారు. దాంతో, ఆ అమ్మాయి కుటుంబం ఆవేదన చెందుతోంది" అని బండి సంజయ్ కొడుకు విషయంలో ఇంతస్థాయిలో మాట్లాడిన కేటీఆర్.. ఫామ్‌హౌస్‌లో డ్రగ్స్ తీసుకుని దొరికిన తన బావ మరిది విషయంలో ఎందుకు మాట్లాడలేదని నిలదీశారు. పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లాలని ఎందుకు చెప్పలేదని ప్రశ్నించారు. "దీపావళి పండుగ చేసుకుంటుంటే ఎలా అరెస్టు చేస్తారని ప్రశ్నిస్తూ, ఎదురు తిరిగారు. వాళ్ల పార్టీకి చెందిన మరో ఎమ్మెల్సీ కోడి పందేల్లో దొరికాడు. ఆర్థిక లావాదేవీలతో దుబాయ్‌లో చనిపోయిన తన మిత్రుడి గురించి కానీ, ఫామ్‌హౌస్‌లో డ్రగ్స్‌తో దొరికి పోలీసులపై కాల్పులు జరిపిన బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గురించి కానీ ఎందుకు మాట్లాడడం లేదు!? పార్టీ మాజీ ఎమ్మెల్యేకి కనీసం నోటీసు కూడా ఇవ్వలేదు. పార్టీ నుంచి సస్పెండ్ చేయలేదు. ఇంతకంటే సిగ్గు తప్పిన వ్యక్తులు ఉంటారా!? డ్రగ్స్‌తో దొరికి, పోలీసులపై కాల్పులు జరిపిన వ్యక్తి జాతిరత్నంలాగా కనిపిస్తున్నారని, ఇతరుల పిల్లలపై చట్టపరంగా చర్యలు తీసుకున్నా ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫామ్ హౌస్‌లో డ్రగ్స్‌తో దొరికిన కేటీఆర్ బావమరిదికి ఎలా అయితే నోటీసు ఇచ్చామో, బండి భగీరథ్‌కు కూడా అదేవిధంగా నోటీసు ఇచ్చామని తెలిపారు. "అమ్మాయి మేజర్ అని భగీరథ్ కరీంనగర్‌లో ఫిర్యాదు చేశారు. దాంతో, అమ్మాయి వయసు ఎంత, మేజరా, మైనరా అని నిర్ధారించాల్సి వచ్చింది. అందుకోసం ఆస్పత్రికి, పాఠశాలకు వెళ్లడంతోపాటు ఆధార్ కార్డు పరిశీలించి, పదో తరగతి పత్రాలు చూసి.. అమ్మాయి మైనర్ అని నిర్ధారించాం. దాని ప్రకారమే చట్టపరంగా చర్యలు తీసుకున్నాం. కేటీఆర్ కోర్టులో ఆయన జడ్జిగా, ప్రవీణ్‌కుమార్ ఐవోగా చెబితే సరిపోతుందా!?" అని మండిపడ్డారు. ప్రవీణ్‌కుమార్ ఇప్పుడు తీసేసిన తహశీల్దార్ అని, ఆయన ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలని ఎద్దేవా చేశారు. "మైనర్ బాలిక విషయంలో రాష్ట్రంలో ఇంత చర్చ జరుగుతుంటే ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ ఎందుకు బయటకు రాలేదు!? ఇతర పార్టీల నుంచి వచ్చిన వారిని పార్టీలోకి చేర్చుకునేందుకు జగిత్యాల వరకు వెళ్లిన వ్యక్తి.. కేటీఆర్ చెబుతున్నదే నిజమైతే బాలిక విషయంలో ఎందుకు మాట్లాడడం లేదు!?" అని ప్రశ్నించారు.

# ఇక 'మర్యాద'గా లోన్ రికవరీ

- ఏజెంట్లు దుర్భాషలాడడం, వేధించడం కుదరదు
- ఉదయం 8 నుంచి రాత్రి 7 వరకే కస్టమర్లకు ఫోన్ చేయాలి.. మిత్రులు, బంధువులకు ఫోన్లు చేయరాదు
- వ్యక్తిగత సమాచారాన్ని సోషల్‌మీడియాలో పెట్టడం నేరం
- ఈ నెల 31 దాకా చట్ట సవరణ ముసాయిదాపై అభిప్రాయాలు తెలపాలి..
- అక్టోబరు 1 నుంచి అమల్లోకి



**న్యూఢిల్లీ, మే 21: మీడియా టుడే**

అవసరం కోసం బ్యాంకులో లోన్ తీసుకొని ఏవైనా ఇబ్బందుల వల్ల సకాలంలో తిరిగి చెల్లించకపోతే.. ఆ బ్యాంకు రికవరీ ఏజెంట్ల నుంచి ఎదురయ్యే వేధింపులు చెప్పనలవి కాదు. గంటగంటకు ఫోన్ చేయటం, నోటికి వచ్చినట్లు దుర్భాషలాడటం, బెదిరించటం ఒక్కటేమిటి.. వినియోగదారుడికి నరకం చూపిస్తారు. బ్యాంకుల ఉద్యోగులు కూడా వేధింపులకు పాల్పడతారు. ఇదేమిటని అడిగితే.. ఏజెంట్లు తమ ఉద్యోగులు కా దని బ్యాంకులు తప్పించుకుంటున్నాయి. ఈ వేధింపులన్నింటికీ చెక్ పెట్టేలా ఆర్బీఐ కీలక మార్గదర్శకాలు తేబోతోంది. 'రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా (వాణిజ్య బ్యాంకులు– బాధ్యతాయుత వ్యాపార నియమావళి) సవరణ మార్గదర్శకాలు– 2026' పేరుతో ముసాయిదాను విడుదల చేసింది. ఈ ముసాయిదాపై ఈ నెల 31వ తేదీ వరకు ప్రజల అభిప్రాయం కోరింది. ఈ సవరణ చట్టం వచ్చే అక్టోబరు 1వ తేదీ నుంచి అమల్లోకి రానుంది. ఇందులో 'లోన్‌రికవరీ ఏజెన్సీలు, ఏజెంట్లు' అనే పదాలకు ఆర్బీఐ స్పష్టమైన నిర్వచనం ఇచ్చింది. వీరికి కచ్చితమైన అర్హతలను, విధి నిర్వహణ నియమావళినీ నిర్దేశించింది. ఏజెంట్లు చేసే తప్పులకు బ్యాంకులు బాధ్యత వహించేలా నిబంధనలు పొం దుపర్చింది. కస్టమర్ల రక్షణకు పటిష్ఠమైన చర్యలను ప్రతిపాదించింది.

# యురేనియాన్ని వదులుకోం

**శుద్ధిచేసిన యురేనియం ఇరాన్‌లోనే ఉండాలి**

**ఆ దేశ సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ ఆదేశాలు**



**టెహ్రాన్, మే 21: మీడియా టుడే**

తన అణు కార్యక్రమాన్ని పూర్తిగా వదులుకునే ప్రసక్తే లేదని ఇరాన్ మరోసారి తేల్చిచెప్పింది. ఇప్పటి వరకు శుద్ధి చేసిన యురేనియాన్ని కూడా వదిలే ప్రసక్తే లేదని పేర్కొంది. ఈ మేరకు ఇరాన్ నూతన సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ తమ దేశ నాయకత్వానికి ఆదేశాలు జారీ చేశారు. ఇరాన్‌లోని కీలక ఉన్నతాధి కారులను ఉటంకిస్తూ రాయిటర్స్ వార్తా సంస్థ కథనం ప్రచురించింది. కాగా, ఇరాన్ యురేనియాన్ని వదులుకునే ప్ర సక్తే లేదని సుప్రీం లీడర్ మొజ్తాబా తాజాగా ఆదేశించా రని, ఇతర కీలక నేతలంతా దీనిపై ఏకాభిప్రాయంతో ఉన్నారని ఇరాన్ అధికార వర్గాలు పేర్కొన్నాయి. అయితే.. ఇరాన్ వద్ద ఉన్న శుద్ధి చేసిన యురేనియాన్ని కచ్చితంగా స్వాధీనం చేసుకుంటామని ట్రంప్ గురువారం వ్యాఖ్యానించారు. నిజానికి ఆ యురేనియం తమకు అవసరం లేదని, ఇరాన్ వద్ద ఉండవద్దన్నదే తమ లక్ష్యమని చెప్పారు.

# గోవధకు పాల్పడితే క్రిమినల్ కేసులు పెట్టాలి

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు డిమాండ్**



**హైదరాబాద్, మే 21 మీడియా టుడే**

గోవధకు పాల్పడేవారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు డిమాండ్ చేశారు. దేశంలో గోవధ నిషేధ చట్టాలు అమలులో ఉన్నప్పటికీ, కొందరు కావాలనే చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని ఆయన మండిపడ్డారు. గోమాతను కాపాడుకోవడానికి, చట్టాన్ని రక్షించడానికి శాంతియుతంగా ప్రయత్నిస్తున్న గోరక్షకులను, బీజేపీ కార్యకర్తలను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వారిపై పెట్టిన కేసులను తక్షణమే ఉపసంహరించుకోవాలని, కార్యకర్తలపై విధించిన బైండోవర్ చర్యలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గోవధ నిరోధక చట్టాన్ని రాష్ట్రవ్యాప్తంగా, ముఖ్యంగా హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో కఠినంగా అమలు చేయాలని అన్నారు. గోవుల అక్రమ రవాణాను అడ్డుకోవడానికి తనిఖీ కేంద్రాలను ఏర్పాటు చేయాలని రాంచందర్‌రావు గురువారం ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కాగా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ వచ్చే నెలలో రాష్ట్ర పర్యటనకు రానున్నారు. రాష్ట్రంలో పార్టీ సంస్థాగత బలోపేతంతో పాటు పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లే వ్యూహంతో ఆయన పర్యటన కొనసాగనుందని పార్టీ వర్గాలు తెలిపాయి.

# కేంద్ర మంత్రుల్లో వేటు ఎవరిపై?

**సేవాతీర్థ్‌లో సమావేశమైన కేంద్ర మంత్రివర్గం.. హాజరైన సహాయ, స్వతంత్ర, క్యాబినెట్ మంత్రులు**

**శాఖల వారీగా పనితీరు నివేదికలను వివరించిన క్యాబినెట్ కార్యదర్శి**

**కొందరు మంత్రులకు మోదీ క్లాసు**

**ప్రభుత్వ పనితీరు మారాలని హితవు**



**న్యూఢిల్లీ, మే 21 మీడియా టుడే**

కేంద్ర మంత్రివర్గంలో భారీగా మార్పులు, చేర్పులు జరగనున్నాయన్న అంచనాల నేపథ్యంలో గురువారం ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశం.. ఆ అంచనాలను బలపరిచే సంకేతాలనే ఇచ్చింది. తమ శాఖల పనితీరును వివరించే నివేదికలను వెంట తీసుకెళ్లిన మంత్రులు.. అప్పటికే ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంఓ) ఆయా శాఖల వారీగా తయారు చేసిన నివేదికలను చూసి ఖంగుతిన్నట్లు సమాచారం. తొలుత సమావేశాన్ని ఉద్దేశించి మోదీ మాట్లాడిన తర్వాత.. క్యాబినెట్ కార్యదర్శి మంత్రిత్వ శాఖల వారీగా మంత్రులు, వారి కార్యదర్శుల పనితీరును వివరించినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో ఆయా మంత్రులు, కార్యదర్శులు తమ బా?ధ్యతల నిర్వహణలో తీసుకున్న చర్యలు, లక్ష్యాలను సా?ధించడంలో వైఫల్యాలు, సరిదిద్దుకోవాల్సిన అంశాల గురించి మోదీ సమగ్రంగా సమీక్షించారు. వివిధ ప్రభుత్వ పథకాల అమలు తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసిన ప్రధాని.. మంత్రులకు, కార్యదర్శులకు క్లాసు తీసుకున్నట్లు సమాచారం. 'దీంతో తమలో ఎవర్ని తప్పిస్తారు? కొనసాగిస్తే ఇప్పుడున్న శాఖలోనేనా? లేకపోతే వేరే ఏదైనా శాఖకు మారుస్తారా?' అన్న ఆందోళన మంత్రుల్లో కనపడిందని విశ్వసనీయవర్గాలు తెలిపాయి.

ఐదు దేశాల పర్యటన ముగించుకొని బుధవారం రాత్రి తిరిగి వచ్చిన నరేంద్రమోదీ.. గురువారం సాయంత్రమే సహాయ మంత్రులతో సహా క్యాబినెట్ మంత్రులందర్నీ సేవాతీర్థ్‌లోని తన కార్యాలయంలో సమావేశానికి రావల్సిందిగా ఆదేశించారు. ఆయా శాఖలకు చెందిన సెక్రటరీలను కూడా ఈ సమావేశానికి పిలిచారు. 30 మంది క్యాబినెట్ మంత్రులు, ఐదుగురు స్వతంత్ర స్థాయి సహాయమంత్రులు, 36 మంది సహాయమంత్రులతోపాటు వారి కార్యదర్శులు హాజరయ్యారు. మోదీ మూడో దఫా పదవీ కాలానికి జూన్ 9తో రెండేళ్లు పూర్తి కానున్న నేపథ్యంలో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో పరిపాలనా ప్రాధాన్యతలను నిర్ణయించడం, మంత్రిత్వ శాఖల పనితీరుపై సమీక్షను ఎజెండాగా నిర్ణయించారు.

**సుదీర్ఘకాలం సంక్షోభం కొనసాగే అవకాశం**

ప్రధాని మోదీ ప్రసంగంతో సమావేశం ప్రారంభమైంది. పశ్చిమాసియాలో నెలకొన్న సంక్షోభంతో ఎదురవుతున్న ఇంధన సమస్య గురించి ప్రధాని వివరించారు. ఈ సంక్షోభం దీర్ఘకాలం కొనసాగే అవకాశాలున్నాయన్నారు. దేశంలో చమురు, ఇంధన నిల్వలు మరో 5 నెలల వరకు సరిపోతాయని, అయినప్పటికీ రాబోయే పరిణామాలకు ఇప్పటినుంచే సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. ఇప్పటికే ప్రజలను తాను అప్రమత్తం చేశానని, అయితే మొత్తం ప్రభుత్వ పనితీరు మారాల్సిన అవసరం ఉన్నదని.. ప్రతి ఒక్కరూ సైనిక క్రమశిక్షణతో పనిచేయాలని, వీలైనంతగా ప్రజాధనాన్ని పొదుపు చేయాలని మోదీ హితవు పలికినట్లు సమాచారం. ప్రపంచ పరిణామాల నేపథ్యంలో దేశం ఎదుర్కొనే క్లిష్ట పరిస్థితులకు కలిసికట్టుగా సమాయత్తం కావాలని, అత్యంత సమర్థవంతంగా పని చేసి మంచి ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని మోదీ పిలుపునిచ్చారు. నిరుద్యోగ సమస్యను ఎదుర్కొనేందుకు జాతీయ రోజ్‌గార్ మేళా గురించి కూడా చర్చించినట్లు తెలిసింది. సాయంత్రం 4.30 గంటలకు ప్రారంభమైన సమావేశం రాత్రి 9.45 గంటల వరకు కొనసాగింది. మధ్యలో 8.15 గంటల వద్ద కొద్దిసేపు అల్పాహార విరామం తీసుకున్నారు. కాగా, ఈ సమీక్ష ప్రాతిపదికగా త్వరలో భారీ ఎత్తున మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ ఉంటుందని, సహాయమంత్రులతో సహా దాదాపు 25–30 మంది మంత్రులకు ఉద్వాసన తప్పదని, కొత్తవారికి అవకాశం లభిస్తుందన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఈ నెలాఖరులోపు బీజేపీ ఆఫీసు బేరర్ల నియామకం పూర్తవుతుందని, మంత్రివర్గం నుంచి తప్పించే పలువురికి పార్టీలో బాధ్యతలు అప్పగిస్తారని సమాచారం. ఆ తర్వాత వెంటనే క్యాబినెట్ పునర్వ్యవస్థీకరణ ఉంటుందని సంబంధిత వర్గాలు తెలిపాయి.

# నిప్పుల కుంపటిలో దేశం

**చెలరేగుతున్న సూరీడు**

**తీవ్రమైన ఎండలు.. అల్లాడుతున్న జనం**



**న్యూఢిల్లీ, మే 21: మీడియా టుడే**

ఉత్తరం, దక్షిణం అని తేడా లేకుండా సూరీడు చెలరేగిపోతున్నాడు. యావత్‌దేశం ఎండల బారిన పడి మలమల మాడుతోంది. దేశ రాజధాని ఢిల్లీ గురువారం నిప్పుల కుంపటిలా మారింది. కనిష్ఠ ఉష్ణోగ్రతలు 31.9 డిగ్రీల సెల్సియస్ వద్ద నమోదయ్యాయి. గరిష్ఠం ఉష్ణోగ్రతలు 46 డిగ్రీలను చేరే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఢిల్లీలో ఈ స్థాయి ఉష్ణోగ్రతలు 14 ఏళ్ల తర్వాత ఇదే తొలిసారి. దీంతో భారత వాతావరణ విభాగం (ఐఎండీ) ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఇక యూపీ ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతోంది. ఆ రాష్ట్రంలోని బాందాలో బుధవారం 48 డిగ్రీలు నమోదైంది. ఇది దేశంలోనే అత్యధికం. ప్రయాగ్‌రాజ్ (46.4), ఝాన్సీ (45.9), వారణాసి (43) తదితర ప్రాంతాల్లోనూ ఎండలు తీవ్రంగానే ఉన్నాయి. ఎండల కారణంగానే పంట దెబ్బతినే ప్రమాదం ఉన్నందున యూపీలో పలు ప్రాంతాల్లో రైతులు వరినాట్లను వాయిదా వేస్తున్నారు. అలీగఢ్ వంటి పట్టణాల్లోనైతే మధ్యాహ్నం వేళల్లో లాక్‌డౌన్ విధించినట్లుగా.. రోడ్లు నిర్మానుష్యంగా మారుతున్నాయి. వచ్చే 3 రోజులు ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని పేర్కొంటూ ఐఎండీ యూపీకి రెడ్ అలర్ట్ జారీ చేసింది. రాజస్థాన్‌లోని జైపూర్, అల్వార్ నగరాల్లో రోడ్లను చల్లబరచటానికి అధికారులు ట్యాంకర్లతో నీళు చల్లిస్తున్నారు. పాదచారుల కోసం తాత్కాలిక గుడారాలను ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ఈ సీజన్‌లోనే గరిష్ఠ ఉష్ణోగ్రత 47.6 డిగ్రీల సెల్సియస్ పల్నాడు జిల్లాలోని పిడుగురాళ్లలో నమోదైంది. రాష్ట్రంలో 11 జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలను దాటాయి. ఉదయం 11 నుంచి సాయంత్రం 4 వరకూ బయట తిరగటం మానుకోవాలని ప్రజలకు ఏపీ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ సూచించింది. హిమాచల్‌ప్రదేశ్‌లో పలు ప్రాంతాల్లో 43 నుంచి 45 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఒడిశా రాజధాని భువనేశ్వర్‌లో గురువారం ఉదయం 38.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనా, అధిక తేమ కారణంగా వేడి 50 డిగ్రీలను దాటిందా అన్నట్లుగా ఉందని వాతావరణ నిపుణులు తెలిపారు. మొత్తమ్మీద దేశమంతటా ఎండలు మండుతున్నాయి. వాటి నుంచి ఉపశమనం లభించాలంటే ఈ నెలాఖరు వరకూ ఆగాల్సిందేనని ఐఎండీ పేర్కొంది. సాధారణంగా జూన్ 1న కేరళ తీరాన్ని తాకే నైరుతి రుతుపవనాలు ఈ నెల 26 నాటికే ప్రవేశించవచ్చని అంచనా వేసింది. ఈ నెల 16వ తేదీనే అండమాన్ నికోబార్ దీవులను రుతుపవనాలు చేరుకున్నాయి. కేరళ నుంచి రుతుపవనాలు ఉత్తరాదికి విస్తరించటానికి కొన్ని వారాల సమయం పడుతుంది. ఏటా దేశంలో కురిసే వర్షాల్లో 70 శాతం నైరుతి రుతుపవనాల ప్రభావంతోనే పడుతుంటాయి.

# ఆధునిక భారత శిల్పి

**టెలికాం, కంప్యూటర్ రంగాల విప్లవ పితామహుడు**

**నవోదయ విద్యాలయాల స్థాపకుడు రాజీవ్ గాంధీ**

**ఆయన వేసిన పునాదులపైనే నేటి నవభారతం: నీలం మధు ముదిరాజ్**

**ఇస్నాపూర్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ కౌన్సిలర్ల ఆధ్వర్యంలో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి**

**ముఖ్య అతిథిగా హాజరై నివాళులర్పించిన నీలం - వృద్దులకు పండ్ల పంపిణీ**



**ఇస్నాపూర్ ప్రతినిధి, మీడియా టుడే, మే 21 :**
భారతదేశాన్ని ఆధునిక ప్రపంచం వైపు నడిపించిన మహోన్నత దార్శనికుడు, మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ కొనియాడారు. గురువారం రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చిట్కుల్ లో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు ఏర్పాటు చేసిన స్మారక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని నివాళులర్పించి, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా ఉన్న 1984--1989 కాలం దేశ చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించదగ్గదని, ఆయన తీసుకువచ్చిన విప్లవాత్మక చట్టాలు, దూరదృష్టితో కూడిన విధానాలే నేటి నవభారత ప్రగతికి బలమైన పునాదులని స్పష్టం చేశారు. స్వార్థ రాజకీయాలకు చెక్ పెడుతూ 1985లో రాజీవ్ గాంధీ తెచ్చిన 52వ రాజ్యాంగ సవరణ ద్వారా పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం దేశంలో రాజకీయ స్థిరత్వాన్ని, పారదర్శకతను కాపాడిందని తెలిపారు. అలాగే, దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందనే నమ్మకంతో 1988లో 61వ రాజ్యాంగ సవరణ ద్వారా ఓటు హక్కు కనీస వయస్సును 21 నుండి 18 సంవత్సరాలకు తగ్గించి, కోట్లాది మంది యువతను దేశ నిర్మాణంలో భాగస్వాములను చేసిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. విద్యారంగాన్ని ఆధునికీకరిస్తూ 1986 జాతీయ విద్యా విధానం ద్వారా గ్రామీణ ప్రతిభను వెలికితీసేందుకు ఆయన 'నవోదయ విద్యాలయాలు' స్థాపించారని గుర్తుచేశారు. నేడు భారతదేశం ప్రపంచ ఐటీ, టెలికాం రంగాలలో సూపర్ పవర్‌గా ఎదగడానికి, పల్లెల్లో సైతం సాంకేతికత విస్తరించడానికి ఆనాడే రాజీవ్ గాంధీ వేసిన కంప్యూటర్ విప్లవ పునాదులే కారణమన్నారు. మహాత్మా గాంధీ కలలు గన్న గ్రామ స్వరాజ్యం కోసం స్థానిక సంస్థలను బలోపేతం చేస్తూ, మహిళా రిజర్వేషన్ల ఆలోచనకు ఆయనే శ్రీకారం చుట్టారని, అదే తదనంతర 73, 74 రాజ్యాంగ సవరణలకు మార్గదర్శకమైందని వివరించారు. దేశ సమగ్రత కోసం ప్రాణాలర్పించిన రాజీవ్ గాంధీ ఆశయ సాధన కోసం కాంగ్రెస్ శ్రేణులంతా కట్టుబడి పనిచేయడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని నీలం మధు ముదిరాజ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పడమటి గోపాల్ రెడ్డి, సంగన్న గారి గోపాల్, మంజలి దస్తగిరి, అల్లం గారి నరసింహారెడ్డి, సంపత్ రెడ్డి, వెంకటేష్ నాయక్, నారాయణదాసు, మన్నే రాఘవేంద్ర, మణికంఠ, సందీప్ గౌడ్, లక్డారం మాజీ ఎంపిటిసి శ్రీనివాస్, ముత్తంగి అశోక్, వెంకటేశ్, మురళి, స్థానిక కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఈవీ కారు ఎక్కిన ఎమ్మెల్సీ

**స్వయంగా కారు నడిపిన అంజిరెడ్డి**



**రామచంద్రాపురం ప్రతినిధి, మీడియా టుడే, మే 21 :**
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు పర్యావరణ పరిరక్షణ, ఇంధన పొదుపును ప్రోత్సహిస్తూ ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి స్వయంగా ఈవీ కారును నడుపారు. పటాన్ చెరు నియోజకవర్గంలోని రామచంద్రపురంలోని ఆయన నివాసం నుంచి నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఆయన లగ్జరీ పెట్రోల్/డీజిల్ కారును పక్కన పెట్టి, ఎలక్ట్రిక్ కారును డ్రైవ్ చేసుకుంటూ వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో ఇంధన పొదుపు, గ్రీన్ ఎనర్జీపై విస్తృత అవగాహన కల్పించడమే తమ లక్ష్యమన్నారు. ' ప్రజాప్రతినిధులుగా ఇంధన పొదుపును తాము ఆచరించి చూపితేనే ప్రజల్లో మార్పు వస్తుందనే ఉద్దేశంతోనే ఈ ప్రయత్నం చేశాను. పెరుగుతున్న పొల్యూషన్, ఇంధన ధరల నేపథ్యంలో ప్రత్యామ్నాయ ఇంధన వనరుల వినియోగం, ముఖ్యంగా ఎలక్ట్రిక్ వెహికల్స్ వాడకం ప్రతి ఒక్కరి బాధ్యత. ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు దేశంలో గ్రీన్ ఎనర్జీ, ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని పెద్ద ఎత్తున ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ వారంలో కనీసం ఒక్కరోజు అయినా ఈవీ వెహికల్స్ లేదా పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్‌ను వినియోగించాలి.' అని అంజిరెడ్డి అన్నారు.

# ధాన్యం మొక్కజొన్న కొనుగోలు వేగవంతం చేయాలి

**భారతీయ జనతా పార్టీ నేలకొండపల్లి**

**మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర**



**నేలకొండపల్లి మే 21 మీడియట్ టుడే**
నేలకొండపల్లి మండలంలో ధాన్యం మొక్కజొన్న కొనుగోడును వేగవంతం చేసి రైతులను ఆదుకోవాలని కోరుతూ గురువారం భారతీయ జనతా పార్టీ నేలకొండపల్లి మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో తహసీల్దార్ వినతి పత్రం అందజేశారు.రాష్ట్రంలో ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లో నెలకొన్న తీవ్ర జాప్యం,మౌలిక వసతుల లేమి,తరుగు తేమ పేరుతో జరుగుతున్న దోపిడీని అరికట్టి,యుద్ధప్రాతిపదికన రాష్ట్ర ప్రభుత్వం కొనుగోళ్లను వేగవంతంచేయాలనిచేపట్టాలని , వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మల్లే బోయిన గోవిందరావు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు పుట్టా సత్యనారాయణ. మండల నాయకులు సయ్యద్ మోహినుద్దీన్ .కందరబోయిన గోపి.తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ గడ్డ దేవాలయానికి ప్రత్యేక ర్యాంపు

**పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి - జాతీయ రహదారి విస్తరణ అధికారులతో సమీక్ష**



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, మే 21 :**
జాతీయ రహదారి విస్తరణలో భాగంగా ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని రుద్రారం లో గల గణేష్ గడ్డ శ్రీ సిద్ధి వినాయక గణపతి దేవాలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ర్యాంపు, మెట్లు ఏర్పాటు చేయబోతున్నట్లు పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గురువారం ఉదయం జాతీయ రహదారి విస్తరణ శాఖ అధికారులు, కాంట్రాక్టర్లు, ఆలయ కమిటీ పాలకవర్గం, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి దేవాలయం సమీపంలో చేపడుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే గణేష్ గడ్డ దేవాలయం ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతోందని తెలిపారు. ప్రతిరోజు వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుంటున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో జాతీయ రహదారి విస్తరణలో భాగంగా గుడి సమీపంలో చేపడుతున్న పనుల మూలంగా భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇందులో భాగంగా జాతీయ రహదారి నుండి నేరుగా దేవాలయం పరిసరాల్లోకి వచ్చే విధంగా ప్రత్యేక ర్యాంపు ఏర్పాటు చేయడంతో పాటు, స్వాగత తోరణం నుండి ఆలయం వరకు మెట్ల నిర్మాణం, నూతన ఆర్చి, గుడి చుట్టూ 50 అడుగుల సామర్థ్యంతో సిసి ఫ్లోరింగ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. నిర్దేశించిన గడువులోగా పైన పేర్కొన్న పనులన్నీ పూర్తి చేయాలని జాతీయ రహదారుల డిఈ రామకృష్ణను ఆదేశించారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకపోతే.. గుడి సమీపంలో అండర్ పాసెజ్ సైతం నిర్మించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ గాయత్రి పాండు, స్థానిక కౌన్సిలర్లు రాజు, లత, మాజీ సర్పంచులు సుధీర్ రెడ్డి, వెంకన్న, ఆలయ కమిటీ చైర్మన్ హరి ప్రసాద్ రెడ్డి, ఆలయ ఈవో లావణ్య, సీనియర్ నాయకులు నర్సింహ రెడ్డి, శ్రీకాంత్, విష్ణువర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



**అమీన్ పూర్ ప్రతినిధి, మీడియా టుడే, మే 21 :**
అమీన్ పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ప్రధాన మంత్రి భారత రత్న రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా జాతీయ రహదారిపై ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శశిధర్ రెడ్డి మాట్లాడుతూ దేశ అభివృద్ధి, ఆధునిక భారత నిర్మాణంలో రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. యువతకు సాంకేతిక విప్లవాన్ని పరిచయం చేసి భారతదేశాన్ని ఆధునిక దిశగా నడిపించిన దూరదృష్టి గల గోప నాయకుడు రాజీవ్ గాంధీ అని పేర్కొన్నారు.దేశ ఐక్యత, సమగ్రత కోసం ఆయన చేసిన త్యాగాలను కాంగ్రెస్ శ్రేణులు ఎప్పటికీ మరువవని తెలిపారు. అనంతరం నాయకులు రెండు నిమిషాల మౌనం పాటించి రాజీవ్ గాంధీకి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయ చైర్మన్ సుధాకర్ యాదవ్, కమిటీ మెంబర్ మల్లేష్ యాదవ్, పటాన్‌చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఈశ్వర్ రెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్ మన్నే రవీందర్, చుక్క రెడ్డి, రామ్ చెంద్ర రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, వెంకట్, మస్తాన్ నాయుడు,సురేష్ నాయక్, జైయ శీను, మరియు కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గీతంలో ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీస్ సదస్సు


**ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ అరవింద్ సహాయ్, ముఖ్య వక్తగా డాక్టర్ ఇమంది శంకరరావు**


GITAM
DEEMED TO BE UNIVERSITY

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, మే 21 :**
భారతదేశంలో ప్రాక్టీస్-ఆధారిత విద్య యొక్క భవిష్యత్తును తీర్చిదిద్దే లక్ష్యంతో, గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం లోని స్కూల్ ఆఫ్ బిజినెస్ జూన్ 26-27 తేదీలలో పాప్ కాన్ 2026 పేరిట ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీస్ రెండు రోజుల సదస్సును నిర్వహించనుంది. ఆచరణాత్మక విద్యావేత్తలు, పరిశ్రమ నిపుణుల కోసం భారతదేశపు మొట్టమొదటి ప్రత్యేక సదస్సుగా దీనిని అభివర్ణిస్తూ, గీతం సెంటర్ ఫర్ బిజినెస్ ఎంగేజ్ మెంట్ చైర్ పర్సన్ డాక్టర్ జోసెఫ్ పాల్ గురువారం విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సదస్సు దేశంలో ఆచరణాత్మక విద్యావేత్తల కోసం ఒక జాతీయ ఉద్యమానికి నాంది పలుకుతుందని అభిప్రాయపడ్డారు. ఈ సదస్సుకు మేనేజ్ మెంట్ డెవలప్ మెంట్ ఇన్ స్టిట్యూట్ గుర్గావ్ డైరెక్టర్, బిర్లానూ లిమిటెడ్, టాటా ఏఐఏ, మ్యాటర్, బ్రాండ్ స్కేప్స్, వర్ధమాన్ లలో స్వతంత్ర డైరెక్టర్ గా ఉన్న ప్రొఫెసర్ అరవింద్ సహాయ్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని, ఎండీఐ గుర్గావ్ మాజీ చైర్మన్, జీఎంఆర్ గ్రూపు స్వతంత్ర డైరెక్టర్ డాక్టర్ ఇమంది శంకరరావు ముఖ్య వక్తగా కీలకోపన్యాసం చేయనున్నట్టు ఆయన తెలియజేశారు. ఆచరణాత్మక విద్యకు భారతదేశంలో పెరుగుతున్న డిమాండ్ ను దృష్టిలో ఉంచుకుని, పరిశ్రమ నైపుణ్యాన్ని విద్యా రంగానికి తీసుకువచ్చే నిపుణులకు అవసరమైన పరికరాలను అందించడానికి, వారిని అనుసంధానించడానికి, సాధికారత కల్పించడానికి పాప్ కాన్ 2026 రూపొందించామన్నారు. ఈ సదస్సులో ప్యానెల్ చర్చలు, నిపుణుల ప్రసంగాలు, కీలకోపన్యాసాలు, కార్యశాలలు, నెట్ వర్కింగ్ అవకాశాల ద్వారా ఆచరణాత్మక నిపుణులు, విద్యావేత్తల ప్రత్యేక సమ్మేళనం ఉంటుందని డాక్టర్ జోసెఫ్ తెలిపారు. పరిశ్రమ నుంచి విద్యారంగానికి మారడం, ఆచరణాత్మక నిపుణుల అంతర్దృష్టులను విద్యాపరమైన కఠినత్వంతో అనుసంధానించడం, కేస్ స్టడీస్, కేస్ లెట్లకు సహకరించడం, విద్యా రంగంలో వృత్తి అవకాశాలను అన్వేషించడం, నిర్మాణాత్మక పరివర్తన ప్రణాళికలను రూపొందించడం, ఉన్నత విద్యలో ప్రొఫెసర్స్ ఆఫ్ ప్రాక్టీస్ యొక్క అభివృద్ధి చెందుతున్న పాత్రను అర్థం చేసుకోవడం వంటివి ఈ సదస్సులోని ముఖ్యాంశాలుగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విద్యావేత్తలు, ఆచరణాత్మక నిపుణుల మధ్య పరిచయాలు, సహకారం, పరస్పర సంభాషణకు కూడా వీలుకల్పిస్తుందన్నారు. ఈ సదస్సు ముఖ్యంగా ప్రొఫెసర్స్ ఆఫ్ ప్రాక్టీసు, అసిస్టెంట్ లేదా అసోసియేట్ ప్రొఫెసర్స్ ఆఫ్ ప్రాక్టీస్, అనుబంధ అధ్యాపకులు, అతిథి ఉపన్యాసకులు, బోధనపై ఆసక్తి ఉన్న పారిశ్రామికవేత్తలు, విద్యా రంగంలో వృత్తిని ఆశించే నిపుణులు, కార్పొరేట్ శిక్షకులు, కన్సల్టెంట్లు, అలాగే విద్యా సంస్థల డీన్లు, డైరెక్టర్లు, రిక్రూటర్లకు ఎంతో ఉపయోగపడుతుందని డాక్టర్ జోసెఫ్ పాల్ వివరించారు. ఇందులో పాల్గొనాలనే ఆసక్తి ఉన్నవారు తమ పేర్ల నమోదు, రుసుము తదితర వివరాల కోసం కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ అలేఖ్య మారంను సిబిఈఏగీతం.ఈడియూ కు ఈ-మెయిల్ ద్వారా కానీ, లేదా 96500 89575కు ఫోన్ చేయడం ద్వారా గానీ సంప్రదించాలని ఆయన సూచించారు.

# పిల్లలకు పౌష్టికాహారాన్ని సక్రమంగా అందించాలి

**అంగనవాడీలలో పిల్లల సంఖ్య పెంచాలి- సర్పంచి పాలకు సురేష్**





**కోదాడ, మే 21 (మీడియా టుడే)-:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గర్భిణీలకు, బాలింతలకు, చిన్నపిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని సక్రమంగా లబ్ధిదారులకు అందించాలని సర్పంచి పాలకి సురేష్ అన్నారు. మండల పరిధిలోని దోరకుంట గ్రామం లో అంగన్వాడి సెంటర్ ను సర్పంచి పాలకు సురేష్ విజిట్ చేసి రికార్డులను పరిశీలించి, గర్భిణి స్త్రీలకు పౌష్టికాహారం ఇవ్వడం జరిగింది. అనంతమైన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా ప్రజలకు పౌష్టికాహారాన్ని అందించడం జరుగుతుందని ఆ పౌష్టికాహారాన్ని లబ్ధిదారులు వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్, ఆయా, పిల్లల తల్లిదండ్రులు, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# కోదాడలో గంజాయి బ్యాచ్ హల్ చల్



**కోదాడ,మే 21 (మీడియా టుడే)-:**
కోదాడ పట్టణంలో గంజాయి బ్యాచ్ హల్చల్ మరోసారి కల కలం రేపింది. ప్రభుత్వాసుపత్రి ఎదురుగా ట్రాక్టర్లో వెళ్తున్న కూలీల ఎదుట కొందరు యువకులు బైకులతో ప్రమాదకర స్టంట్లు చేశారు. ఇదేం పనంటూ ట్రాక్టర్ డ్రైవర్ ప్రశ్నించగా యువకులు దాడికి దిగినట్లు సమాచారం. ట్రాక్టర్ డ్రైవర్తో పాటు కూలీలపై సైతం విచక్షణారహితంగా దాడి చేసినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. దాడికి పాల్పడిన యువకులు గంజాయి మత్తులో ఉన్నట్టుగా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు సమీపంలోని సీసీ కెమెరాల్లో రికార్డ్ అయ్యాయి. బాధితులు పోలీస్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఇదే గ్యాంగ్ బుధవారం సాయంత్రం గుడిబండ రోడ్డు లోని ఓ పెట్రోల్ బంక్ వద్ద ఓ వ్యక్తిపై విచక్ష ణారహితంగా దాడి చేశారు. గంజాయి విక్ర యాలు, బైక్ స్టంట్ బ్యాచ్లపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## మృతులకుటుంబాలకు పిఎస్ఆర్ ట్రస్ట్ఆర్థిక సహాయం

**నేలకొండపల్లిమండల కాంగ్రెస్ పార్టీఅధ్యక్షుడుకొడాలిగోవిందరావు**

**నేలకొండపల్లి మే 21 మీడియా టుడే**





నేలకొండపల్లి మండలంలో వివిధ గ్రామాలలో ఇటీవలమృతి చెందిన వారి కుటుంబాలకు పి ఎస్ ఆర్ ట్రస్ట్ వారు చేసిన సహాయాన్ని నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడాలి గోవిందరావు గురువారం అందజేశారు .నేలకొండపల్లి మండలంలోని గువ్వల గూడెం,కొత్త కొత్తూరు,అప్పుల నర్సింహపురం, బుద్దారం ,గ్రామాలకు అందజేశారు.ఇటీవల ఒక్కొక్క మృతుని కుటుంబానికి పదివేల రూపాయల చొప్పున ఆర్థికసహాయాన్ని అందజేశారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులుమృతి చెందిన వారి కుటుంబాలకు అండగా ఉంటామనిహామీ ఇచ్చారు.ఈసందర్భంగా కొడాలి గోవింద రావు మాట్లాడుతూ రాష్ట్ర రెవెన్యూ గృహ, నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఒక వైపు ప్రభుత్వ నిధులతో పాలేరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడం తో పాటు పి ఎస్ ఆర్ ట్రస్ట్ ద్వారా ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్. లు యేనికి జానకి రామయ్య. శాఖమూరి రమేష్. ఆయా గ్రామాల సర్పంచ్ లు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## రైతుల ధాన్యం కొనుగోల సరఫరా పై వెంటనే చర్యలు తీసుకోవాలి బిజెపి జిల్లా అధ్యక్షుడు

**మెదక్ జిల్లా (మీడియాటుడే) మే 21**



భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో మెదక్ జిల్లా కలెక్టర్ కి భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా శాఖ తరపున రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నెలకొన్న తీవ్ర జాప్యం మౌలిక వసతులు లేని తరుగు తేమ పేరుతో జరుగుతున్న దోపిడీలని అరికట్టి యుద్ధ ప్రాతిపదికన రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేపట్టాలని వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు,సుభాష్ గౌడ్ మాజీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గడ్డం కాశీనాథ్ మెదక్ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శిలు, సంఘసానీ సురేష్ , జిల్లా ఉపాధ్యక్షులు రాజేందర్ కౌన్సిలర్ శంకర్ గౌడ్ పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ జిల్లా యువ మోర్చా జిల్లా అధ్యక్షులు సతీష్ ,జిల్లా కార్యదర్శి కల్కి నాగరాజు మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం ఎల్ ఎన్ రెడ్డి జిల్లా నాయకులు, మల్లారెడ్డి,మనోజ్ భాను, జనార్ధన్,బిక్షపతి సత్యం, శ్రీనివాస్, విజయ్ మహిళ నాయకులు మల్లికా లావణ్య, సంగీత,గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు నాయక్ మండల పట్టణ అధ్యక్షులు బెండ వీణ సర్పంచ్, నవీన్ గౌడ్,అవినాష్ రెడ్డి,సంతోష్ చారి బిజెపి నాయకులు శ్యామ్ నగేష్ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## అంగరంగ వైభవంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు జరపాలి: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం

**మిర్యాలగూడ, మే 21 (మీడియా టుడే):**



గురువారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం నాయకులు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి నీ కలిసి జూన్ 2వ తేదీన నిర్వహించనున్న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా జరపాలని కోరారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టులు ఖాజా హామీదుద్దీన్, తెలంగాణ ఉద్యమ నాయకులు మారం శ్రీనివాస్, మహమ్మద్ అస్లాం, మాలోతు దశరథ నాయక్, బంటు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రతినిధులు ఎమ్మెల్యేతో ఆవిర్భావ వేడుకలపై చర్చించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజున ఉద్యమంలో పాల్గొన్న ముఖ్య నాయకులను, ఉద్యమకారులను సన్మానించాలని వారు కోరారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతను, ఉద్యమంలో పాల్గొన్న నాయకుల త్యాగాలను నేటి తరానికి గుర్తు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ ఫోరం నాయకులు మంద సైదులు, చీదళ్ల సత్యనారాయణ, ఇక్బాల్, లింగయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కవ్వంపల్లిని మర్యాదపూర్వకంగా కలిసిన సీఈవో దేవానందం



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 21 :**

సెస్ సైంటిఫిక్ సొల్యూషన్స్ కంపెనీ ముఖ్య కార్యనిర్వహణాధికారి (సీఈవో), హైదరాబాద్‌లోని మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్శిటీ (మనూ) అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఆంజనేయులు ఆడెపు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను మర్యాదపూర్వకంగా కలిశారు. టీపీసీసీ ఎస్సీ సెల్ కోఆర్డినేటర్ ఆరెపల్లి రాజేందర్ ఆధ్వర్యంలో ఆయన గాంధీభవన్ లో డాక్టర్ కవ్వంపల్లిని కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఆధ్యాత్మిక వైభవానికి నిలయమైన కాళేశ్వరం త్రివేణి సంగమం

**ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు - దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ**



**భూపాలపల్లి/ కాళేశ్వరం మీడియా టుడేమే21**

ఆధ్యాత్మిక వైభవానికి నిలయమైన కాళేశ్వరం త్రివేణి సంగమ తీరంలో గురువారం సరస్వతీ నది అంత్య పుష్కరాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. పుష్కరాల తొలి రోజైన గురువారం ఉదయం 5:43 గంటలకు శుభ ముహూర్తాన పవిత్ర సంగమ ఘాట్ వద్ద శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.?కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి మహాస్వామి తొలి పుష్కర స్నానాన్ని ఆచరించి, ఈ వేడుకలను లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, కొండా సురేఖ తదితర ప్రముఖులు పవిత్ర పుష్కర స్నానాలు ఆచరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పుష్కరాలు ప్రారంభం కావడంతో తెల్లవారుజాము నుంచే భక్తులు త్రివేణి సంగమ తీరానికి భారీగా తరలివస్తున్నారు.ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా యంత్రాంగం అన్ని రకాల ఏర్పాట్లు చేసింది. ఘాట్ల వద్ద చలువ పందిళ్లు, మిస్ట్ ఫాస్ట్ ద్వారా నీటి జల్లులు కురిసేలా చర్యలు, తాగునీరు, పారిశుధ్య ఏర్పాట్లతో పాటు రవాణా, వైద్య సేవలను అందుబాటులో ఉంచారు.?భక్తుల రద్దీని నియంత్రించేందుకు మరియు భద్రత కొరకు 2,500 మంది పోలీసులతో పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు.?12 రోజుల పాటు సాగనున్న ఈ సరస్వతీ నది అంత్య పుష్కరాలకు రాబోయే రోజుల్లో భక్తులు మరింత పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉన్నందున యంత్రాంగం ఆసాంతం అప్రమత్తంగా ఉన్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.

# కాళేశ్వరం త్రివేణి సంగమం వేదమంత్రోచ్ఛరణతో మారు మ్రోగింది

**దక్షిణాది రాష్ట్రాలలో ఏకైక క్షేత్రం అంతర్వాహినిగా ప్రవహిస్తున్న సరస్వతి సంగమం"**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి / కాళేశ్వరం మీడియా టుడే మే 21**

జిల్లాలోని మహాదేవ్ పూర్ మండలం కాళేశ్వరం త్రివేణి సంగమం వేద మంత్రోఛ్చారణలతో మారు మ్రోగింది. దక్షిణాది రాష్ట్రాల్లోనే ఏకైక క్షేత్రం అంతర్వాహినిగా ప్రవహిస్తున్న సరస్వతి సంగమంలో గురువారం ఉదయం 5.43 నిమిషాలకు పుష్కరాలు లాంఛనంగా ప్రారంభం అయ్యాయి. గురువారం వేకువ జామునే త్రివేణి సంగమ తీరాన సరస్వతి నదికి పుష్కరుడిని ఆహ్వానించే కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు .త్రివేణి సంగమ క్షేత్రం,త్రిలింగ క్షేత్రం అయిన కాళేశ్వరం అత్యంత అరుదైన ఘట్టానికి వేదికగా నిలిచింది. ఇప్పటి వరకూ సాంప్రదాయానికే పరిమితమైన సరస్వతి అంత్య పుష్కరాలు ఈ సారి అధికారికంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోంది.

**గణపతి పూజతో.**

గోదావరి, ప్రాణహిత నదులు కలిసిన చోట అంతర్వాహినిగా సరస్వతి నది ఉద్భవించిన ప్రాంతంలో గురువారం ఉదయం 5.43 గంటలకు సరస్వతి పుష్కరాలుప్రారంభంఅయ్యాయి. గోదావరి పుష్కరాల సమయంలో (వీఐపీ ఘాట్) సరస్వతి ఘాట్ లో సరస్వతి నది పుష్కరాలను నిర్వహిస్తున్నారు. రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ఆయన సతీమణి దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్,దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ,

**హైకోర్ట్ న్యాయమూర్తి నందా,**

దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు,జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,భూపాలపల్లి, రంగారెడ్డి ఎమ్మెల్యేలు గండ్ర సత్యనారాయణ రావు, మల్ రెడ్డి రంగారెడ్డి, ట్రేడింగ్ కార్పోరేషన్ ఛైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డిలతో పాటు పలువురు ప్రముఖులు త్రివేణి సంగమ క్షేత్రంలో సరస్వతి అంత్య పుష్కర



వేడుక ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. విఘ్నాధిపతి అయిన విఘ్నేశ్వరునికి తొలి పూజలు చేసిన తరువాత సరస్వతి నది అంత్య పుష్కర మహోత్సవ వేడుకలకు అంకురార్పరణ చేశారు.

**పీఠాధిపతిచే...**

అత్యంత అరుదైన సరస్వతి పుష్కరాల సందర్భంగా త్రివేణి సంగమంలో పుష్కర స్నానలను కూడా నిర్వహించారు.కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి పుష్కరస్నానాలుప్రారంభించారు. ఈ సందర్భంగా సరస్వతి నదికి ప్రత్యేక పూజలు నిర్వహించారు వేద పండితులు. అనంతరం శ్రీ కాళేశ్వర మక్తీశ్వర స్వామిని, శ్రీ శుభానంద దేవిని, సరస్వతి మాతనుదర్శించుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ పుష్కరాలు నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్,ఎస్పి నేతృత్వంలోని జిల్లా యంత్రాంగం గత కొన్ని రోజులుగా అవిశ్రాంతంగా శ్రమించి భక్తులకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి పుష్కర స్నానాలు ఆచరించి చదువుల తల్లి సరస్వతి మాతా అశీస్సులు పొందాలనిఆయన ఆకాంక్షించారు.

## రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం

**-వర్ధంతి సభలో డాక్టర్ కవ్వంపల్లి**

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 21 :**

దేశ అభివృద్ధి, సాంకేతిక రంగ పురోగతి,యువత సాధికారత కోసం దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ చిరస్మరణీయమైన సేవలు అందించారని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కొనియాడారు. గురువారం హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో జరిగిన రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి వేడుకల్లో ఆయన ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రధానిగా రాజీవ్ గాంధీ వివిధ రంగాల్లో అందించిన సేవలు భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని




కొనియాడారు.భారత దేశాన్ని ఆధునికత వైపు నడిపించిన రాజీవ్ గాంధీ మహా మేధావి అని, ఇందుకు ఆయన దూరదృష్టి కారణమని ఆయన పేర్కొన్నారు.ముఖ్యంగా శాస్త్ర, సాంకేతిక, సమాచార రంగాల అభివృద్ధికి ఆయన తీసుకున్న నిర్ణయాలు దేశ ప్రగతికి బలమైన పునాదులు వేశాయని ఆయన పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ ఆశయాల సాధనకు అందరం కృషి చేయాలని, ఆయన ఆశయాలను స్మరించు కుంటూ, దేశాభివృద్ధికి కట్టుబడి పని చేయాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఎస్సీ సెల్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు అండగా కుంభి గ్రామ సర్పంచ్

**- పని ప్రదేశంలో ORS ప్యాకెట్లు, తాగునీరు, నీడ ఏర్పాటు**

**భైంసా మే 21 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:**



భైంసా మండలం కుంభి గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కూలీలకు గురువారం గ్రామ సర్పంచ్ హల్దే విజయ్ కుమార్ ప్రభుత్వ వైద్య సిబ్బంది ఆశా కార్యకర్త కలసి ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ హల్దే విజయ్ కుమార్ మాట్లాడుతూ వేకువ జామునే పనులు చేసుకోవాలని ఎండ వేడిమి పడకుండా ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. తరచూ నీరు తాగాలని, ఎండ దెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు.కూలీలు ఎండలో పని చేస్తూ అలసటకు గురికాకుండా ఉండేందుకు అవసరమైన వైద్య సహాయం కూడా అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. వేసవి కాలంలో కూలీల ఆరోగ్యం అత్యంత ముఖ్యమని, వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా గ్రామపంచాయతీ తరపున అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని సర్పంచ్ సూచించారు. ఉపాధి కూలీలు మాట్లాడుతూ, ఎండల్లో తమ సమస్యలను గుర్తించి తాగునీరు, ORS ప్యాకెట్లు అందించడం అభినందనీయమని తెలిపారు. గ్రామస్థులు కూడా సర్పంచ్ చేపట్టిన చర్యలను ప్రశంసించారు.

## దేగాంలో ఏరువాక పనులు ప్రారంభం

**భైంసా మే 21 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా భైంసా మండలంలోని దేగాం గ్రామంలో ఎరువాక పనులను ఎంపీడీవో ప్రదీప్, సర్పంచ్ సిరం సుష్మరెడ్డి ప్రారంభించారు. అనంతరం ఉపాధి హామీ నిధులతో రైతులకు ఉపయోగ కరమయ్యే పనులను.కాలువల పూడికతీత, ఇతరత్ర పనులు చేపట్టి ప్రభుత్వ నిధులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు,.గ్రామ సర్పంచ్ అధికారులు కలసి కూలీలకు అంబలి, పంపిణీ చేశారు. అనంతరం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని చేసే కూలీలు పని ప్రదేశాల్లో తగు జాగ్రత్తలు పాటించాలని కోరారు.కార్యక్రమంలో ఎపివో లక్ష్మారెడ్డి టి.ఎ శ్రీధర్, పంచాయతీ కార్యదర్శి భోజన్న తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ సరస్వతీ శిశు మందిర్‌లో ఘనంగా సువర్ణప్రాశనం యజ్ఞం



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 21 :** స్థానిక శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో వైశాఖ పుష్యమి నక్షత్రం సందర్భంగా సువర్ణప్రాశనం మరియు యజ్ఞం ఘనంగా నిర్వహించారు పాఠశాల కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నా రెడ్డి, డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, పులల శ్యామ్, యజ్ఞంలో పాల్గొనగా శంకర్ ఆర్యన్ గారు యజ్ఞం గావించారు.పాఠశాల కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నా రెడ్డి మాట్లాడుతూ సువర్ణప్రాశనం 6 నెలలు ఉన్న చిన్నారుల నుండి 14 సంవత్సరాలు ఉన్న పిల్లలు వరకు తీసుకోవచ్చును. ఈ సువర్ణప్రాశనం తీసుకోవడం వలన మేధస్సు, జ్ఞాపకశక్తిని పెంచుతుంది. బుద్ధి మాంద్యమును తగ్గిస్తుంది. శారీరక బలం మరియు సత్తువను పెంచుతుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. తరచుగా వచ్చే ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తుంది.చురుకుదనం, బలం పెరగడానికి సహకరిస్తుంది. జీర్ణక్రియను, ఆకలిని పెంచుతుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో గట్టు శ్రీనివాస్, కొత్తూరి ముకుందశీ, గట్టు రాంప్రసాద్, నడిపెల్లి దీన్ దయాల్ రావు, అప్పిడి వకుళ దేవి, డాక్టర్ చక్రవర్తుల రమణ చారి, ఎలగందుల సత్యనారాయణ, మేచినేని దేవేందర్ రావు, రాపర్తి శ్రీనివాస్, తాటి రాజేశ్వర్ రావు, తణుకు మహేష్ పోలు సత్యనారాయణ,ఉపాధ్యాయులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ వర్దంతి సందర్భంగా నివాళులర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

**త్రిపురారం మండలం: నల్లగొండ జిల్లా (మీడియా టుడే)**

త్రిపురారం మండల కేంద్రంలోని భారత మాజీ ప్రధాని ,యువ భారత్ శిల్పి శ్రీ రాజీవ్ గాంధీ గారి వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహిళలు , కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.రాజీవ్ గాంధీ గారి సేవలను స్మరించుకుంటూ దేశ అభివృద్ధికి ఆయన చేసిన కృషిని గుర్తు చేసుకుంటూ ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ గారు భారతదేశానికి నూతన దిశను చూపిన మహానాయకుడు. భారతానికి తగిన సాంకేతికత, ఐటీ విప్లవం యువతలో నూతన ఆశలు నూరిపోసిన వ్యక్తి. గ్రామీణ అభివృద్ధి, విద్య, ఆరోగ్యం రంగాల్లో ఆయన దూరదృష్టితో అమలు చేసిన పథకాలు ఇవాళా కూడా దేశానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయి.ప్రజాస్వామ్యాన్ని గౌరవించిన రాజీవ్ గాంధీ గారు గ్రామ పంచాయతీ వ్యవస్థను బలపరిచారు. ఆయన చూపిన మార్గాన్ని అనుసరిస్తూ ,కాంగ్రెస్ పార్టీ ఆయన కలలను సాకారం చేయడంలో ముందుండి నడుస్తోంది.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు రాజీవ్ గాంధీ గారి జీవితం స్వప్నాలు దేశాభివృద్ధికి చేసిన సేవలపై ప్రసంగించారు.



# మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి అర్పించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



**మిర్యాలగూడ, మే 21 (మీడియా టుడే):** గురువారం భారత మాజీ ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ప్రజా ప్రతినిధులతో కలిసి నివాళులు అర్పించారు. అనంతరం పట్టణంలోని రాజీవ్ చౌక్ నందు గల వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల మాట్లాడుతూ 21వ శతాబ్దపు ఆధునిక భారతదేశ నిర్మాణానికి రాజీవ్ గాంధీ పునాది వేశారు. దేశంలో నేడు మనం చూస్తున్న కంప్యూటర్, టెలికాం విప్లవాలు ఆయన దూరదృష్టి ఫలితమే అని అన్నారు. అంతేకాదు దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందనే నమ్మకంతో, ఓటు హక్కు వయస్సును 21 సంవత్సరాల నుండి 18 సంవత్సరాలకు తగ్గించి యువతకు రాజకీయ భాగస్వామ్యం కల్పించిన గొప్ప నాయకుడు అని అన్నారు. 73, 74వ రాజ్యాంగ సవరణల ద్వారా పంచాయతీ రాజ్, నగరపాలక సంస్థలకు విస్తృత అధికారాలు కల్పించి, గ్రామ స్వరాజ్యానికి ఆయన నిజమైన రూపం ఇచ్చారని అన్నారు. దేశ సమగ్రత, శాంతి కోసం ఆయన చేసిన త్యాగం అమూల్యమైనది. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, స్థానిక ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, సర్పంచ్ లు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని నివాళులు అర్పించారు.

# ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్‌కు దరఖాస్తుల ఆహ్వానం

**దరఖాస్తులు కేవలం ఆన్‌లైన్ విధానంలో మాత్రమే - జిల్లా సంక్షేమాధికారి ఇ.పి. ప్రేమలత**

**ములుగు జిల్లా మే21( మీడియా టుడే)**

ప్రతిభావంతులైన5-18 సంవత్సరాలలోపుబాల బాలికల నుండి ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డుల కోసం 2026 జులై 31వ తేదీలోగా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ములుగు జిల్లా సంక్షేమాధికారి ఇ.పి. ప్రేమలత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి మాట్లాడుతూ, ధైర్య సాహసాలు, నూతన ఆవిష్కరణలు, సామాజిక సేవ, పర్యావరణం, క్రీడలు, కళలు ఢ సంస్కృతి, శాస్త్ర ఢ సాంకేతిక రంగాల్లో అసమాన ప్రతిభ కనబరిచిన బాలలు ఈ అవార్డులకు అర్హులని పేర్కొన్నారు. దరఖాస్తులను పిల్లలు స్వయంగా గానీ, వారి తల్లిదండ్రులు, సంబంధీకులు, పౌరులు గానీ సమర్పించవచ్చని తెలిపారు. అలాగే పిల్లల హక్కులు, సంరక్షణ కోసం కృషి చేస్తున్న స్వచ్ఛంద సంస్థలు కూడా అర్హులైన పిల్లల తరపున దరఖాస్తు చేయవచ్చని సూచించారు .దరఖాస్తులు కేవలం ఆన్‌లైన్ విధానంలో మాత్రమే స్వీకరిస్తారని, అర్హులైన వారు https://awards .gov.in వెబ్‌సైట్‌లో 2026 జులై 31లోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు.దరఖాస్తులకు సంబంధించిన పూర్తి సమా చారం కోసం బాల రక్ష భవన్ ములుగును సంప్రదించవచ్చని లేదా 8639601782, 94406 15158 ఫోన్ నంబర్లకు కాల్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని ఆమె ఆ ప్రకటనలో తెలియజేశారు.



# ఉద్యోగులు సమయపాలన పాటించాలి

**- కలెక్టర్ అంకిత్ - ఐడీఓసీ కార్యాలయాల్లో ఆకస్మిక తనిఖీలు**

**- ఆలస్యంగా హాజరైన సిబ్బందిపై ఆగ్రహం**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,మే20(మీడియా టుడే):** ఐడీఓసీ కార్యాలయంలోని వివిధ శాఖల కార్యాలయాలను జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా విద్యాశాఖ, ఎస్సీ సంక్షేమ శాఖ, పౌర సరఫరాల శాఖ, కార్మిక శాఖ, ఉపాధి కల్పన శాఖ, వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయాలను సందర్శించి సిబ్బంది హాజరు, విధుల నిర్వహణ, ప్రజలకు అందుతున్న సేవలపై ఆరా తీశారు.తనిఖీల సందర్భంగా ప్రతి కార్యాలయంలోని సీట్ల వద్దకు వెళ్లి ఉద్యోగుల హాజరు వివరాలను పరిశీలించారు. ఖాళీగా ఉన్న సీట్లపై ఆరా తీసిన కలెక్టర్, ఆలస్యంగా విధులకు హాజరైన సిబ్బందిపై అసంతృప్తి వ్యక్తం చేశారు. సరైన కారణాలు లేకుండా ఆలస్యంగా వచ్చిన ఉద్యోగులపై చర్యలు తీసుకోవడంతో పాటు ఆ రోజు జీతంలో కోత విధించాలని అధికారులను ఆదేశించారు.హాజరు రిజిస్టర్లను పరిశీలించిన కలెక్టర్, ప్రతి ఉద్యోగి ఉదయం 10:30 గంటలలోపు తప్పనిసరిగా విధులకు హాజరు కావాలని స్పష్టం చేశారు. హాజరు రిజిస్టర్‌లో సంతకం చేయని వారిని గైర్హాజరుగా నమోదు చేయాలని సూచించారు.ప్రజలు సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాలకు వస్తారని, ఉద్యోగుల నిర్లక్ష్యం వల్ల ప్రజలు ఇబ్బందులు పడకూడదని తెలిపారు. అధికారులు, ఉద్యోగులు బాధ్యతాయుతంగా వ్యవహరించి త్వరితగతిన సేవలు అందించాలని సూచించారు .ప్రభుత్వ కార్యాలయాల్లో క్రమశిక్షణ, సమయపాలన, పారదర్శకత పెంపొందించేందుకు ఆకస్మిక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు.ఈ తనిఖీలలో కలెక్టరేట్ ఏవో అనంత రామకృష్ణ, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# మహిళా సంఘం భవన పరిశీలించిన కుంభి గ్రామ సర్పంచ్



**భైంసా మే 21 మీడియా టుడే జిల్లా ప్రతినిధి**

కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కుంభి గ్రామ సర్పంచ్ హల్దే విజయ్ కుమార్ అన్నారు. గురువారం గ్రామ సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి కలసి మహిళా సమాఖ్య ఏవో భవన పరిశీలించారు.మహిళా సంఘ సభ్యులు సమావేశాలు ఏర్పాటు చేసుకోవడానికి భవన నిర్మాణం చేపట్టనున్నట్లు, మహిళలు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని సర్పంచ్ అన్నారు.

# కాళేశ్వరం ముక్తేశ్వర ఆలయ ప్రాంగణంలో పారిశుద్ధ నిర్వహణ కార్యక్రమాలు ముమ్మారం



**భూపాలపల్లి /కాళేశ్వరం మీడియా టుడే మే21:**

మహదేవపూర్ మండలం కాళేశ్వరం ముక్తేశ్వర దేవ స్థాన ప్రాంగణంలో పారిశు ద్ధ్య నిర్వహణ పంచాయతీ కార్యదర్శి బీరెల్లి కరుణాకర్ డ్యూటీ పరిధిలో జోరుగా ని ర్వహణ సాగుతుంది.ఆల యప్రాంతంలో దర్శించుకోవడం కోసం భక్తుల కోసం శర వేగంగా పారిశుధ్యం కవర్లు బాటిల్లు కార్యక్రమం చేపట్టారు.నదిస్థానం ఆచరించి భక్తులు అధిక సంఖ్యలో వస్తారుకనుక శుభ్రతతోప్రాంగణమం తామెరిసిపోయేలా పారిశు ద్ధ్య నిర్వహణ చేపిస్తున్నారు.

# లారీల సమస్యతో రైతులకు తీవ్ర ఇబ్బందులు



**రాయికల్-మీడియా టుడే-మే 21:**

మొక్కజొన్న కొనుగోలు కేంద్రంలో లారీల సమస్య తీవ్రంగా ఉందని మాజీ మంత్రి బిఆర్ఎస్ రాష్ట్ర ప్రదానకార్యదర్శి జీవన్ రెడ్డి అన్నారు. రాయికల్ వ్యవసాయ మార్కెట్ లో మొక్కజొన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ హరిచరన్ రావు, నాయకుడు తాటిపర్తి సికె రెడ్డితో కలిసి జీవన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్ లో 40వేల క్వింటాళ్ల ధాన్యం ఉందని..తూకం వేసినవి 20వేల సంచులు ఉన్నాయని..లారీలు రాకపోవడంతో రైతులు అందోళన చెందుతున్నారని అన్నారు. సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడారు. గోదాముల కేటాయింపు లారీల సమస్య తీవ్రంగా ఉందని అధికారులకు తెలిపారు. మార్కెట్ గోదాములు కాంట్రాక్టరు తన అవసరాలకు వాడుతున్నారని. .గోదాములు ఎక్కడ ఇచ్చిన ధాన్యం రవాణా చేయాలని సూచించారు. వీరి వెంట బర్కం మల్లేష్, తురగ శ్రీధర్ రెడ్డి, గోపి రాజిరెడ్డి, గంగాధర్, ఆదిరెడ్డి తదితరులున్నారు.

# టేకుమట్ల మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

**టేకుమట్ల టౌన్ అధ్యక్షుడు పెరుమాండ్ల క్రాంతి గౌడ్**



**భూపాలపల్లి / టేకుమట్ల మీడియా టుడే మే 21:**

జిల్లాలోని టేకుమట్ల మండల కేంద్రంలో "టౌన్ అధ్యక్షుడు పెరుమాండ్ల క్రాంతి గౌడ్"ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. టేకుమట్ల మండల కేంద్రంలో భారత మాజీ ప్రధానమంత్రి ,భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి.నాయకులతో కలసి పాల్గొన్న మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్‌నాయకులతో కలసి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూభారతదేశాన్ని సాంకేతిక రంగంలో ప్రపంచ అగ్రగామిగా నిలిపిన ఘనత రాజీవ్ గాంధీదే. దేశంలో కంప్యూటర్, టెలికాం విప్లవానికి ఆద్యుడు ఆయనే.18 ఏళ్లకే యువతకు ఓటు హక్కు కల్పించి,పంచాయతీరాజ్ వ్యవస్థ ద్వారా అధికార వికేంద్రీకరణకు శ్రీకారం చుట్టిన మహోన్నత నాయకుడు రాజీవ్ గాంధీ అని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త పునరంకితం కావాలి అన్నారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బండ శ్రీకాంత్,బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడుసర్పంచ్ నాంపల్లి వీరేశం,మండల ఉపాధ్యక్షుడు మాదం కొమురయ్య,మండల నాయకులు ఎలబోయిన రాజేందర్,కోరే చందు,సంగీ రవి,దాసరి కుమార్,గ్రామ శాఖ అధ్యక్షులుగొల్లపల్లి వెంకటేశ్వర్లు,గజ్జి రమేష్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొల్గూరి అనిల్,ఉపసర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు ఇరవేణి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ బోర్ధడే హేమంత్ సహదేవరావు



**ములుగు జిల్లా మే21 ( మీడియా టుడే)**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బోర్ధడే హేమంత్ సహదేవరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శుక్రవారం 22వ తేదీ లీల గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఉదయం 10 గంటలకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఈ సమావేశానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారని తెలిపారు. జిల్లాలోని అన్ని గ్రామాల సర్పంచులు, కౌన్సిలర్లు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు,మహిళా సంఘాల సభ్యులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

**ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి..**

**పూలమాలలు వేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు..**

భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలను కోదాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని రాజీవ్ చౌక్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ శాస్త్ర, సాంకేతిక రంగాల ప్రగతికి, యువతకు ఓటు హక్కు కల్పనలో రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.. దేశం కోసం ఆయన చేసిన త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరి, సీనియర్ రాష్ట్ర నాయకులు ఎర్నేని బాబు, కౌన్సిలర్లు కందుల కోటేశ్వరరావు, కొల్లా కోటిరెడ్డి, కాంపాటి శ్రీను, తూణం కృష్ణ, పాశం శ్రీను, గుండపునేని నాగేశ్వరరావు, కట్టెబోయిన శ్రీను, షాబుద్దీన్,సుందరి వెంకటేశ్వర్లు, వంగూరి గోపి,ధన మూర్తి,సైదిబాబు, గంధం పాండు, ఉప్ప గండ్ల శ్రీను, సుశీల రాజు, రామిశెట్టి హరి ప్రసాద్, పిడతల శ్రీను, గుండపంగు రమేష్, లచ్చిమల్ల రామ్మోహన్, రహీం, శోభన్, రహీం, బాజాన్,నజీర్, అలీ భాయ్, ముస్తఫా, ఖాజా గౌడ్, పత్తిపాక జనార్దన్, బండారు శ్రీను, తదితరులు పాల్గొన్నారు...

# ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి

## పూలమాలలు వేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు

**కోదాడ, మే 21 (మీడియా టుడే)-:**
భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలను కోదాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని రాజీవ్ చౌక్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ శాస్త్ర, సాంకేతిక రంగాల ప్రగతికి, యువతకు ఓటు హక్కు కల్పనలో రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.. దేశం కోసం ఆయన చేసిన త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరి, సీనియర్ రాష్ట్ర నాయకులు ఎర్నేని బాబు, కౌన్సిలర్లు కందుల కోటేశ్వరరావు, కొల్లా కోటిరెడ్డి, కాంపాటి శ్రీను, తూణం కృష్ణ, పాశం శ్రీను, గుండపునేని నాగేశ్వరరావు, కట్టెబోయిన శ్రీను, షాబుద్దీన్,సుందరి



వెంకటేశ్వర్లు, వంగూరి గోపి,ధన మూర్తి,సైదిబాబు, గంధం పాండు, ఉప్ప గండ్ల శ్రీను, సుశీల రాజు, రామిశెట్టి హరి ప్రసాద్, పిడతల శ్రీను, గుండపంగు రమేష్, లచ్చిమల్ల రామ్మోహన్, రహీం, శోభన్, రహీం, బాజాన్,నజీర్, అలీ భాయ్, ముస్తఫా, ఖాజా గౌడ్, పత్తిపాక జనార్దన్, బండారు శ్రీను, తదితరులు పాల్గొన్నారు....

# రీల్స్‌తో ములుగు పర్యాటక అందాలను విశ్వవ్యాప్తం చేయాలి

## లోకల్ టు గ్లోబల్‌గా ములుగు జిల్లా ఘన కీర్తిని ప్రపంచానికి తెలియజేయాలి

## జిల్లా కలెక్టర్ బోర్ధడే హేమంత్ సహదేవరావు

**ములుగు జిల్లా కలెక్టరేట్ మే( మీడియా టుడే)**
ఇన్‌ఫ్లుయెన్సర్లు రీల్స్‌తో ములుగు జిల్లా పర్యాటక అందాలను విశ్వవ్యాప్తం చేయాలని, లోకల్ టు గ్లోబల్‌గా ములుగు జిల్లా ఘన కీర్తిని ప్రపంచానికి పరిచయం చేయాలని జిల్లా కలెక్టర్ బోర్ధడే హేమంత్ సహదేవరావు పిలుపునిచ్చారు.గురువారం ములుగు జిల్లా కలెక్టర్ బోర్ధడే హేమంత్ సహదేవరావు గారు కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఇన్‌ఫ్లుయెన్సర్ రీల్స్ కాంపిటీషన్'పై ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ములుగు జిల్లా టూరిజంను ప్రపంచానికి పరిచయం చేసేందుకు నిర్వహిస్తున్న ఈ కాంపిటీషన్‌పై ఇన్‌ఫ్లుయెన్సర్లు, మీడియా ప్రతినిధులు, సోషల్ మీడియా హ్యాండ్లర్లతో జిల్లా కలెక్టర్ ముఖాముఖి చర్చించారు. రీల్స్ కాంపిటీషన్ విధివిధానాలు, రిజిస్ట్రేషన్ ప్రక్రియ, బహుమతుల వివరాలు తదితర అంశాలను వారికి వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పర్యాటక వారోత్సవాలలో భాగంగా మొదటిసారిగా వినూత్న పద్ధతిలో ములుగు జిల్లాలోని అనేక పర్యాటక ప్రాంతాలకు బ్రాండింగ్ కలిగించే విధంగా ఇన్‌ఫ్లుయెన్సర్ రీల్స్ కాంపిటీషన్ నిర్వహించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ములుగు జిల్లా పర్యాటక ప్రాంతాలపై 4ఖ వీడియో క్వాలిటీతో రీల్స్ సమర్పించాల్సి ఉంటుందని, ఆసక్తి కలవారు తమ వీడియోలను మే 21వ తేదీ నుంచి మే 30వ తేదీ సాయంత్రం 5 గంటల



వరకు జిల్లా పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో సమర్పించవచ్చని, ఆన్‌లైన్ విధానంలో డీపీఆర్ఓ రఫీక్ 99483 92976, ఏపీఆర్ఓ వేణు 9494970 535 నంబర్లకు వాట్సాప్ ద్వారా పంపించవ చ్చని పేర్కొన్నారు. పోటీలలో గెలుపొందిన వారికి జూన్ 2వ తేదీన ప్రథమ బహుమతి రూ.21,000, ద్వితీయ బహుమతి రూ.15,000, తృతీయ బహుమతి రూ.10,000 అందించబడుతుందన్నారు. ములుగు జిల్లాలో ఆధ్యాత్మిక దేవాలయాలు, ప్రకృతి పర్యాటక కేంద్రాలు, జలపాతాలు, అభయారణ్య అందాలు, గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు కలగలిసి అనేక పర్యాటక ప్రాంతాలు ప్రకృతి వైవిధ్యభరితంగా నెలవై ఉన్నాయని పేర్కొన్నారు. జూన్ మాసం నుంచి పర్యాటక ప్రాంతాలకు ఎక్కువ సంఖ్యలో పర్యాటకులు వచ్చే అవకాశం ఉంటుందని, వారందరికీ ములుగు జిల్లా సాదర ఆహ్వానం పలుకుతుందన్నారు. రీల్స్ కాంపిటీషన్ ద్వారా ములుగు జిల్లా పర్యాటక ప్రాంతాలకు మంచి బ్రాండింగ్ వచ్చే విధంగా పూర్తి వివరాలతో, పర్యాటకులను ఆకట్టుకునే విధంగా రీల్స్‌ను రూపొందించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి ఎం.డి. రఫీక్, ఈడీఎం దేవేందర్, మీడియా ప్రతినిధులు, సోషల్ మీడియా హ్యాండ్లర్లు, ఇన్‌ఫ్లుయెన్సర్లు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీకి నివాళులు



**రాయికల్-మీడియా టుడే-మే 21:**
రాయికల్ పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పూలమాల వేసి, రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు రవీందర్ రావు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో యువతను భాగస్వామ్యం చేసేందుకు 21ఏళ్లకు ఉన్న ఓటు హక్కును 18ఏళ్ళకు తగ్గించిన ఘనత రాజీవ్ గాంధీ దేనని.. అతిపిన్న వయసులోనే భారతదేశాన్ని అగ్రరాజ్యాల సరసన నిలబెట్టిన ఐటీ పితామహుడని కొనియాడారు. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించేందుకు కృషితో పాటు కేంద్రం నుండి నేరుగా స్థానిక సంస్థలకు నిధులు అందించేందుకు మార్గం సుగమం చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు, కౌన్సిలర్ పల్లికొండ గంగాధర్, సర్పంచులు ప్రసాద్, భారతపు రాజేష్, పరాచ శంకర్, అంజి గౌడ్, కోఆప్షన్ సభ్యులు ఇర్ఫాన్, నాయకులు కోల శ్రీనివాస్, బాపురపు నర్సయ్య, తంగేళ్ల రమేష్, గన్నే రాజరెడ్డి, తలారి రాజేష్, కడకుంట్ల లక్ష్మీనారాయణ, శివ, రమేష్, బోదాసు జలపతి, కైరం స్వామి, చంద్ర తేజ, కృష్ణయ్య, నిగ భూమేష్, మధు, భూమయ్య, రెబ్బాస్ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడిలో అన్నప్రాసన కార్యక్రమం



**రాయికల్-మీడియా టుడే-మే 21:**
రాయికల్ పట్టణంలోని అంగన్వాడి కేంద్రంలో గురువారం మున్సిపల్ వైస్ చైర్మెన్ తురుగ సౌజన్య శ్రీధర్ రెడ్డి అధ్యక్షతన సిడిపిఓ జయప్రద ఆధ్వర్యంలో తల్లుల సమావేశం నిర్వహించారు. ఆరు నెలలు నిండిన పిల్లలకి అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించి...పిల్లల బరువులు, ఎత్తు కొలిచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్వాడీలకు పిల్లలను పంపాలని... ప్రీస్కూల్ విద్య పిల్లల భవిష్యత్తుతో పునాదిలా ఉంటుందని, వారి మానసిక ఎదుగుదలకు ఎంతగానో తోడ్పడుతుందని, పిల్లల మేధో వికాసం మెరుగుపడడానికి తోడ్పడుతుందని అన్నారు. నర్సరీ, ఎల్కేజీ, యుకేజీ, డ్రాయింగ్ పిల్లలకి నేర్పబడుతుందని... టీచర్లు ట్రైనింగ్ తీసుకొని పిల్లలకి విద్యను అందిస్తారని అన్నారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున ఉదయం 10గంటల నుండి సాయంకాలం 5గంటల వరకు బయటకు వెళ్ళవద్దని..నార్మల్ వాటర్ కన్నా ఓఆర్ఎస్ వాటర్ ని ఎక్కువ శాతం వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు మమత, పద్మావతి, అంగన్వాడి టీచర్లు సుజాత, రాజేశ్వరి, పద్మ, ఆయమ్మలు రాజేశ్వరి, సుభద్ర, గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ చిన్నక్కను పరామర్శించిన మావోయిస్ట్ మాజీ రాష్ట్ర కార్యదర్శి బడే దామోదర్



**ములుగు జిల్లా నార్లపూర్ మే21( మీడియా టుడే)**
నార్లాపూర్ గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ సిద్దబోయిన చిన్నక్క శివరాజ్ గారిని మావోయిస్ట్ తెలంగాణ రాష్ట్ర మాజీ కార్యదర్శి బడే దామోదర్ గారు మర్యాదపూర్వకంగా కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా చిన్నక్క గారి ఆరోగ్యం, ప్రస్తుత యోగక్షేమాలను అడిగి తెలుసుకున్న ఆయన, పాత రోజులకు సంబంధించిన పలు కీలక జ్ఞాపకాలను వారితో గుర్తు చేసుకున్నారు.పూర్వపు రోజుల్లో అజ్ఞాత దళాలు మొదటిసారి గ్రామాల బాట పట్టినప్పుడు, వారికి అన్నం పెట్టి ఆదరించిన మధుర స్మృతులను చిన్నక్క ఈ సందర్భంగా నెమరువేసుకున్నారు. నాటి కాలంలో అటవీ శాఖ ఫారెస్ట్ అధికారుల దౌర్జన్యాలు, తునికాకు కూలి రేట్ల పెంపుదల కోసం జరిగిన ఉద్యమాలు, పోడు భూముల రక్షణ మరియు రైతు కూలీల హక్కుల కోసం సాగిన వీరోచిత పోరాటాలను వారిద్దరూ సుదీర్ఘంగా చర్చించారు.నాటి సామాజిక, రాజకీయ పరిస్థితులకు, నేటి సమాజంలో వచ్చిన మార్పులకు గల వ్యత్యాసాలపై వారు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. సమాజ హితం కోసం, పేద ప్రజల భూముల కోసం అజ్ఞాతంలో ఉంటూ ప్రాణాలర్పించిన అమరుల పోరాటపటిమను వారు కొనియాడారు. నాటి అమరుల త్యాగాలు, పోరాటాలు నేటి సమాజ అభ్యున్నతికి, హక్కుల సాధనకు ఎంతో దోహదపడ్డాయని ఈ సంభాషణలో వారు అభిప్రాయపడ్డారు

# జిల్లా స్థాయి "ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## - నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ మే 21**
నిర్మల్ జిల్లా స్థాయి "ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, గురువారం, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి కార్యక్రమ నిర్వహణపై, కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమ నిర్వహణపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శుక్రవారం కలెక్టరేట్లో నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి ప్రోటోకాల్ ప్రకారం ప్రజా ప్రతినిధులు అందరినీ ఆహ్వానించాలని పేర్కొన్నారు. సరిపడిన సీటింగ్ ఏర్పాటు చేయాలని వివరించారు. కార్యక్రమానికి హాజరైన వారికి ఎప్పటికప్పుడు త్రాగునీరు అందిస్తూ ఉండాలని అన్నారు. 99 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన పనులను వివరిస్తూనే, రాబోయే రోజుల్లో చేయబోయే పనుల గురించి వివరాలను తెలియజేయాలని చెప్పారు. వివిధ పథకాలు జిల్లా ప్రజలకు పొందిన లబ్ధి వివరాలను వివరించాలన్నారు. అనంతరం రేపటి కార్యక్రమానికి సంబంధించి కలెక్టరేట్లో ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, డిఆర్డిఓ విజయలక్ష్మి, సిపిఓ జీవరత్నం, వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, విద్యాశాఖ అధికారి భోజన్న, పౌర సరఫరాల అధికారి రాజేందర్, డిడబ్ల్యుఓ వినూత్న, వైద్యారోగ్య శాఖ అధికారి రాజేందర్, మున్సిపల్ కమిషనర్ రవి బాబు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి వేడుకలు

### గద్వాల పట్టణంలో నివాళులర్పించిన కాంగ్రెస్ శ్రేణులు



**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి (మే 21)**
తెలంగాణ రాష్ట్ర షీప్స్ అండ్ గోట్స్ అభివృద్ధి సహకార సమాఖ్య చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య ఆదేశాల మేరకు భారత మాజీ ప్రధాని భారత రత్న శ్రీ రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి సందర్భంగా గద్వాల పట్టణంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు ఆయనకు ఘన నివాళులు అర్పించారు గద్వాల పట్టణంలోని వైఎస్సార్ చౌక్ లో ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు దేశ సాంకేతిక ప్రగతికి బాటలు వేసిన మహోన్నత నాయకుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. చైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి రాజీవ్ గాంధీ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీసీ జనరల్ సెక్రటరీ శెట్టి ఆత్మకూరు లక్ష్మన్న సీనియర్ నాయకులు మధుసుధన్ బాబు శ్రీనివాస్ గౌడ్ కృష్ణయ్య గౌడ్ సతీష్ రఘు రెడ్డి ఈశ్వర్ రాము యాదవ్ ఎల్లప్ప తిమోతి నందు నారాయణ పరుశ తాజా మాజీ సర్పంచ్ లు ప్రజ ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు రాజయ్య మృతికి ప్రభుత్వమే కారణం

**వడ్లు కొనుగోలు కాక రైతు ఆత్మహత్య**

**రైతుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంది..**

**మాజీ డిప్యూటీ స్పీకర్ యం.పద్మా దేవేందర్ రెడ్డి..**



**మెదక్ జిల్లా (మీడియా టుడే) మే21**
రైతు రాజయ్య మృతి చెందడం చాలా బాధాకరమని మాజీ డిప్యూటీ స్పీకర్ ఏం పద్మ దేవేందర్ రెడ్డి అన్నారు. శంకరంపేట్ మండలంలోని అంబాజీపేట గ్రామానికి చెందిన రైతు రాజయ్య వడ్లు కొనుగోలు కాకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్న విషయం తెలుసుకున్న పద్మా దేవేందర్ రెడ్డి గురువారం మండల నాయకులతో కలిసి గ్రామానికి చేరుకొని రాజయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం చెప్పారు.అనంతరం మెదక్ జిల్లా ఆస్పత్రి మార్చురీ గదిలో ఉన్న రాజయ్య మృతదేహాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వడ్లు కొనుగోలు కాకపోవడం, అప్పులు ఎలా తీర్చాలో తెలియక రాజయ్య తీవ్ర ఆవేదనకు గురై ఆత్మహత్య చేసుకోవడం దురదృష్టకరమన్నారు. రైతుల సమస్యలను ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు.రాజయ్య మృతికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని ఆరోపించారు.ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి మెదక్ జిల్లాలోని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వెంటనే ధాన్యం కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని డిమాండ్ చేశారు.వీరి వెంట వీరి వెంట శంకరంపేట్ మండల పార్టీ అధ్యక్షులు పట్లోరి. రాజు, నాయకులు ప్రభాకర్, పడాల శ్రీనివాస్,మల్లుపల్లి సర్పంచ్ నరేష్,తదితరులు ఉన్నారు.

# విప్లవ నేత జలగం జనార్ధన్ కు జోహార్లు



**మీడియా టుడే గరిడేపల్లి మే 21:**
వెలిదండ గ్రామంలో సిపిఐ యమ్ యల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు కామ్రేడ్ జలగం జనార్ధన్ (జన్నుసార్) 5 వ, వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ గ్రామ కార్యదర్శి మేకల కనకారావు పాల్గొని మాట్లాడుతూ అణగారిన వర్గాల పక్షాన పోరాడిన విప్లవకారుడు కామ్రేడ్ జలగం జనార్ధన్ అని తెలియజేశారు. దోపిడీ, పీడన,అణిచివేత, అసమానతలకు వ్యతిరేకంగా ప్రజలను సంఘటిత పరిచాడని, గ్రామాలలో భూస్వాముల ఆగడాలు అరికట్టేందుకు పెత్తందారుల దౌర్జన్యాలకు గోరి కట్టేందుకు దండుగట్టి సాగిన సమర నేత అని గుర్తు చేశారు. ఎన్ని నిర్బంధాలు ఎదురైనా ఏనాడూ వెనకడుగు వేయకుండా ఉద్యమ బాటలో కొనసాగాడని, పార్టీ క్యాడర్ కు భరోసా అందిస్తూ నమ్మిన సిద్ధాంతం వెలుగులో తుది వరకు పయనించిన ప్రజా పోరు కెరటం అని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం దేశభక్తిని మాటల్లో వల్లిస్తూ అన్ని రకాల వస్తువులపై ధరలు పెంచి ప్రజలను దగా చేస్తుందని దేశ సంపదను పెట్టుబడిదారులకు దోచిపెడుతుందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను మరిచిపోయిందని రాష్ట్రంలో రైతాంగం పండించిన ధాన్యం కొనే పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై కామ్రేడ్ జలగం జనార్దన్ లాంటి అమరులు అందించిన స్ఫూర్తితో పోరాడాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చనగాని సాంబయ్య, నారాయణ, గండు నాగేష్, చనగాని లక్ష్మయ్య, గండు మల్లయ్య, పర్వతాలు, కామల్ల శ్రీను, వల్లపు దాసు లచ్చయ్య, జిలకర ముత్తయ్య, వల్లపు దాస్ ఎంకటి, పోటు శ్రీహరి, సువార్త, సంతోష, చిన్న లక్ష్మి, పెద్ద లక్ష్మి, మంగమ్మ ,నాగేంద్ర, మల్లమ్మ,నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదగాలి

**క్రీడలను యువత,విద్యార్థులు దినచర్యగా మార్చుకోవాలి.**

**గెలుపే లక్ష్యంగా సాధన చేయాలి-జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు**



ములుగు జిల్లా మే21( మీడియా టుడే)
జిల్లా నుంచి అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదగాలని, విద్యార్థులు యువత క్రీడలను రోజువారి దినచర్యగా అలవర్చుకోవాలని, గెలుపే లక్ష్యంగా సాధన చేయాలని జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు క్రీడాకారులకు,విద్యార్థులకు సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 99 రోజుల 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక' కార్యక్రమం యువజన మరియు క్రీడల వారోత్సవాలలో భాగంగా, గురువారం ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో గల రెజ్లింగ్ సెంటర్‌లో జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి 'ప్లే ర పార్టిసిపేట్ స్పోర్ట్స్ డే' ను 'ఆడండి పాల్గొనండి' అనే థీమ్‌తో ఘనంగా నిర్వహించారుఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు,ముఖ్య అతిథిగా హాజరై పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం 2026 సీఎం కప్ పోటీలలో ప్రతిభ కనబరిచి పతకాలు సాధించిన క్రీడాకారులను, విద్యార్థులను కలెక్టర్ అభినందించి ప్రశంసా పత్రాలు, పతకాలు అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఆరోగ్య చైతన్యం, జట్టు భావనతో పాటు నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.యువత క్రీడలను జీవితంలో భాగంగా చేసుకుని శారీరక, మానసిక దృఢత్వాన్ని సాధించాలని సూచించారు. నిరంతర సాధనతో ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని, విద్యతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.క్రీడా దినోత్సవంలో భాగంగా రెజ్లింగ్, కరాటే, ఖో-ఖో, కబడ్డీ, వాలీబాల్,అథ్లెటిక్స్ పోటీలను ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించగా, బాలురు, బాలికలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు.అనంతరం జిల్లా యువజన క్రీడల అధికారి బి. రామ్మోహన్, జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి విజేతలకు పతకాలు, ప్రశంసా పత్రాలు అందజేసి సన్మానించారు.ఈ కార్యక్రమంలో పీఈటీలు, వివిధ క్రీడల కోచ్‌లు, క్రీడాకారులు, విద్యార్థులు, యువత, ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కన్నీరుమున్నీరైన గిరిజనులు

**మా బతుకులు ముంచే ఇసుక ర్యాంపులు మాకొద్దు - కులం నుంచి వేలివేసి, శుభకార్యాలకు రానివ్వట్లేదు**

**మా సొమ్ము రూ. 6 లక్షలు నొక్కేసిన గ్రామ పెద్దలు - కలెక్టర్ ఎదుట ముత్తారం గిరిజనుల ఆక్రందన**



**ములుగుజిల్లా ముత్తారం మే21( మీడియా టుడే)**
సారూ ఇసుక ర్యాంపుల వల్ల కాంట్రాక్టర్ల ఖజానాలు నిండుతున్నాయి తప్ప, మాలాంటి పేద గిరిజనుల కడుపులు కాలడం లేదు. మా ఊరిని, మా కుటుంబాలను విడదీస్తున్న ఈ డిసిల్టేషన్ మాకొద్దు మొర్రో అంటూ ములుగు జిల్లా ముత్తారం గ్రామ గిరిజన ప్రజలు కన్నీరుమున్నీరయ్యారు. గురువారం ములుగు కలెక్టరేట్‌కు తరలివచ్చిన 'ముత్తారం మహిళా గిరిజన ఇసుక లేబర్ కాంట్రాక్ట్ పరస్పర సహకార సంఘం లిమిటెడ్' సొసైటీ సభ్యులు, గ్రామస్తులు తమకు జరుగుతున్న అన్యాయాన్ని కలెక్టర్‌కు వివరిస్తూ ఆవేదనతో ఆక్రందించారు.గత ఆరేళ్లుగా మూడు టర్మ్‌లు ముగుస్తున్నా సొసైటీ కమిటీని మార్చడం లేదని, దీనిపై తిరగబడితే నడిరోడ్డున పడేస్తామని బెదిరిస్తున్నారని బాధితులు వాపోయారు. లారీ లెవలింగ్ పనులు తప్ప గ్రామానికి రావాల్సిన గుడ్ విల్ కానీ, బోనస్ కానీ దక్కకుండా బ్రోకర్లు ఆకలి నృత్యం చేస్తున్నారని మండిపడ్డారు.ఊరి నుంచి వెలివేశారు.. కుటుంబాలను ముక్కలు చేశారు!ఇసుక ర్యాంపుల విషయంలో ఎదురుతిరిగినందుకు తమను అత్యంత అమానుషంగా కులం నుంచి వెలివేశారని బాధితులు కలెక్టర్ ఎదుట కన్నీటిపర్యంతమయ్యారు. ఊరిలో ఏ శుభకార్యం జరిగినా, చావులైనా మమ్మల్ని పిలవడం లేదు. అంటరానివారిగా చూస్తున్నారు. మాకు రావాల్సిన రూ. 6 లక్షల కష్టార్జితాన్ని గ్రామ పెద్దే నొక్కేసి మమ్మల్ని నట్టేట ముంచాడు. ఈ ఇసుక గొడవల వల్ల కన్నవాళ్లు, అన్నదమ్ములు విడిపోయి ఒకే కుటుంబంలోని వాళ్లం ముక్కలైపోయాం" అంటూ గుండెలు పగిలేలా ఆవేదన వ్యక్తం చేశారు.న్యాయం చేయకపోతే కలెక్టరేట్ ముట్టడిస్తాంఅధికారులు కొందరు ఇసుక బ్రోకర్ల మాటలు నమ్మి, తమకు సమాచారం ఇవ్వకుండా దొంగచాటుగా సర్వేలు చేస్తే సహించేది లేదని గిరిజనులు హెచ్చరించారు. ఎన్నికల వేళ రేసింగ్ కాంట్రాక్టర్ల పేరుతో రాజకీయం చేస్తూ గిరిజనుల బతుకులతో ఆడుకుంటున్న కొందరి ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేశారు. తమకు న్యాయం జరగకపోతే కలెక్టరేట్‌ను ముట్టడించి తీరుతామని, ప్రాణాలైనా ఇస్తాం కానీ గిరిజనుల హక్కులను దోచుకోనివ్వమని స్పష్టం చేశారు.

# మాజీ ప్రధానికి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



**మెదక్ జిల్లా (మీడియాటుడే) మే 21**
మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ గారి 35వ వర్ధంతి సందర్భంగా మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మందుగుల గంగాధర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ కానుగు రాధికా భూపతి రాజు మాట్లాడుతూ.... కేవలం 40 సంవత్సరాలకే చిన్న వయసులోనే భారత ప్రధానిగా బాధ్యతలు చేపట్టి దేశాన్ని ఆధునిక భారతదేశ నడిపించిన దూరదృష్ట నాయకుడు రాజీవ్ గాంధీ దేశంలోనే సాంకేతిక విద్యకు ప్రాధాన్యం ఇచ్చి కంప్యూటర్ యుగానికి బాటలు వేసిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ మాట్లాడుతూ... ఈ దేశం కోసం గాంధీ కుటుంబం తమ రక్తాన్ని అర్పించింది భారత మాజీ ప్రధానులు శ్రీమతి ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ లు దేశ సమగ్రత కోసం వారి ప్రాణాలే త్యాగం చేశారని కొనియాడారు. పట్టణ పార్టీ అధ్యక్షులు మందుగుల గంగాధర్ మాట్లాడుతూ నేటికీ మాజీ ప్రధాని స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ అమరులై 35 సంవత్సరాలు పూర్తి అయ్యాయి 1991 మే 21న తమిళనాడులోని పేరంబుదూర్ లో ఎన్నికల ప్రచార సభలో ఎల్ టి టి ఈ ఉగ్రవాదుల ఆత్మాహుతి బాంబు దాడిలో ఆయన మరణించడం దేశానికే తీరని లోటు అని మహానేతకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కానుగు భూపతి రాజు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాగి అశోక్ , సయ్యద్ ఉమర్, బుడ్డ రాజు, పిల్లి కొట్టాల నాగరాజు, దేవుల నాయక్, బాలరాజు యాదవ్, ఎండి ముజామిల్ మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ వర్ధంతి

**ఏటూరునాగారంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన నివాళులు**



**ములుగు జిల్లా ఏటూరునాగారం మే( మీడియా టుడే)**
భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నివాళులర్పించారు. రాష్ట్ర మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్కఆదేశాల మేరకు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ బృందం రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, ఆధునిక భారత నిర్మాణంలో రాజీవ్ గాంధీ పోషించిన పాత్ర చిరస్మరణీయమని కొనియాడారు. దేశంలో సాంకేతిక విప్లవానికి శ్రీకారం చుట్టడం, 18 ఏళ్లకే యువతకు ఓటు హక్కు కల్పించడం, పంచాయతీరాజ్ వ్యవస్థ ద్వారా గ్రామీణాభివృద్ధికి బాటలు వేయడం ఆయన దూరదృష్టికి నిదర్శనమన్నారు.దేశ ఐక్యత, సమగ్రత, ప్రజాస్వామ్య విలువల కోసం రాజీవ్ గాంధీ చేసిన త్యాగాలు తరతరాలకు ఆదర్శమని నాయకులు పేర్కొన్నారు. ఆయన ఆశయాల సాధన కోసం, ప్రజా సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కట్టుబడి ఉంటుందని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు. ఈ నివాళులర్పించే కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# కళలకు నెలవు మెదక్ జిల్లా

**జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**

**మెదక్ జిల్లా కళలకు నెలవని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు.**

**మెదక్ జిల్లా (మీడియాటుడే) మే 21**
ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ మీటింగ్ హాల్లో యువజన కేంద్రాల శాఖ ఆధ్వర్యంలో బుధవారం జానపద , సంస్కృత కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. మెదక్ జిల్లా కళలకు నెలవన్నారు. వివిధ సంస్కృతి సాంప్రదాయాలకు పెట్టింది మారుపేరు అని అన్నారు. భవిష్యత్ లో కళలకు మరింత గుర్తింపు తేవాలన్నారు. విద్యార్థుల జానపద డ్యాన్స్ అలరించాయి. జానపద డ్యాన్స్ లో ప్రతిభ చూపించిన విద్యార్థుల ప్రశంస పత్రము అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన ,క్రీడల అధికారి రమేష్, జిల్లా పరిశ్రమల అధికారి ప్రకాష్ రావు, తాసిల్దార్లు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారానికి ఐక్యతతో పని చేయాలి : ముప్పు శ్రీనివాసరెడ్డి



**మీడియా టుడే మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: నాగారం మే 21**

ప్రజా సమస్యల పరిష్కారానికి అందరూ ఐక్యతతో పని చేయాలని నాగారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ ఘట్కేసర్ సర్కిల్ పరిధిలోని విజయపురి కాలనీ లో ఆల్ కాలనీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. విజయపురి, హరితపురి, శివశక్తి సాయి, సింహపురి, విష్ణుపురి, భాగ్యనగర్, బాపూజీ నగర్, వెంకటేశ్వర కాలనీల ప్రజా సమస్యలపై చర్చించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో జీవన్ రెడ్డి, అధ్యక్షులు వేణుగోపాల్, సాయినాథ్ గౌడ్, దేవి వరప్రసాద్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థుల రెమెడియల్ సమ్మర్ క్యాంప్‌ను సద్వినియోగపరచుకోవాలి

**జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతి**



**మిర్యాలగూడ, మే 21 (మీడియా టుడే):**

జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల మిర్యాలగూడ నందు నిర్వహించ బడుతున్న రెమెడియల్ శిక్షణ శిబిరాన్ని సందర్శించి విద్యార్థులు ఫెయిల్ అయిన సబ్జెక్టులలో సందేహాలను ఉపాధ్యాయుల నుండి అడిగి తెలుసుకోవాలని అడ్వాన్స్ సప్లమెంటరీ నందు ఉత్తీర్ణులై ఉన్నత చదువులు చదువుకోవచ్చని తెలిపారు. ఓటమి విజయానికి నాంది అవుతుందని మనసుపెట్టి చదివితే గొప్ప ప్రయోజకులు అవుతారని ఉదాహరించారు. వేసవి శిక్షణలో పాల్గొనే విద్యార్థులకు స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ప్రతిరోజు పెరుగన్నం పంపిణీ చేయడం అభినందనీయమని వారికి కృతజ్ఞతలు తెలిపారు. వారి వెంట ఆర్థిక గణాంక అధికారి బాలాజీ నాయక్, ప్రధానోపాధ్యాయులు విజయ కుమారి, ఉపాధ్యాయులు కుర్ర కృష్ణ కాంత్ నాయక్, పద్మజ, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్ళు వేగవంతం చేయాలి



**రాయికల్-మీడియా టుడే-మే 21:**

రాయికల్ పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో గురువారం బిజెపి పట్టణ మండల శాఖల ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోళ్ళు వేగవంతం చేయాలని తహసీల్దార్ నాగార్జునకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లో మౌలిక వసతులు లేవని, తరుగు పేరుతో క్వింటాల్కు 8కిలోల ధాన్యం కటింగ్ దోపిడిని అరికట్టాలని, ధాన్యం కొనుగోళ్ల తక్షణమే వేగవంతం చేయాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పట్టణ అధ్యక్షులు ఆకుల మహేష్, కురుమ మల్లారెడ్డి, కూనారపు భూమేష్, బన్న సంజీవ్, సాయిరాజ్ గౌడ్, వట్టిమల్ల శ్రీనివాస్, అల్లే నర్సయ్య, సింగని సతీష్, నల్ల శేఖర్, వాకిటి గంగారెడ్డి, పుర్రె శ్రీధర్, తోపారపు సురేష్, సుమన్, బోడుగం శ్రీకాంత్, కనికరపు రాజేష్, బీమలింగం, ఆర్మూర్ నరేందర్, గోపాల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం

**రాయికల్-మీడియా టుడే-మే 21:**



క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వం పెరుగుతుందని మున్సి పల్ చైర్మన్ కట్కం రవీం దర్ అన్నారు. రాయికల్ పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం మండల స్థాయి క్రీడలు నిర్వహించారు. బాలురకు వాలీబాల్, చెస్, షాట్పుట్....బాలికలకు ఖోఖో, చెస్, షాట్పుట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్, ఎంపిఓ సుష్మ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా ఉండాలని...క్రీడల్లో ముందున్న వారు చదువులో కూడా ముందుంటారని అన్నారు. వాలీబాల్ ప్రథమ రామాజీపేట, ద్వితీయ రాయికల్...చెస్ ప్రథమ మనీష్, ద్వితీయ అఖిలేష్... షాట్పుట్ ప్రథమ రమేష్, ద్వితీయ ఉదయ్..ఖోఖో ప్రథమ అల్లీపూర్, ద్వితీయ రాయికల్ ....చెస్ ప్రథమ చైత్ర, ద్వితీయ శాన్వి...షాట్పుట్ ప్రథమ శశి ప్రియ, ద్వితీయ అర్చనలు గెలుపొందారు. ఈ కార్యక్రమంలో కాన్సిలర్లు శ్రీధర్, రాకేష్ నాయక్, ఎస్జిఎఫ్ మండల కన్వీనర్ క్రిష్ణ ప్రసాద్, ఉపాద్యాయులు పొన్నం రమేష్, పిడిలు రాజగోపాల్, గంగాధర్, రమేష్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల గోస పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం

**జిల్లా కలెక్టర్ భాషా షేక్ కు వినతిపత్రం అందజేసిన**

**బిజెపి జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు**



**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి (మే 21)**

జోగులాంబ గద్వాల జిల్లాలోని రైతుల మొక్క జొన్న వరి కొనుగోలు కేంద్రాల్లో నెలకొన్న తీవ్ర జాప్యం మౌలిక వసతులు కల్పించి తరుగు తేమ పేరుతో జరుగుతున్న దోపిడి అరికట్టాలని రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేపట్టాలని ఈరోజు జోగులాంబ గద్వాల జిల్లాలోని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషాకి వినతి పత్రం అందజేసిన జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు జిల్లా ఇంచార్జి బాపు రెడ్డి బిజెపి నాయకులు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూ రైతుల మొక్కజొన్న వరి కొనుగోలు కేంద్రాలలో గత 50 రోజుల నుండి ఆరుగాలం కష్టపడినటువంటి ధాన్యమును అమ్ము కోవడానికి వచ్చిన రైతుల నుంచి ఈ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేయకుండా గోనె సంచులు ఇవ్వకుండా కొనుగోలు చేసినప్పటికీ 20 రోజులకు పైగా లారీలు లేవని కొనుగోలు సెంటర్లలోని ఉంచడం ఈ విధంగా రైతులకు వర్షాకాలం సంభవిస్తున్నది ఎండలకు వానలకు ధాన్యం తడిసి ముద్దయి పూర్తిగా దెబ్బతింటున్నదని రైతుల గోస కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టద అని జిల్లా అధ్యక్షుడు ప్రశ్నించారు. రైతుల ధాన్యం కొనుగోలు చేసినప్పటికీ వారి ధాన్యానికి సంబంధించిన డబ్బు నెలలు గడుస్తున్నా రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయడం లేదు వారు పంటకి అప్పులు తెచ్చుకొని నానా బాధలు పడుతున్నారు. రైతుల ఖాతాలో డబ్బు వెంటనే జమ చేయాలని లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రైతుల పక్షాన పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రరెడ్డి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే ఎ.ఎ.రెడ్డి శ్యామ్ రావ్ అసెంబ్లీ పోటీ చేసిన అభ్యర్థులు శివారెడ్డి రాజగోపాల్ బిజెపి నాయకులు మధుసూదన్ గౌడ్ సర్పంచ్ రాజేశ్ అయ్యా బిజెపి నాయకులు తదితరులు హాజరయ్యారు.

## ఎండ తీవ్రత ఎక్కువగా ఉంది అత్యవసరమైతే బయటికి వెళ్ళండి

**సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి. శ్రీకాంత్ గౌడ్**

**మీడియా టుడే గరిడేపల్లి మే 21:**



గరిడేపల్లి మండలంలో ఎండలు వడగల్పులు తీవ్రంగా కొనసాగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి. శ్రీకాంత్ గౌడ్ సూచించారు అత్యవసరమైతే తప్ప బయటకురావద్దని ఆయన తెలిపారు ?ఎక్కువగా నీరు తాగండి దాహం వేయకపోయినా రోజుకు కనీసం 3-4 లీటర్ల నీరు, మజ్జిగ, కొబ్బరి నీళ్లు లేదా ఓఆర్ఎస్ ద్రావణం తాగుతూ ఉండండి అన్నారు,?ఎండ తీవ్రత ఎక్కువ ఉన్నప్పుడు బయటకు వెళ్లకండిమధ్యాహ్నం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు అత్యవసరమైతే తప్ప ఎండలోకి వెళ్లకపోవడం మంచిది అన్నారు,?దుస్తులు శరీరాన్ని పూర్తిగా కప్పేలా ఉండే వదులైన, లేత రంగు కాటన్ (పత్తి) దుస్తులను ధరించండి అన్నారు,?బయటకు వెళ్లేటప్పుడు ఎండలో వెళ్లాల్సి వస్తే గొడుగు, టోపీ, సన్‌గ్లాసెస్ ఉపయోగించండి అన్నారు,మరియు ?ఆహారం త్వరగా జీర్ణమయ్యే తేలికపాటి ఆహారం, పుచ్చకాయ, దోసకాయ వంటి నీటి శాతం ఎక్కువగా ఉండే పండ్లను తీసుకోండి అన్నారు మసాలాలు, వేపుళ్లు, కూల్‌డ్రింక్స్‌కు దూరంగా ఉండండి అన్నారు, పిల్లలు పెద్దలు ఈతకువెళ్ళేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు,? ఒకవేళ విపరీతమైన తలనొప్పి, అలసట, మైకం లేదా వాంతులు అవుతుంటే అది వడదెబ్బ లక్షణం కావచ్చు. అలాంటప్పుడు వెంటనే వైద్యుడిని సంప్రదించండి అని మండల ప్రజలను కోరారు.

## నేడు అంతాయిపల్లిలో 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక' జిల్లా స్థాయి కార్యక్రమం

**హాజరుకానున్న మంత్రి శ్రీధర్ బాబు, ఎంపీ ఈటెల, జిల్లా ఎమ్మెల్యేలు**

**ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి: కలెక్టర్ మను చౌదరి**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మీడియా టుడే (మే 21):**




రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నేడు (22న) శామీర్‌పేట్ మండలంలోని అంతాయిపల్లిలో గల ఎస్ఎన్ఆర్ వేద్ కన్వెన్షన్ హాల్‌లో జిల్లా స్థాయి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి ఐఏఎస్ తెలిపారు. కార్యక్రమానికి జిల్లా ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని బుధవారం ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, ఖుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. వీరితో పాటు జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి ఐఏఎస్, మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి ఐఏఎస్, అదనపు కలెక్టర్లు, జోనల్ కమిషనర్లు, మున్సిపల్ చైర్‌పర్సన్లు, జిల్లా మార్కెటింగ్, గ్రంథాలయ కమిటీ చైర్మన్లు, ఆర్టీఐ కమిటీ సభ్యులు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొననున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,... రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు 99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. పరిపాలనలో ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం, జిల్లా స్థాయి సమస్యలు, అభివృద్ధి ప్రాధాన్యతలను గుర్తించడం, ఇప్పటివరకు నిర్వహించిన థీమాటిక్ వారాల విజయాలను ప్రదర్శించడం, భవిష్యత్తులో అమలులోకి రానున్న పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడం వంటి అంశాలు కార్యక్రమంలో ఉంటాయని చెప్పారు ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు వివిధ శాఖల విజయాలను ప్రజల ముందుంచడం, వార్డు స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అభివృద్ధి కార్యక్రమాలను సమన్వయం చేయడం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

## గద్వాల మున్సిపల్ ఉద్యోగి అశోక్ పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలి. CITU డిమాండ్



**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి (మే 21)**

గద్వాల పట్టణ మున్సిపాలిటీ లో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న అశోక్ పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని సీఐటీయు జిల్లా అధ్యక్షులు ఉప్పేర్ నరసింహ డిమాండ్ చేశారు. గురువారం జిల్లాలోని వివిధ మున్సిపాలిటీలలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై కలెక్టర్ అదనపు కలెక్టర్ కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గద్వాల మున్సిపాలిటీలో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న అశోక్ అనే ఉద్యోగి తన విధులను సక్రమంగా నిర్వర్తించకపోగా కార్మికుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారని అన్నారు జయమ్మ అనే కార్మికురాలు జనవరి చివరి వారంలో తన కొడుకు సంజీవ్ కు సంబంధించిన మరణ పరిహారం గురించి అన్ని పత్రాలు సమర్పించి దరఖాస్తు చేసుకుంటే నాలుగు నెలల తర్వాత సర్టిఫికెట్లు పోయాయని చెబుతు వేరే ఉద్యోగికి ఆ బాధ్యతలు అప్పజెప్పే ప్రయత్నం చేస్తూ కార్మికురాలిని కార్యాలయం చుట్టూ తిప్పున్నాడని విమర్శించారు. ఇదే విషయమై కమిషనర్ దృష్టి కి తీసుకెళ్లిన ఎటువంటి ఫలితం లేకుండా పోయిందన్నారు. శివ పాండు అనే కార్మికులను ఎటువంటి కారణం లేకుండా అక్రమంగా తొలగించి విధులలోకి తీసుకోవడం లేదని ఆరోపించారు. జిల్లాలో ఎక్కడా లేనివిధంగా గద్వాల మున్సిపాలిటీ లోనే సంవత్సరాల తరబడి కార్మికులకు ఇవ్వవలసిన బట్టలు సబ్బులు నూనెలు రైన్ కోట్లు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని తెలిపారు. మున్సిపాలిటీలో విధులు నిర్వహించి మరణించిన కార్మికుల కుటుంబాలకు ఇవ్వవలసిన పరిహారం ఇవ్వడం లేదన్నారు. నెలనెలా సక్రమంగా వేతనాలు ఇవ్వడం లేదని ఫిబ్రవరి నెల వేతనం ఇంకా ఎస్టీఓ కార్యాలయంలోనే పెండింగ్లో ఉందని తెలిపారు. అల్లంపూర్ మున్సిపాలిటీలో గత మూడు సంవత్సరాలుగా పీఎఫ్ ఈఎస్ఐ అందడం లేదని రెండు నెలల వేతనాలు పెండింగ్లో ఉన్నాయని కార్మికులకు ఇవ్వవలసిన బట్టలు సబ్బులు నూనెలు ఇవ్వడం లేదని తెలిపారు. ఐజ వడ్డేపల్లి మున్సిపాలిటీలలో చనిపోయిన కార్మికుల కుటుంబాలకు పరిహారాలు ఇంకా ఇవ్వడం లేదన్నారు. పెరుగుతున్న జనాభా అనుగుణంగా అదనపు కార్మికులు నియ మించకపోవడం వల్ల పనివేళలో మార్పులు చేయకపోవడం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. తక్షణమే పై సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని లేని పక్షంలో దశల వారి ఆందోళనలకు సిద్ధమవుతామని హెచ్చరించారు ఈ సందర్భంగా పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అదనపు కలెక్టర్ కు అందజేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు అనుబంధం) జిల్లా అధ్యక్షుడు సంజీవరాజు జిల్లా కోశాధికారి మహేందర్ నాయకులు మధు ప్రభాకర్ వీరేష్ రమేష్ కోళ్ల శివ పాండు తదితరులు పాల్గొన్నారు.

## మందమర్రి కాంగ్రెస్ టౌన్ వైస్ ప్రెసిడెంట్‌గా ఏడుకోల పవన్ కుమార్ నియామకం

**మందమర్రి / మీడియా టుడే,మే 21 2026:**



మందమర్రి పట్టణ కాంగ్రెస్ కమిటీలో టౌన్ వైస్ ప్రెసిడెంట్‌గా ఏడుకోల పవన్ కుమార్ నియమితులైన సందర్భంగా ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గనులు , కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు వంశీకృష్ణ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. డీసీసీ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి, మందమర్రి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మంద తిరుమలరెడ్డి లకు ధన్యవాదాలు తెలియజేశారు. తనపై నమ్మకంతో పార్టీ బాధ్యతలు అప్పగించినందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, కార్మికులు, కుల సంఘాల నాయకులు, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేసేందుకు నిరంతరం శ్రమిస్తానని పేర్కొన్నారు.

# ధాన్యం కొనుగోలులో తీవ్ర జాప్యం రైతు ఆత్మహత్య

## రైతు కుటుంబాన్ని పరామర్శించిన టీఆర్ఎస్ నేత బట్టి అజయ్



మెదక్ నియోజకవర్గం శంకరంపేట మండలం గవలపల్లి గ్రామానికి చెందిన రైతు రాజయ్య వరి కేంద్రాల వద్ద ట్రాన్స్పోర్టేషన్ సమస్యలతో గత ఇరవై రోజులుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొని, అప్పుల బాధలు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరం.ఈ విషయం తెలుసుకున్న వెంటనే తెలంగాణ రక్షణ సేన పార్టీ నాయకులు బట్టి అజయ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసి ధైర్యం చెప్పారు. అలాగే కవితమ్మ తెలంగాణ రక్షణ సేన పార్టీ ఎల్లప్పుడూ వారి కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన పార్టీ సీనియర్ నాయకులు రమేష్,కేవల్ నందకిషోర్, రమేష్ పాల్గొని బాధిత కుటుంబానికి తమ సంఘీభావాన్ని తెలిపారు.

# నూతన పదవీ బాధ్యతలు చేపట్టిన అడిషనల్ డీసీపీ

## -మర్యాదపూర్వకంగా కలిసిన పట్వారి తులసి

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా మే 21 :**



నిజామాబాద్ జిల్లా పోలీస్ కమిషనర్ కార్యాలయంలో నూతన పదవి బాధ్యతలు చేపట్టిన అడిషనల్ డి. సి. పి శుభమ్ ప్రకాష్ ని ఆర్మూర్ పట్టణ జాతీయ అవార్డు గ్రహీత సామాజిక సేవకులు పట్వారి తులసి కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి, పట్వారీ తులసి రూపొందించిన స్వాతంత్ర్య దేశ భక్తుల కథనాల అంశాల పుస్తకం ని యువత నైపుణ్యాలు పుస్తకన్నీ శుభం ప్రకాష్ కి అందజేశారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ పట్వారి తులసి సేవలు యువత మార్గదర్శకత్వం అనీ ముఖ్యంగా రోడ్డు భద్రత, మత్తు పదార్థాల నిర్మూలన, హెల్మెట్ ప్రాముఖ్యత వివిధ సేవలకు నా వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# త్రిపురారం మాజీ సర్పంచ్ చేతుల మీదుగా మజ్జిగ పంపిణీ



**త్రిపురారం మండలం, నల్లగొండ జిల్లా (మీడియా టుడే)**

త్రిపురారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసినటువంటి చలివేంద్రం వద్ద ఎండ తీవ్రత ఎక్కువ ఉండడం చేత ప్రజలకు ప్రయాణికులకు అనుమల శ్రీనివాస్ రెడ్డి మాజీ సర్పంచ్ ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జంగిలి శ్రీనివాస్, నగిరి వెంకన్న,1వార్డ్ మెంబర్ చింతకాయల యాదయ్య,10 వార్డు మెంబర్ నల్లగంటి శివ, రావుల శ్రీనివాస్,కుమ్మరి విజయ్,యాట ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణకు రాజకీయ పార్టీలు సహకరించాలి : అదనపు కలెక్టర్ ఎం డెవిడ్



**కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే20( మీడియా టుడే ):**

జిల్లాలో వచ్చే నేల 25 నుండి ప్రారంబమయ్యే ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణ పక్రియను విజయవంతం చేపట్టేందుకు రాజకీయ పార్టీలు సహకారం అందించి భూత్ లెవల్ ఏజెంట్ల జాభితను అందించాలని అదనపు కలెక్టర్ ఎం డెవిడ్ అన్నారు గురువారం సమీకృత కల్లెక్టరేట్ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతి నిదులతో నిర్వహించిన సమావేశానికి అదనపు కలెక్టర్ పాల్గొన్నారు ఈ సందర్బగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ జూన్ 25 నుండి జూలై 24 వరకు ఉంటుందని భూత్ స్థాయి అధికారులు ఇంటింటికి వెళ్లి ఓటరు పారం పంపిణి చేసి తిరిగి సేకరిస్తారని ఈ పక్రియలో భూత్ స్థాయి ఎజెంట్లు భూత్ స్థాయి అధికారులకు సహకారం అందించాన్నారు జూన్ 15 నుండి 24 వరకు భూత్ స్థాయి అధికారులకు ఈ పక్రియపై శిక్షణ యివ్వడం జరుగుతుందని తెలిపారు ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణ పక్రియ ప్రశాంతంగా జరిగేలా రాజకీయ పార్టిలు సహకరించాలన్నారు ఈ కార్యక్రమములో ఎన్నికల విభాగం పర్య వేక్షకులు జమిల్ ,నాయబ్ తహశిల్దార్ శ్యాంలాల్, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం దిగుమతిలో ఆలస్యం లేకుండా చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మందమర్రి / మీడియా టుడే,మే 21, 2026:** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కేటాయించిన రైస్ మిల్లులు, గోదాములకు తరలించిన దాన్యం దిగుమతి ప్రక్రియలో ఆలస్యం లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని మందమర్రి మండలం అందుగులపేటలో గల వాసవి రైస్ మిల్ ను జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ, మందమర్రి మండల తహసిల్దార్ సతీష్ కుమార్ లతో కలిసి సందర్శించి ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు, గోదాములకు తరలించాలని తెలిపారు. గోదాములకు తరలించిన ధాన్యం దిగుమతిలో ఆలస్యం లేకుండా వేగంగా పూర్తి చేయాలని, అవసరం మేరకు హమాలీల సంఖ్యను పెంపొందించుకోవాలని తెలిపారు రైస్ మిల్లర్లకు నిర్దేశించిన లక్ష్యాలను త్వరగా పూర్తి చేసే విధంగా కృషి చేయాలని తెలిపారుఅనంతరం నస్పూర్ మండల కేంద్రంలో గల స్టేట్ వేర్ హౌస్ కార్పోరేషన్ గోదామును జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి, జిల్లా మేనేజర్, నస్పూర్ మండల తహసిల్దార్ సంతోష్ లతో కలిసి సందర్శించారు. కొనుగోలు కేంద్రాల నుండి తరలించిన ధాన్యాన్ని త్వరగా దిగుమతి చేసుకోవాలని, నిబంధనల ప్రకారం నిల్వ చేయాలని తెలిపారు. నిల్వ చేసిన ధాన్యాన్ని తదుపరి ఆదేశాల ప్రకారం తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నగదు చెల్లింపులు సకాలంలో పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,మే 21, 2026:**

రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం కొనుగోలు చేస్తున్న ధాన్యానికి సంబంధించి ఆయా రైతుల ఖాతాలలో నగదు చెల్లింపులు సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా పౌరసరఫరాల శాఖ కార్యాలయాన్ని కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ లతో కలిసి సందర్శించి రైతులకు చేస్తున్న నగదు చెల్లింపు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతు సంక్షేమంలో భాగంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని రైతుల వద్ద నుండి కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లిస్తుందని, ఈ క్రమంలో ధాన్యం



విక్రయించిన రైతుల ఖాతాలను నగదు చెల్లింపులు సకాలంలో పూర్తి చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతుల వివరాలు రిజిస్టర్లలో స్పష్టంగా నమోదు చేయడంతో పాటు ట్యాబ్ లలో నమోదు చేయాలని, ఆ దిశగా పౌరసరఫరాల శాఖ అధికారులు కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి భవనం తుది దశ పనులను పరిశీలించిన కలెక్టర్

**నిజామాబాదు మే21: (మీడియా టుడే ప్రతినిధి)**

నిజామాబాద్ నగరంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమీపంలో అధునాతన హంగులతో నూతనంగా నిర్మించిన ఇందిరా మహిళా శక్తి భవన సముదాయంను కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం సందర్శించారు. తుది దశకు చేరుకున్న నిర్మాణ పనులను, వాటి నాణ్యతను పరిశీలించారు. చివరి దశలో ఉన్న పనులను సైతం వేగవంతంగా పూర్తి చేయించాలని, జూన్ 02వ తేదీ లోపు భవన సముదాయాన్ని సంబంధిత శాఖ అధికారులకు అప్పగించాలని పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇందిరా మహిళా శక్తి భవనం చుట్టూ ప్రహారీ గోడ నిర్మించాలని సూచించారు. తుది దశ పనులను కూడా నాణ్యతతో పూర్తి చేయించి, సకాలంలో అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. స్వయం




సహాయక సంఘాల మహిళలకు శిక్షణ, ఉత్పత్తుల మార్కెటింగ్‌కు ఈ భవనం దోహదపడనున్నందున ఎలాంటి సౌకర్యాలకు తావు లేకుండా ప్రభుత్వం నిర్దేశించిన విధంగా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట డీఆర్డీఓసాయన్న, జిల్లా పంచాయతీరాజ్ అధికారి బావయ్య, ఈ.ఈ వీరానంద్, మెప్మా ఏపీడీ మధుసూదన్ తదితరులు ఉన్నారు.

# అధికారులు నిబద్ధతతో పనిచేయాలి

## గ్రామ పంచాయతీల అభివృద్ధికి కృషి చేయాలి - జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్




**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి (మే 21)**

జోగులాంబ గద్వాల జిల్లాలో గ్రామ పంచాయతీల అభివృద్ధికి సంబంధిత అధికారులు నిబద్ధతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.చేయూత పథకంకు సంబంధించి గురువారం ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లాలోని ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లు పంచాయితీ కార్యదర్శులు వార్డ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.గ్రామ పంచాయితీ కార్యదర్శులు తమ గ్రామాలకు సరిగ్గా వెళ్లకుండా ఫేక్ హాజరు వేస్తే కఠిన చర్యలు తీసు కుంటామన్నారు.ప్రతి మంగళవారం అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించాలని ప్రతి శుక్రవారం ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం తనిఖీ చేయాలని ఆదేశించినప్పటికీ సరిగ్గా అమలు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాల్లో నిరక్షరాస్యులైన ప్రజలకు వివిధ సంక్షేమ పథకాలు వర్తించేందుకు పంచాయతీ కార్యదర్శులు సహకరించాలన్నారు. సర్పంచులకు సెక్రటరీలకు తెలియకుండా గ్రామాల్లో బాల్యవివాహాలు జరగవని ఇలాంటి వివాహాలను ఆపేందుకు నిర్లక్ష్యం వహించే అధికారులపై తగు చర్యలు తీసుకుంటామని అన్నారు ప్రతి నెల రెండో మంగళవారం విలేజ్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశం నిర్వహించాలన్నారు జిల్లాలో పోక్సో కేసులు పెరుగుతున్నాయని చిన్నారులపై అఘాయిత్యాలను నిర్మూలించేందుకు కృషి చేయాలన్నారు .ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగవంతం కావడానికి తమ వంతుగా సహకరించాలని సూచించారు.జూన్ 25వ తేదీలోగా ప్రభుత్వ పాఠశాలలలో మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి కావాలని ఆదేశించారు. మున్సిపాలిటీలలో విధులు నిర్వహించే వార్డు అధికారులు కూడా తమ ప్రాంతంలోని ప్రజల ఇబ్బందులను తెలుసుకుంటూ పరిష్కరించేందుకు తమ వంతుగా కృషి చేయాలన్నారు. గ్రామాల్లో ఉత్తమ సేవలు అందించే గ్రామపంచాయతీ కార్యదర్శులకు సంబంధిత సర్పంచులకు జూన్ రెండున తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సత్కరిస్తామని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రకటించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు డిఆర్డిఓ ముషాహిదా బేగం ఇతర అధికారులు శిక్షకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

## ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ.

**ఆసిఫాబాద్, మే21(మీడియా టుడే):**

భారతరత్న, మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలను కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని డీసీసీ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షురాలు సుగుణ తో పాటు ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అజ్మీరా శామ్ నాయక్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.దేశానికి రాజీవ్ గాంధీ చేసిన సేవలను, సాంకేతిక రంగంలో ఆయన తీసుకొచ్చిన విప్లవాత్మక మార్పులను ఈ సందర్భంగా నాయకులు స్మరించుకున్నారు. అనంతరం ఆసిఫాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు, ఆసుపత్రి సిబ్బందికి కాంగ్రెస్ నాయకులు పండ్లను పంపిణీ చేశారు. రోగుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్, ఏఎంసీ చైర్మన్ మంగ, మాజీ ఏపీపీ బాలేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు భీమ్‌రావు, తారీక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్న మల్లన్న, కౌన్సిలర్లు గోవింద్, సాయి, జాడి వినోద్, సాయి నిఖిల్, డైరెక్టర్లు జక్కన్న, మారుతీ పటేల్, సిదాం తిరుపతి, కలీమ్, రాపర్తి మురళి, పి. బాలు, ఇమ్రాన్, శ్రీకాంత్, బాలు మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## జైనూర్‌లో చలివేంద్రం అంబలి పంపిణీ చేసిన ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి



**జైనూర్// కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే21( మీడియా టుడే ):** ఆసిఫాబాద్ నియోజకవర్గం జైనూర్ మండల కేంద్రంలో కోవ లక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం మరియు అంబలి పంపిణీ కార్యక్రమాన్ని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె స్వయంగా ప్రజలకు చల్లని త్రాగునీరు, అంబలిని పంపిణీ చేశారు. ఎండ తీవ్రత దృష్ట్యా ప్రజల దాహార్తిని తీర్చడానికి, వారికి ఉపశమనం కలిగించడానికి కోవ లక్ష్మి ఫౌండేషన్ ఇలాంటి సేవా కార్యక్రమాన్ని చేపట్టడం ఎంతో అభినందనీయమని ఎమ్మెల్యే కొనియాడారు. ఈ కార్యక్రమంల జైనూర్ మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లాలో భారీ అగ్నిప్రమాదం



**మెదక్ జిల్లా (మీడియాటుడే) మే 21**

మెదక్ జిల్లా తూప్రాన్ 44వ జాతీయ రహదారి బైపాస్ రోడ్డు నాగులపల్లి బ్రిడ్జి వద్ద గురువారం మధ్యాహ్నం కంటైనర్ లారీలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. నిజాంబాద్ వైపు నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న కంటైనర్ లారీలో మొదట క్యాబిన్ నుండి మంటలు చెలరేగాయి.. మంటలు పూర్తిగా వ్యాపించి కంటైనర్ లారీకి అంటుకోవడంతో పెద్ద ఎత్తున మంటలు వ్యాపించాయి. కంటైనర్ లారీలో ఉన్న 8 కార్లు అగ్నికి ఆహుతి అయ్యాయి. రామాయంపేట నుండి ఫైర్ ఇంజన్ వచ్చేలోపు పూర్తిగా కార్లు ఖాళీ బూడిది అయ్యాయి. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. ఈ క్రమంలో హైవేలో పెద్ద మొత్తంలో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. తూప్రాన్ పట్టణ సిఐ వెంకటరాజ గౌడ్ సంఘటన స్థలానికి వెళ్లి ఫైర్ సిబ్బందితోపాటు శ్రమించి ఎవరికి ఎటువంటి ప్రాణాపాయం జరగకుండా చూసుకున్నారు.

## రాష్ట్ర టాపర్ రుషికి ఘన సన్మానం

**- ఎంపీ ఈటల రాజేందర్ ప్రశంసలు - రుషి ప్రతిభకు రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు**

**- తెలంగాణ సంపత్ అభినందనలు - విద్యార్థులకు స్ఫూర్తిగా రుషి**



**ఉప్పల్, మే 6 (మీడియా టుడే ప్రతినిధి):** ఈఏపీసెట్--2026 ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో తొలి ర్యాంక్ సాధించిన చిలుకానగర్ డివిజన్‌కు చెందిన విద్యార్థిని ఎం. రుషిని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ ప్రతిభకు పరిస్థితులు అడ్డంకి కావని, లక్ష్యంపై పట్టుదలతో శ్రమిస్తే అత్యున్నత విజయాలు సాధించవచ్చని పేర్కొన్నారు. రుషి సాధించిన విజయం రాష్ట్రంలోని విద్యార్థులకు ఆదర్శమని ఆయన కొనియాడారు. అదేవిధంగా చిలుకానగర్ డివిజన్ నాయకుడు తెలంగాణ సంపత్ రుషిని అభినందించి ఆమె భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలోని విద్యార్థులు రుషిని స్ఫూర్తిగా తీసుకుని విద్యారంగంలో మరింత ముందుకు సాగాలని నేతలు పిలుపునిచ్చారు.

## ఉప్పల్ స్వరూప్ నగర్‌లో స్పార్క్ డెంటల్ క్లినిక్ ప్రారంభం

**ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి - నాణ్యమైన వైద్య సేవలపై దృష్టి**

**నిర్వాహకులు డాక్టర్ పి. ప్రీతి, డాక్టర్ జె. సౌజన్య కృతజ్ఞతలు**




**ఉప్పల్, మే 6 (మీడియా టుడే ప్రతినిధి):** ఉప్పల్‌లోని స్వరూప్ నగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన స్పార్క్ డెంటల్ క్లినిక్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మణ్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో క్లినిక్ నిర్వాహకులు డాక్టర్ పి. ప్రీతి, డాక్టర్ జె. సౌజన్య పాల్గొని ఎమ్మెల్యేకు స్వాగతం పలికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉండడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఉప్పల్ ప్రాంతంలో ఆధునిక సౌకర్యాలతో డెంటల్ క్లినిక్ ప్రారంభం కావడం సంతోషకరమని తెలిపారు. ప్రజలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితాను సమగ్రంగా రూపొందించేందుకు సహకరించాలి

**రాజకీయ పార్టీల నేతల సమావేశంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.**



**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి (మే 21)** రాష్ట్రవ్యాప్తంగా ఓటరు జాబితాను సమగ్రంగా పారదర్శకంగా రూపొందించేందుకు భారత ఎన్నికల సంఘం ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని చేపట్టిందని రాజకీయ పార్టీల నేతలు సహకరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో రాజకీయ పార్టీల నేతల సమావేశంలో మాట్లాడుతూ అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా అనర్హుల పేర్లు తొలగించే లక్ష్యంతో ప్రత్యేక ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమం 25 జూన్ 2026 నుంచి ప్రారంభమై 01 అక్టోబర్ 2026న తుది ఓటరు జాబితా ప్రచురణతో ముగుస్తుందని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా 25 జూన్ నుంచి 24 జూలై వరకు బూత్ లెవల్ అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి ముందుగానే ముద్రించిన ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేస్తారని చెప్పారు. అనంతరం 31 జూలై 2026న ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేసి 31 జూలై నుంచి 31 ఆగస్టు వరకు క్లెయిమ్స్ అభ్యంతరాలు స్వీకరిస్తారని తెలిపారు. 31 జూలై నుంచి 30 సెప్టెంబర్ వరకు విచారణలు ధృవీకరణ ప్రక్రియ కొనసాగి 01 అక్టోబర్ 2026న తుది ఓటరు జాబితా ప్రచురిస్తారని వెల్లడించారు. ప్రతి ఇంటికి బిఎల్ఓ లు కనీసం మూడు సార్లు వెళ్లి ఫారాల పంపిణీ సేకరణ చేపడతారని పేర్కొన్నారు మరణించిన వలస వెళ్లిన తదితర ఓటర్ల విషయంలో తగిన జాగ్రత్తలు వహించాలన్నారు. బూత్ లెవెల్ లో ఏజెంట్లను నియమించి తమ ఎన్నికల యంత్రాంగానికి సహకరించేలా చూడాలన్నారు. మ్యాపింగ్ పూర్తికాని ఓటర్లు జనన పాస్‌పోర్ట్ విద్యార్హత కుల తదితర 12 రకాలు డాక్యుమెంట్స్ ను సమర్పించవలసి ఉందని పేర్కొన్నారు. ఓటర్లు అందరూ ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమంలో పాల్గొని సరైన వివరాలు అందించేలా తద్వారా పారదర్శకమైన ఖచ్చితమైన ఓటరు జాబితా తయారీలో రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో ఆదనపు కలెక్టర్ మధుమోహన్ భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృష్ణ ఆర్డీవో శ్రీనివాసరావు ఎన్నికల విభాగం అధికారి మంజుల తహసిల్దార్ హరికృష్ణ వివిధ రాజకీయ పార్టీల నేతలు తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజ్‌గిరి కార్పొరేషన్ అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం

**ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలతో సమగ్ర చర్చ**

**- అభివృద్ధి పనుల వేగవంతంపై ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సూచనలు**

**ఉప్పల్, మే 6 (మీడియా టుడే ప్రతినిధి):** నాగోల్‌లోని స్వాగత్ గ్రాండ్ హోటల్‌లో మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశానికి మల్కాజ్‌గిరి కార్పొరేషన్ పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు. నియోజకవర్గాల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతి, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, మౌలిక వసతుల కల్పన, రహదారులు, డ్రైనేజీ, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం లేకుండా చర్యలు తీసుకో లని అధికారులను కోరారు.

# మందమర్రిలో గంజాయి సేవిస్తూ నలుగురు అరెస్ట్

**15 రోజుల పునరావాస కేంద్రానికి తరలింపు**

**మందమర్రి / మీడియా టుడే,మే 21 2026:** మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి సేవిస్తున్న నలుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారిని 15 రోజుల పాటు పునరావాస కేంద్రానికి తరలించాలని న్యాయస్థానం ఆదేశించింది. మందమర్రిలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులకు అనుమానాస్పదంగా కనిపించిన నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారిని



విచారించగా గంజాయి సేవించినట్లు అంగీకరించారు. వైద్య పరీక్షల్లోనూ గంజాయి సేవించినట్లు నిర్ధారణ అయింది. పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసి, నిందితులను న్యాయస్థానంలో హాజరుపరిచారు. కేసు వివరాలను పరిశీలించిన న్యాయమూర్తి, వారిని 15 రోజుల పాటు డీ-అడిక్షన్ కేంద్రానికి తరలించాలని ఆదేశాలు జారీ చేశారు. గంజాయి సేవించిన వారిని పట్టుకోవడంలో ఎస్సై నరేష్, సిబ్బంది కృషిని ఉన్నతాధికారులు అభినందించారు. అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు తప్పవని ఎస్సై నరేష్ హెచ్చరించారు. ఈ సంఘటనతో పట్టణంలో అసాంఘిక కార్యకలా పాలపై పోలీసుల నిఘా కొనసాగుతోందని స్పష్టమవుతోంది. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

# మరణించిన,ప్రమాదాలకు గురైన జర్నలిస్టులకు ఆర్థిక సహాయం మంజూరు

**తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి తెలిపారు**



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, మే 21:** జర్నలిస్టుల సంక్షేమ నిధి నుంచి 21 మందికి ఆర్థిక సహాయం మంజూరు చేసినట్లు తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గురువారంనాడు నాంపల్లిలోని తెలంగాణ మీడియా అకాడమి కార్యాలయ కాన్ఫరెన్స్ హాలులో జర్నలిస్టుల సంక్షేమ నిధి కమిటీ 5వ సమావేశం చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఆర్థిక సహాయం కోసం వచ్చిన 29 దరఖాస్తులను కమిటీ సభ్యులు పరిశీలించి 17 మంది మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు, తీవ్ర ప్రమాదాలకు గురైన, దీరర్ఘుకాలికంగా అనారోగ్యం బారిన పడిన నలుగురు జర్నలిస్టులకు కూడా కమిటీ ఆర్థిక సహాయం మంజూరు చేసింది. ఈ కమిటీ సమావేశంలో ఎంపికైన 17 మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు ఒక లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సాయం, అలాగే ఆయా కుటుంబాలకు ప్రతి నెల మూడు వేల రూపాయల చొప్పున పెన్షన్ ఐదు సంవత్సరాల పాటు అందజేస్తామని ఆయన తెలిపారు. మరణించిన జర్నలిస్టుల కుటుంబాలలో ఎల్.కే.జి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న ఇద్దరు పిల్లలకు ఒక్కొక్కరికి నెలకు ఒక వెయ్యి రూపాయల చొప్పున ట్యూషన్ ఫీజును మంజూరు చేస్తున్నట్లు ఆయన వివరించారు. నలుగురు అనారోగ్యం బారిన పడిన వర్కింగ్ జర్నలిస్టులకు జర్నలిస్టుల సంక్షేమ నిధి నుంచి ఆర్థిక సహాయం మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కమిటీ సమావేశంలో సమాచార శాఖ జాయింట్ డైరెక్టర్ డి.ఎస్. జగన్, మీడియా అకాడమి కార్యదర్శి నాగులపల్లి వెంకటేశ్వర రావు, అకౌంట్స్ ఆఫీసర్ పూర్ణ చందర్ రావు, మేనేజర్ డి.ఆర్.ఎస్. శైలెశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా మే 21 :** ఆర్మూర్ లో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఆర్ పి లు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా జడ్పిహెచ్ఎస్ పెర్కిట్ ప్రధానోపాధ్యాయులు మద్దికుంట శ్రీనివాస్ మాట్లాడుతూ మన ప్రభుత్వ పాఠశాలలో కనీసం 10 శాతం విద్యార్థుల సంఖ్యను పెంచాలని సూచించడం జరిగింది. విద్యార్థుల సంఖ్యను పెంచడంలో ప్రముఖ పాత్ర పోషించే అంగన్వాడి టీచర్లు తార, స్రవంతి, లక్ష్మీ రమణ, గంగమణి, వాహేదా ఏ ఎన్ ఎం లు అరుణ కవిత, రజిత, ఆశా కార్యకర్తలు లక్ష్మీ , యమునా, సలీమా లు ఆర్పీలు చురుకుగా, ఉత్సాహంగా పాల్గొని ఇంటింటికి వెళ్లి తమ ఆవాసంలో గల విద్యార్థులను గుర్తించి పక్కనే ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరడం జరిగింది. విద్యార్థుల యొక్క వివరాలను విలేజ్ ఎడ్యుకేషన్ రిజిస్టర్ లో నమోదు చేయాలని సూచించడం జరిగింది. అదేవిధంగా తాము నిర్వహించే బడిబాట కార్యక్రమంలో తమ సహాయ సహకారాలు అందించి పాఠశాల ఉపాధ్యాయుల వెంట ఇంటింటి ప్రచారంలో పాల్గొనడానికి సహకరించాలని కోరడం జరిగింది. పాఠశాల కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మ దేవేందర్ రెడ్డి.

**మెదక్ జిల్లా (మీడియాటుడే) మే 21**



పాపంపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన దుర్గా దాస్ కుమారుడు వంకిడి. దుర్గాదాస్ కుమారిడి వివాహం కొత్తపల్లి అనంత పద్మనాభ స్వామి ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. ఈ వివాహానికి మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మాదేవేందర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి మండల నాయకులతో కలిసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శు భాకాంక్షలు తెలిపారు. వీరి వెంట పాపన్నపేట్ మండల పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, కొత్తపల్లి ఉప సర్పంచ్ వకిండి. రాము, సర్పంచుల పోరం మాజీ అధ్యక్షులు కుమ్మరి జగన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి,మాజీ సర్పంచులు గురుమూర్తి గౌడ్,శ్రీనాథ్ రావు, నాయకులు సోములు,శ్రీనివాస్ రావు, నర్సింలు గౌడ్,సాయిలు, మల్లేశం, అంజి రెడ్డి,తదితరులు ఉన్నారు.

## ఆర్మూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇన్చార్జిగా తిరుపతిరెడ్డి



బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు డిజిటల్ ప్రక్రియలో భాగంగా 119 నియోజకవర్గాలకు ఇంచార్జీలను ప్రకటించిన కేసీఆర్. ఆర్మూర్ నియోజకవర్గా ఇంచార్జీ గా బిఆర్ఎస్ నాయకులు కంఠారెడ్డి తిరుపతి రెడ్డి ని నియమించడం జరిగింది.

## లాక్రోస్ సౌత్ జోన్ నేషనల్ కు తెలంగాణ జట్టు ప్రయాణం

**మెడల్స్ తో తిరిగి రావాలి- తెలంగాణ లాక్రోసో**

**అసోసియేషన్ కార్యదర్శి భానుచందర్. మహబూబ్‌నగర్**




మే21(మీడియా టుడే):- లాక్రోస్ అసోసియేషన్ వారు నిర్వహించే సౌత్ జోన్ నేషనల్ చెన్నైలో జరిగే పోటీలకు తెలంగాణ రాష్ట్రం జట్టు నేడు బయలుదేరినట్టు రాష్ట్ర అసోసియేషన్ కార్యదర్శి భానుచందర్ ప్రకటనలో తెలిపారు. గత మూడు రోజుల పాటుఇండియన్ కెప్టెన్ అనుదీప్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లాలోని కోయిలకొండ మండల పరిధిలోని పారుపల్లి శ్వేత విద్యా మందిర్ పాఠశాల ఆవరణలో తెలంగాణ రాష్ట్రం జట్టుకు మూడు రోజుల పాటు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గురువారం సౌత్ జోన్ నేషనల్ కు రాష్ట్ర జట్టు తరఫున పోటీలలో పాల్గొనుటకు నేడు రాష్ట్ర జట్టు బయలుదేరారు. ఈ సందర్భంగా అనుదీప్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర జట్టు మెడల్స్ తో తిరిగి రావాలని వారు విద్యార్థులను ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పిఈటి శ్రీనివాస్, రాష్ట్ర జట్టు సభ్యులు కృష్ణ. శ్రీనివాస్ , వెంకటేష్, దివాకర్, నవీన్, భాస్కర్, పరమేష్, రామ్ చరణ్,దుర్గాసాయి .సాయిరాం.
శివ తదితరులు పాల్గొన్నారు.

## నాచారం ట్రంక్ లైన్ పూడికతీత పనులు చేపట్టాలని వినతి

**- ఐలా మేనేజర్ నీలం విజయ్‌కు వినతిపత్రం అందజేసిన**

**బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్**




**ఉప్పల్, మే 6 (మీడియా టుడే ప్రతినిధి):**
నాచారం పారిశ్రామిక వాడలోని వర్షపు నీరు, మురుగునీరు వెళ్లేందుకు అన్నపూర్ణ కాలనీ పక్కన లక్ష్మీ టార్చ్ కంపెనీ గుండా నిర్మించిన టీఎస్ఐఐసీ ట్రంక్ లైన్ మ్యాన్‌హోల్స్‌లో భారీగా పూడిక పేరుకుపోయిందని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు సాయిజెన్ తెలిపారు. వర్షాకాలానికి ముందే పూడికతీత పనులు చేపట్టాలని కోరుతూ టీఎస్ఐఐసీ నాచారం కమిషనర్ కార్యాలయంలోని ఐలా మేనేజర్ నీలం విజయ్‌కు వినతిపత్రం అందజేశారు. సకాలంలో చర్యలు తీసుకోకపోతే ఇందిరానగర్ ముంపుకు గురయ్యే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. తక్షణమే ట్రంక్ లైన్ పూడికతీత పనులు ప్రారంభించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కట్ట బుచ్చన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త జనగణనలో కులగణనను చేర్చాలన్న తెలంగాణ రాష్ట్ర డిమాండ్ నెరవేరింది -సీఎం రేవంత్ రెడ్డి

**జనాభా లెక్కల్లో కులగణన చేర్చడాన్ని సుప్రీంకోర్టు ఆమోదించడం మంచి పరిణామం**

**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, మే 21:**



జనగణనలో కులగణన చేర్చే అంశంలో తెలంగాణ రాష్ట్రం దేశానికి దశ,దిశ,ఒక దిక్సూచిగా నిలిచిందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అన్నారు. జనాభా లెక్కల్లో కులగణన చేర్చడాన్ని సుప్రీంకోర్టు ఆమోదించడం మంచి పరిణామమని వ్యాఖ్యానించారు. సుప్రీంకోర్టు సమర్థించిన నేపథ్యంలో జనగణనలో తక్షణం కులగణనను చేర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే కులగణన చేసిందని గుర్తుచేశారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ కుల సర్వే చేసి సమగ్ర వివరాలను ప్రజల ముందు ఉంచిందని చెప్పారు. బలహీన వర్గాల్లో నెలకొన్న అభద్రతా భావాన్ని తెలంగాణ ప్రభుత్వం తొలగించిందని పేర్కొన్నారు. "ఇప్పుడు కులగణనను సుప్రీంకోర్టు కూడా ఆమోదించింది. మంచి పరిణామం. తెలంగాణ నిర్ణయాన్ని సుప్రీంకోర్టు సమర్థించడం తెలంగాణకు దక్కిన గౌరవంగా భావిస్తున్నాం" అని అన్నారు. వంద సంవత్సరాలుగా ఉన్న సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించామని గర్వంగా ఉందని చెప్పారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి

**మహబూబ్‌నగర్. మే21(మీడియా టుడే):-**
మహబూబ్‌నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండలం కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో మాజీ దేశ 6వ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహం కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. భారత దేశానికి ఆధునిక పునాదులు వేసి అణగారిన వర్గాల కోసం అలుపెరుగని కృషి చేసిన మహనీయుడు ఐటి,టేలికాం భారతదేశానికి పరిచయం చేసి అనేక సంస్కరణలకు పునాది పలికిన గోప్ప మహనీయుడు. ఆకరి క్షణం వరకు ప్రజా సేవా దేశం కోసం ప్రాణాలర్పించిన యోధుడు ఆయన అని కొనియాడారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని యువతకు వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కే ఎం నారాయణ గ్రామ సర్పంచ్ రామ్ లాల్



డీసీసీ సభ్యుడు అనంతయ్య. మాజీ యంపిపి శాంతిరంగ్య సి సేల్ అధ్యక్షుడు ముకుందం సర్పంచ్ ఆంజ్యానాయక్. ఉప సర్పంచ్ పవన్ కుమార్, మాజీ యం పి టి సి వెంకట్, రాములు, వేణు గౌడ్, నర్సింహులు మాజీ కో ఆప్షన్ ఇషా బాస్రావి రహీం, వార్డు సభ్యులు శ్రీనివాస్, అశోక్ గోపాల్ లక్ష్మి కాంత్ రెడ్డి, శ్రీనియ్య గౌడ్, గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ లైన్ పనులు అడ్డుకున్న బస్తీ వాసులు

**- కేసులకు భయపడబోమన్న కాలనీ**

**ప్రజలు జనసేన నేత కలగా సర్వేశ్ మద్దతు**



**ఉప్పల్, మే 6 (మీడియా టుడే ప్రతినిధి):**
ఇండస్ట్రియల్ ఏరియా డ్రైనేజీ లైన్‌ను బీఎస్ఎన్ఎల్ టెలిఫోన్ ఎక్స్చేంజ్ నుంచి ప్రసాద్ ఆస్పత్రి, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వరకు వేసే పనులను స్థానిక బస్తీ, కాలనీ వాసులు అడ్డుకున్నారు. రెండు సంవత్సరాల క్రితం ఇదే పనులను ప్రజలు వ్యతిరేకించి నిలిపివేశారు. తాజాగా మళ్లీ ఎవరూ లేని సమయంలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం సిబ్బందితో కలిసి పూడిక గుంతలు తవ్వించి పైప్‌లైన్ కలపడానికి ప్రయత్నించిందని స్థానికులు ఆరోపించారు. విషయం తెలుసుకున్న దుర్గానగర్, బాబానగర్, హనుమాన్‌నగర్, సావర్కర్‌నగర్ కాలనీ వాసులు, స్థానిక నాయకులు కలిసి పనులను అడ్డుకుని నిలిపివేశారు. పనులను అడ్డుకున్న వారిపై నాచారం పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదు చేస్తామంటూ భయపెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపించారు. అయితే కేసులకు భయపడేది లేదని, అవసరమైతే ప్రాణాలైనా త్యాగం చేసేందుకు సిద్ధమని కాలనీ, బస్తీ వాసులు స్పష్టం చేశారు. ఈ అంశంపై జనసేన పార్టీ నాయకుడు, కంటెస్టెడ్ కార్పొరేటర్ కలగా సర్వేశ్ స్పందిస్తూ ప్రజల తరఫున ప్రశ్నించారు. స్థానిక ప్రజల అభ్యంతరాలను పట్టించుకోకుండా డ్రైనేజీ పనులు చేపట్టడం సరైంది కాదన్నారు.

# ఉపాధి హామీ పనుల్లో విషాదం

**బండరాయి పడి మహిళకు తీవ్ర గాయాలు**

**బాధితురాలికి ఉచిత వైద్యం, రూ.10 లక్షల నష్టపరిహారం ఇవ్వాలి :మాజీ ఎంపీపీ ప్రకాష్ రావు, సర్పంచ్ రమేష్ డిమాండ్**



**వరంగల్ జిల్లా బ్యూరో మే 22,మీడియా టుడే.**
ఖానాపూర్ మండలంలోని రాగంపేట గ్రామంలో ఉపాధి హామీ పథకం పనుల సందర్భంగా జరిగిన ప్రమాదం స్థానికంగా ఆందోళన కలిగించింది. గ్రామ శివారులోని కోరెందుల కుంట వద్ద ఉపాధి హామీ పనులు నిర్వహిస్తుండగా గ్రామానికి చెందిన ముసుగు యశోదపై అకస్మాత్తుగా పెద్ద బండరాయి పడటంతో ఆమె తీవ్రంగా గాయపడింది. ప్రమాదం జరిగిన వెంటనే అక్కడ ఉన్న గ్రామస్తులు, సహాయకులు యశోదను హుటాహుటిన నర్సంపేట ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న ఖానాపురం ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ దాసరి రమేష్ ఆసుపత్రికి చేరుకుని బాధితురాలి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ, బండరాయి బలంగా పడటంతో యశోదకు తొంటి భాగంలో తీవ్ర గాయాలు అయ్యాయని, ఎముకలు విరిగినట్లు ప్రాథమిక పరీక్షల్లో వెల్లడైందని తెలిపారు. పరిస్థితి విషమంగా ఉండటంతో కుటుంబ సభ్యులు మెరుగైన చికిత్స కోసం హైదరాబాదులోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. ఈ సందర్భంగా ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, సర్పంచ్ దాసరి రమేష్ మాట్లాడుతూ ఉపాధి హామీ పనుల సమయంలో భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం, అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగానే ఇటువంటి ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కూలీలు పని చేస్తున్న ప్రాంతాల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ప్రమాదంలో గాయపడిన యశోదకు ప్రభుత్వమే పూర్తి స్థాయిలో ఉచిత వైద్య సదుపాయం కల్పించాలని, ఆమె కుటుంబాన్ని ఆదుకునేందుకు వెంటనే రూ.10 లక్షల నష్టపరిహారం ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మద్దికాయల శ్రీనివాస్, గొడిశాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్‌లో అట్లాస్ ఫిట్‌నెస్ జిమ్ ప్రారంభం

**యువత ఆరోగ్యానికి వ్యాయామం కీలకం**

**అని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సూచన**

**ఉప్పల్, మే 6 (మీడియా టుడే ప్రతినిధి):**
మల్లాపూర్ మెయిన్ రోడ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన అట్లాస్ ఫిట్‌నెస్ జిమ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జిమ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిమ్ నిర్వాహకులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి సన్మానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత ఆరోగ్యంపై పత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. ప్రతి ఒక్కరూ వ్యాయామాన్ని దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని, శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా ముఖ్యమని పేర్కొన్నారు. ఆధునిక సదుపాయాలతో ఏర్పాటు చేసిన ఈ జిమ్ స్థానిక యువతకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. జిమ్ వ్యవస్థాపకుడు అఖిల్ వజ్రోజు మాట్లాడుతూ ఎమ్మెల్యే హాజరై ప్రారంభించడం తమకు ఆనందంగా ఉందని



తెలిపారు. యువత ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవాటు చేసుకునేలా అత్యాధునిక పరికరాలు అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, యువకులు, జిమ్ సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ నేతృత్వంలో మల్కాజిగిరి కమిషనర్‌తో బీజేపీ బృందం భేటీ

**- ఉప్పల్ అభివృద్ధి పనులు, పారిశుద్ధ్యం, దోమల నివారణపై సమగ్ర చర్చ**



**ఉప్పల్, మే 6 (మీడియా టుడే ప్రతినిధి):**
మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి ని వారి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ నేతృత్వంలోని బీజేపీ ప్రతినిధి బృందం కలిసి ఉప్పల్ నియోజకవర్గానికి సంబంధించిన పలు సమస్యలపై చర్చించింది. ఈ బృందంలో బేతి సుభాష్ రెడ్డి, గౌరిగే కృష్ణ, పోతగోని గోపాల్ గౌడ్, అంబటి వెంకటాచలం, తిండేరు హనుమంతరావు, జి. రవీందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్యం, అభివృద్ధి పనుల పురోగతి, దోమల నివారణ, జనాభా లెక్కలు, త్వరలో ప్రారంభం కానున్న ఎస్ఐఆర్, ఇంటి నెంబర్ల కేటాయింపు, పార్కుల అభివృద్ధి వంటి అంశాలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనులు నెమ్మదిగా కొనసాగుతున్నాయని, కొన్ని పనులు కుంటుపడిన పరిస్థితి ఉందని బృందం పేర్కొంది. ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

## అంబలి పంపిణీ చేసిన బిఆర్ఎస్ నాయకుడు మాటూరి జయరాజ్



**ఆసిఫాబాద్ (మీడియా టుడే)మే21**
ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే కోవా లక్ష్మి నిరుపేద కుటుంబాల కోసం స్థాపించిన కోవ లక్ష్మి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో అసిఫాబాద్ పట్టణంలో గురువారం తో పాటు ప్రతి రోజూ కేంద్రంలో అంబలి పంపిణీ చేస్తున్నారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ నాయకులు మాటూరి జయరాజు మాట్లాడుతూ...ఎండల తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో దూర ప్రాంతాల నుంచి వేచిస్తున్న ప్రజలకు అండగా ఉంటున్న కోవ లక్ష్మి ఫౌండేషన్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి నాయకులు పొన్నాల నారాయణ , దూడల అశోక్, మాటూరి జయరాజ్, అరుణ ప్రవీణ్ దాస్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు

# వంశీకృష్ణపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి



**కోదాడ, మే 21 (మీడియా టుడే)–:**
మహా న్యూస్ అధినేత వంశీకృష్ణపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ స్వేరో నెట్‌వర్క్ జిల్లా అధ్యక్షులు బొల్లికొండ వీరస్వామి ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా ఎస్పీకి గురువారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక మైనర్ బాలికపై జరిగిన అత్యాచార ఘటనపై ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ మీడియా సమావేశం ఏర్పాటు చేసి నిందితుడి బాగోతాన్ని బయటపెట్టారన్నారు. అయితే, సమాజానికి వాస్తవాలు వివరించిన ఆర్ఎస్పీని అభినందించాల్సింది పోయి, మహా న్యూస్ ఛానల్‌లో ఆయనపై అసభ్యకరమైన పోల్ నిర్వహించడం దుర్మార్గమన్నారు. ఆర్ఎస్పీ ప్రతిష్టకు భంగం కలిగించేలా వ్యవహరించిన వంశీకృష్ణపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు పిడమర్తి దశరథ, పాల్వాయి లక్ష్మణ్, పీపీఎల్ రాష్ట్ర అధ్యక్షులు మచ్చ నర్సయ్య, కొండ కిరణ్, లలిత, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## రామంతాపూర్‌లో రాజీవ్ గాంధీ వర్ధంతి ఘన నివాళులు

**ఉప్పల్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నివాళి కార్యక్రమం**

**- రాజీవ్ గాంధీ సేవలను స్మరించిన నాయకులు**



**ఉప్పల్, మే 6 (మీడియా టుడే ప్రతినిధి):**
ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రామంతాపూర్ పబ్లిక్ స్కూల్ వద్ద భారత రత్న, మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ఆయనకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ వార్డు సభ్యుడు చేవెళ్ల బాలయ్య బాబు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నాయకులు రాజీవ్ గాంధీ దేశ సాంకేతిక అభివృద్ధికి, యువతకు ఓటు హక్కు కల్పించడంలో చేసిన సేవలను స్మరించుకున్నారు. ఆయన ఆశయ సాధన కోసం కట్టుబడి పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు కంది ఆగి రెడ్డి, ఆకారపు అరుణ్, జలీల్ భాష, ఉపేందర్ రెడ్డి, కిషోర్, రఘు, ప్రకాశ్, భాను, భాస్కర్, కనకయ్య, సిద్ధులు, మల్లయ్య, రంజిత్ రెడ్డి, జలంధర్ రెడ్డి, కొండ నాగరాజు, సంపత్, గోవింద్, కృష్ణ గౌడ్, స్వాములు, అలీ పాషా, నవీన్, బాలయ్య, అశోక్, లక్ష్మి, ధనలక్ష్మి, పావని, దామోదర్, అరవింద్, తోట రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ సర్వసభ్య సమావేశానికి కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ల డుమ్మా

**-కౌన్సిలర్లకు సీనియర్ ప్రజాప్రతినిధి బుజ్జగింపులు**




**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా మే 21 :**
ఆర్మూర్ మున్సిపల్ ఛైర్పర్సన్ గోనె లహరి అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి కాంగ్రెస్ కౌన్సిలర్లు మొదట హాజరు కాలేదు ఆర్మూర్ మున్సిపల్ ఛైర్పర్సన్ గోనె లహరి అధ్యక్షతన గురువారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అయితే కాంగ్రెస్ నుంచి 11 మంది కౌన్సిలర్లు గైర్హాజరయ్యారు. ఈ ఘటన సర్వత్రా చర్చనీయాంశమైంది. రంగంలోకి దిగిన కాంగ్రెస్ ప్రజాప్రతినిధి సొంత పార్టీ కౌన్సిలర్లు సమావేశానికి హాజరుకాకపోవడంతో వెంటనే ఓ కాంగ్రెస్ ప్రజాప్రతినిధి రంగంలోకి దిగారని సమాచారం. ప్రత్యేకంగా భేటీ అయిన 11 మంది కౌన్సిలర్లను ఆయన బుజ్జగించే ప్రయత్నం చేశారని తెలిసింది. అంతర్గతంగా ఏవైనా విభేదాలుంటే తర్వాత మాట్లాడుకుందామని ముందుగా సర్వసభ్య సమావేశానికి హాజరు కావాలలని కోరినట్లు సమాచారం. ప్రస్తుతం ఛైర్పర్సన్ వ్యవహరిస్తున్న తీరుపై 11 మంది కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. ముందుగా సర్వసభ్య సమావేశానికి రావాలని తర్వాత మాట్లాడదామని చెప్పడంతో వారు సమావేశానికి హాజరయ్యారు. 11 గంటలకు ప్రారంభం కావాల్సిన సర్వసభ్య సమావేశం ఒక గంట ఆలస్యంగా ప్రారంభమైంది.

# రీల్స్‌తో మెదక్ పర్యాటక అందాలను విశ్వవ్యాప్తం చేయాలి

**లోకల్ టు గ్లోబల్‌గా మెదక్ జిల్లా ఘన కీర్తిని ప్రపంచానికి తెలియజేయాలి**

**టూరిస్ట్ గైడ్ కోసం దరఖాస్తుల సమర్పించాలి - జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



మెదక్ జిల్లా (మీడియాటుడే) మే 21 ఇన్ఫ్లుయెన్సర్లు రీల్స్‌తో మెదక్.జిల్లా పర్యాటక అందాలను విశ్వవ్యాప్తం చేయాలని, లోకల్ టు గ్లోబల్‌గా మెదక్ జిల్లా ఘన కీర్తిని ప్రపంచానికి పరిచయం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పిలుపునిచ్చారు. మెదక్ జిల్లా టూరిజంను ప్రపంచానికి పరిచయం చేసేందుకు నిర్వహిస్తున్న ఈ కాంపిటీషన్‌పై ఇన్ఫ్లుయెన్సర్లు, మీడియా ప్రతినిధులు, సోషల్ మీడియా హ్యాండ్లర్లతో జిల్లా కలెక్టర్ ముఖాముఖి చర్చించారు. రీల్స్ కాంపిటీషన్ విధివిధానాలు, రిజిస్ట్రేషన్ ప్రక్రియ, బహుమతుల వివరాలు తదితర అంశాలను వారికి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పర్యాటక వారోత్సవాలలో భాగంగా మొదటిసారిగా వినూత్న పద్ధతిలో మెదక్ జిల్లాలోని అనేక పర్యాటక ప్రాంతాలకు బ్రాండింగ్ కలిగించే విధంగా 'ఇన్ఫ్లుయెన్సర్ రీల్స్ కాంపిటీషన్' నిర్వహించడం జరుగుతుందని స్పష్టం చేశారు. మెదక్ జిల్లా పర్యాటక ప్రాంతాలపై 4ఖ వీడియో క్వాలిటీతో రీల్స్ సమర్పించాల్సి ఉంటుందని, ఆసక్తి కలవారు తమ వీడియోలను మే 21వ తేదీ నుంచి మే 30వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు జిల్లా పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో సమర్పించవచ్చని, ఆన్‌లైన్ విధానంలో డీపీఆర్ఓ రమచంద్ర రావు 9949922291, ఏపీఆర్ఓ బాబు 9701306838 నంబర్లకు వాట్సాప్ ద్వారా పంపించవచ్చని పేర్కొన్నారు. పోటీలలో గెలుపొందిన వారికి జూన్ 2వ తేదీన నగదు ప్రోత్సాహకాలు అందించబడుతుందన్నారు. మెదక్ జిల్లాలో ఆధ్యాత్మిక దేవాలయాలు, ప్రకృతి పర్యాటక కేంద్రాలు, జలపాతాలు, అభయారణ్య అందాలు, గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు కలగలిసి అనేక పర్యాటక ప్రాంతాలు ప్రకృతి వైవిధ్యభరితంగా నెలవై ఉన్నాయని పేర్కొన్నారు. జూన్ మాసం నుంచి పర్యాటక ప్రాంతాలకు ఎక్కువ సంఖ్యలో పర్యాటకులు వచ్చే అవకాశం ఉంటుందని, వారందరికీ మెదక్ జిల్లా సాదర ఆహ్వానం పలుకుతుందన్నారు. రీల్స్ కాంపిటీషన్ ద్వారా మెదక్ జిల్లా పర్యాటక ప్రాంతాలకు మంచి బ్రాండింగ్ వచ్చే విధంగా పూర్తి వివరాలతో, పర్యాటకులను ఆకట్టుకునే విధంగా రీల్స్‌ను రూపొందించాలన్నారు. పర్యాటక దినోత్సవ టూరిస్ట్ గైడ్ పోస్టర్ను ఆవిష్కరించారు. టూరిస్ట్ గైడ్ కోసం దరఖాస్తులు కోరుతున్నట్లు అట్టి దరఖాస్తులను నిబంధనలు మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, ప్రొఫెసర్ అర్జున్ రావు కుతాడి, డైరెక్టర్, పురావస్తు మరియు మ్యూజియంల విభాగం డా. పి. నాగరాజు డిప్యూటీ డైరెక్టర్ (మ్యూజియంలు) ఎన్. నరసింగ్, డిప్యూటీ డైరెక్టర్ (ఇంజనీరింగ్)డి పి ఆర్ ఓ రామచంద్ర రాజు, యువజన క్రీడల నిర్వహణ అధికారి రమేష్, పాత్రికేయులు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, యూట్యూబర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ అభివృద్ధి సమస్యలపై కోఆర్డినేషన్ సమావేశంలో కాంగ్రెస్ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి గట్టి విజ్ఞప్తి

**పద్మశాలి టౌన్‌షిప్ నీటి సమస్య, భగాయత్ ముంపు, నాలా సమస్యలపై అధికారులకు స్పష్టమైన సూచనలు**

**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవపై ప్రశంసలు**



**ఉప్పల్, మే 6 (మీడియా టుడే ప్రతినిధి):**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు నాగోల్‌లోని స్వాగత్ గ్రాండ్ హోటల్‌లో మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పాల్గొని నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాప్రా సర్కిల్ పద్మశాలి టౌన్‌షిప్‌లో మంచినీటి కనెక్షన్లు లేక 2400 కుటుంబాలు కలుషిత నీటిని వినియోగిస్తున్నాయని తెలిపారు. వెంటనే కనెక్షన్లు మంజూరు చేయడంతో పాటు శాశ్వత పరిష్కారంగా ప్రత్యేక రిజర్వాయర్ నిర్మించాలని కోరారు. అలాగే ఉప్పల్ భగాయత్ లేఅవుట్‌లో స్ట్రామ్ వాటర్ డ్రెయిన్, అవుట్‌లెట్ వ్యవస్థ లేకపోవడంతో భారీ వర్షాలకు ముంపు ప్రమాదం ఉన్నదని హెచ్చరించారు. హెచ్ఎండీఏ, మున్సిపల్ కార్పొరేషన్ సమన్వయంతో 541 ఎకరాలకు సమగ్ర వరద నియంత్రణ వ్యవస్థ ఏర్పాటు చేయాలని సూచించారు. నాలా సమస్యపై మాట్లాడుతూ అంబర్‌పేట ఎస్టీపీ నుంచి ఉప్పల్ నల్ల చెరువుకు వచ్చే డ్రెయిన్ వరంగల్ హైవే వద్ద నిలిచిపోవడంతో కాలనీల్లో నీరు నిలిచి దుర్వాసన, దోమల సమస్యలు పెరుగుతున్నాయని తెలిపారు. శేషసాయి నగర్ నుంచి మల్లికార్జున నగర్ మీదుగా నల్ల చెరువు వరకు బాక్స్ డ్రెయిన్ నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఉప్పల్ ప్రాంతంలోని చెరువుల అభివృద్ధి, సుందరీకరణ కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.150 కోట్లు మంజూరు చేయడం పట్ల పరమేశ్వర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు, మల్కాజిగిరి కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి, డీసీపీ సుమతి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ధరణి' తెచ్చిన తిప్పలు తప్పిస్తాం

**అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు, మంత్రి పొంగులేటి**

**నాడు దొరల గడీల్లో బందీ అయిన భూ రికార్డులు**

**నేడు పేదల చేతుల్లోకి పట్టాలు**

**రాష్ట్రాన్ని రూ.8.18 లక్షల కోట్ల అప్పుల్లో ముంచినా.. సంక్షేమానికి వెనకడుగు వేయం**

**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**



సత్తుపల్లి : గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలు, ధరణి పోర్టల్‌లోని లోపాల వల్ల పేదలు,రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నాడు గడీల పెత్తనంలో బందీ అయిన భూ రికార్డులను విడిపించి,భూములపై పేదలకే సర్వాధికారాలు కల్పిస్తామని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. గురువారం సత్తుపల్లి లోని ఎం ఆర్ గార్డెన్స్ లో స్థానిక శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో పెనుబల్లి,వేంసూరు, సత్తుపల్లి మండలాలకు సంబంధించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ప్రజా దర్బార్ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొంగులేటి.. వందలాదిగా తరలివచ్చిన ప్రజల నుంచి స్వయంగా వినతులు స్వీకరించి, గత ప్రభుత్వ వైఫల్యాలపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నాడు కాగితాల మోసం,నేడు అకౌంట్లలోకి కాసులుధనిక తెలంగాణ రాష్ట్రాన్ని గత పాలకులు అడ్డగోలుగా రూ.8 లక్షల 18 వేల కోట్ల అప్పుల కుప్పగా మార్చారని మంత్రి పొంగులేటి మండిపడ్డారు. అప్పులు ఉన్నాయని నెపంతో మేము చేతులు ముడుచుకుని కూర్చోలేదు. ఉన్న వనరులతోనే పేదవాడికి భద్రత, భరోసా కల్పిస్తున్నాం. గత పాలకుల కాలంలో ఎన్నికలు రాగానే ఇందిరమ్మ ఇళ్ల పేరుతో బొమ్మలు చూపించి ఒట్టి కాగితాలకే పరిమితం చేశారు. కానీ మా ప్రభుత్వం వచ్చిన మొదటి ఏడాదిలోనే రూ.22,500 కోట్లతో నాలుగున్నర లక్షల ఇళ్లు మంజూరు చేసింది. ఇప్పటికే 1.25 లక్షల ఇళ్లు పూర్తి కాగా, జూన్ నాటికి మరో లక్ష ఇళ్లు సిద్ధమవుతాయి. వచ్చే జూన్ 2వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రాష్ట్రవ్యాప్తంగా రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీని ఘనంగా ప్రారంభిస్తున్నాం" అని ప్రకటించారు. హైదరాబాద్‌లో బటన్ నొక్కితే ఒక్క రూపాయి లంచం లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోనే ప్రతి సోమవారం నిధులు జమ చేస్తున్నామన్నారు. ఇళ్లు కట్టుకునే పేదలకు ములకలపల్లి క్వారీ నుంచి నాణ్యమైన ఇసుకను ఉచితంగా అందిస్తామని చెప్పారు. గత పాలకుల హయాంలో నిరు ద్యోగులను రోడ్డున పడేస్తే.. తమ ప్రభుత్వం వచ్చిన ఈ రెండేళ్లలోనే 72,000 ఉద్యోగాలు భర్తీ చేశామని, త్వరలోనే మరో కొత్త కొలువుల ప్రకటన రాబోతుందని తెలిపారు. కాలపరిమితి లోగా భూముల కొలతలు పహానీల్లో పేర్లుసత్తుపల్లి పట్టణ పరిధిలోని 399 సర్వే నంబర్ అంశంతో పాటు, చుట్టుపక్కల 9 గ్రామాల్లో ఉన్న దాదాపు 6,500 ఎకరాల భూ సమస్యలపై మంత్రి సానుకూలంగా స్పందించారు. పేదపల్లి, నారాయణపురం పరిసరాల్లోని 5,500 ఎకరాల పైచిలుకు భూములను క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయిలో కొలతలు (సర్వే) చేపట్టి, స్వాధీనంలో ఉన్న అర్హులైన రైతులందరికీ పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలని, పహానీలలో వారి పేర్లు ఎక్కించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ ప్రక్రియ వేగంగా పూర్తి కావడానికి రైతులు, స్థానికులు అధికారులకు సహకరించాలని కోరారు. పాత ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన నిధుల బకాయిలు, ఇతర పెండింగ్ బిల్లులను క్లియర్ చేయాలని ఇప్పటికే ఆదేశాలు ఇచ్చామని, ఒకట్రెండు రోజుల్లోనే ఫలితాలు వస్తాయని చెప్పారు.

**అటవీ అడ్డంకులు వద్దు,రైతులకు పూర్తి రక్షణ**

రుద్రాక్షపల్లి, కొకపాడు, తాళపెంట, రామచంద్రాపురం, వెంకటగిరి సహా సరిహద్దుల్లోని 10–12 గ్రామాల్లో నెలకొన్న అటవీ–రెవెన్యూ భూముల వివాదాలపై మంత్రి కఠిన ఆదేశాలు జారీ చేశారు. ఈ వర్షాకాలం ప్రారంభం అయ్యేలోపే అటవీ సరిహద్దులను కొలిచి తేల్చాలి. మిగిలిన రెవెన్యూ భూమిలో తరతరాలుగా సాగు చేసుకుంటున్న పేదలకు పట్టాలు ఇచ్చే బాధ్యత నాదే" అని మంత్రి భరోసా ఇచ్చారు. అటవీ హక్కుల చట్టం ప్రకారం పట్టాలు పొందిన రైతులు సాగు కోసం బోర్లు వేసుకుంటుంటే అటవీ శాఖ అధికారులు ఎక్కడా అభ్యంతరాలు పెట్టవద్దని, జిల్లా అదనపు కలెక్టర్, ఉప కలెక్టర్లు ఈ వ్యవహారాలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.

## నారాయణఖేడ్ టీఆర్ఎస్ ఇన్‌ఛార్జిగా బాపు మలిశెట్టి నియామకం

**జెండా పండుగ విజయవంతానికి కృషి చేస్తాం : బాపు మలిశెట్టి**

**నారాయణఖేడ్, మే 21:**
తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీ నారాయణఖేడ్ నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా బాపు మలిశెట్టిని పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత గురువారం ప్రకటించారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న టీఆర్ఎస్ జెండా పండుగ కార్యక్రమాల నేపథ్యంలో 33 జిల్లాలకు స్టేట్, జిల్లా ఇన్‌ఛార్జీలతో పాటు 119 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఇన్‌ఛార్జీలను నియమించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా బాపు మలిశెట్టి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి నారాయణఖేడ్ నియోజకవర్గ బాధ్యతలు



అప్పగించిన పార్టీ చీఫ్ కవితకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని, కార్యకర్తలందరినీ కలుపుకొని ముందుకు సాగుతానని పేర్కొన్నారు. నెల రోజుల పాటు నిర్వహించనున్న టీఆర్ఎస్ జెండా పండుగ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ ఇన్‌ఛార్జీలు సమన్వయంతో పనిచేయనున్నట్లు తెలిపారు.

## స్వాతంత్రసమరయోధుని పార్థివదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే కోరం

### కనకయ్య,డిసిసిబి మల్లిబాబు యాదవ్



**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**

ఖమ్మం : కామేపల్లి మండలం కొత్త లింగాల గ్రామానికి చెందిన దేశ స్వాతంత్ర సమరయోధులు బైరెడ్డి నారాయణరెడ్డి (98) వృద్ధాప్య అనారోగ్య కారణాలతో మరణించారు. వారి పార్థివ దేహానికి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా కార్యదర్శి షేక్ పతే మహ్మద్, టిపిసిసి మెంబర్ పుచ్చకాయల వీరభద్రం, ఏపూరి మహేందర్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. వారు చేసిన త్యాగాలను, స్మృతులను గుర్తు చేసుకుంటూ ఈ దేశం ఒక స్వాతంత్ర సమరయోధుని కోల్పోయిందని, విచారం వ్యక్తం చేశారు. వారి జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమని పేర్కొన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, తోటకూరి శివయ్య ఎడ్లపల్లి శేషగిరిరావు, రాయల ఉపేందర్,కోటి, కొత్త లింగాల గ్రామపంచాయతీ వార్డు మెంబర్లు కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

### యువతకు రాజకీయాల్లో ప్రాధాన్యం కలిగించడంలో రాజీవ్ గాంధీ కీలక పాత్ర వహించారు



**మీడియా టుడే ఎర్రుపాలెం:**

దేశంలో ఆధునిక భారత నిర్మాణానికి సమాచార సాంకేతిక విప్లవానికి మార్గ నిర్దేశం చేసిన మహనీయుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు.ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 35 వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు పార్టీ కార్యకర్తల సమక్షంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బండారు మాట్లాడుతూ గ్రామీణ అభివృద్ధి,పంచాయతీ రాజ్ వ్యవస్థ బలోపేతం, పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రాజీవ్ గాంధీ కృషి చేశారని గుర్తు చేశారు. నేడు ఆయన ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. కార్యక్రమం మండల ఉపాధ్యక్షులు శీలం శ్రీనివాస్ రెడ్డి, టీపీసీసీ నాయకులు శీలంప్రతాపరెడ్డి, మాజీ ట్రస్ట్ బోర్డు చైర్మన్ ఐలూరి వెంకటేశ్వర్ రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ కడియం శ్రీనివాసరావు, ఆత్మ కమిటీ డైరెక్టర్లు షేక్ ఇస్మాయిల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎంపిచ్చిరెడ్డి, జిల్లా కార్యదర్శి సగ్గుర్తి వెంకటనారాయణ, అనుమోలు వెంకట కృష్ణారావు ,సర్పంచులు బొగ్గుల గోవర్ధన్ రెడ్డి,ముక్కర రామకృష్ణారెడ్డి, పంబి సాంబశివరావు, సముద్రాల పురుషోత్తం, యరమల పూర్ణచంద్రారెడ్డి, బొగ్గుల శ్రీనివాసరెడ్డి, తలపరెడ్డి నాగిరెడ్డి, మీడియా సెల్ చైర్మన్ మల్లెల లక్ష్మణరావు, రాజీవ్ గాంధీ, దేవరకొండ శ్రీనివాసరావు, రావూరి నాగబాబు, శీలం వెంకటరామిరెడ్డి, మొగిలి అప్పారావు, గోపాల్ రెడ్డి, దేవరకొండ రవి, వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డబుల్ బెడ్ రూమ్ కమిటీ ఆధ్వర్యంలో ఫేస్ రికగ్నిషన్ కార్యక్రమం

**అన్ని రకాల పెన్షన్ దారులు ఫేస్ రికగ్నిషన్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి..**

**డబల్ బెడ్ రూమ్ కమిటీ అధ్యక్షుడు దయాకర్.**

**గజ్వేల్ మే 21(మీడియా టు డే )**



పెన్షన్ దారులలో అనర్హులను ఏరు వేయుటకు ప్రభుత్వం ఫేస్ రికగ్నిషన్ కార్యక్రమాన్ని చేపట్టిందని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డబల్ బెడ్ రూమ్ కమిటీ అధ్యక్షుడు దయాకర్ తెలిపారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డబుల్ బెడ్ రూమ్ లలో జిల్లా కలెక్టర్ హైమావతి ఆదేశాల మేరకు మున్సిపల్ సిబ్బంది సహకారంతో ఫేస్ రికగ్నిషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వము నుండి లబ్ధి పొందే అన్ని రకాల పెన్షన్ దారులు తప్పనిసరిగా ఫేస్ రికగ్నిషన్ చేయించుకోవాలని డబుల్ బెడ్ రూమ్ ప్రజలకు సూచించారు. ఈ పేస్ రికగ్నిషన్ కార్యక్రమం ద్వారా ప్రభుత్వం నుండి లబ్ధి పొందుతున్న పెన్షన్ దారులలో అనర్హులను ప్రభుత్వం ఏరువేస్తుందని అర్హులకు మాత్రమే పెన్షన్ లభిస్తుందని తెలిపారు. ఇంత మంచి కార్యక్రమాన్ని డబుల్ బెడ్ రూమ్ ప్రజలకు అందజేసినందుకు మున్సిపల్ సిబ్బందికి డబల్ బెడ్ రూమ్ కమిటీ తరపున ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డబుల్ బెడ్ రూమ్ కమిటీ సభ్యులు ప్రజలు పెన్షన్ దారులు పాల్గొన్నారు.

# అద్భుతమైన ఫలితం

**శస్త్రచికిత్స అనంతరం రోగి ఆరోగ్యం మెరుగుపడింది:**

**బైపాస్ ద్వారా మెదడుకు రక్తప్రసరణ సక్రమంగా కొనసాగింది.**

**పునరావృత న్యూరాలజికల్ సమస్యలు నియంత్రణలోకి వచ్చాయి.**

**రోగి స్పృహతో, అవగాహనతో, న్యూరాలజికల్గా స్థిరంగా ఉన్నారు.**

**అవసరమైన మందులు, ఫిజియోథెరపీ సూచనలు మరియు ఫాలోఅప్ ప్లాన్తో డిశ్చార్జ్ చేశారు.**




రాజేంద్రనగర్ నియోజకవర్గం మీడియా టుడే మే21

**వైద్యుల అభిప్రాయాలు**

“బైలాటరల్ మోయామోయా వ్యాధి అనేది అరుదైన కానీ తీవ్రమైన సెరెబ్రోవాస్కులర్ వ్యాధి. పునరావృత ూఞూూ మరియు మెదడుకు రక్తప్రసరణ తగ్గిపోవడం వల్ల భవిష్యత్తులో పెద్ద స్ట్రోక్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. ూఊూ–వీజూూ బైపాస్ మరియు జుణూూ వంటి అత్యాధునిక బైపాస్ శస్త్రచికిత్సలు మెదడుకు తగిన రక్తప్రసరణను పునరుద్ధరించి భవిష్యత్తు స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గిస్తాయి. ఇలాంటి క్లిష్టమైన కేసుల్లో ప్రారంభ దశలోనే నిర్ధారణ, సమయానికి శస్త్రచికిత్స, మరియు మల్టీడిసిప్లినరీ న్యూరోవాస్కులర్ వైద్య సంరక్షణ

**అత్యంత కీలకం.”**

డాక్టర్ డా. జయానంద్ సుధీర్, సీనియర్ కన్సల్టెంట్ న్యూరోసర్జన్స్, యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, ఈ కేసు ప్రాధాన్యతఅరుదైన బైలాటరల్ మోయామోయా వ్యాధిని ప్రారంభ దశలో గుర్తించడం.మలక్పేట్.అత్యాధునిక సెరెబ్రల్ యాంజియోగ్రఫీ మరియు న్యూరోవాస్కులర్ ఇమేజింగ్ ప్రాముఖ్యత.అత్యాధునిక సెరెబ్రోహీస్కులర్ బైపాస్ శస్త్రచికిత్స ద్వారా విజయవంతమైన చికిత్స.మెదడుకు రక్తప్రసరణ పునరుద్ధరణ ద్వారా భవిష్యత్తు స్ట్రోక్ ప్రమాద నివారణ.అత్యున్నత న్యూరోసర్జరీ వరియు న్యూరోవాస్కులర్ వైద్య సదుపాయాల అందుబాటుపునరావృత ూఞూూ మరియు సెరెబ్రోవాస్కులర్ సమస్యల్లో సమయానికి నిపుణుల వైద్య చికిత్స అవసరం.యశోదా ఆసుపత్రి యాజమాన్యం స్పందనఈ కేసు మలక్పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న అత్యాధునిక న్యూరోసర్జరీ సేవలు, సెరెబ్రోహేస్కులర్ సర్జరీ నైపుణ్యం, మల్టీడిసిప్లినరీ వైద్య సమన్వయం మరియు సమగ్ర క్రిటికల్ కేర్ సామర్థ్యాన్ని మరోసారి ప్రతిబింబించింది. మోయామోయా వ్యాధి వంటి అత్యంత అరుదైన మరియు క్లిష్టమైన మెదడు రక్తనాళాల సమస్యను ఖచ్చితంగా నిర్ధారించి, అత్యాధునిక ూఊూ–వీజూూ బైపాస్ శస్త్రచికిత్స ద్వారా విజయవంతంగా చికిత్స అందించడం ఆసుపత్రి నిపుణుల ప్రతిభకు నిదర్శనమని ఆసుపత్రి యాజమాన్యం పేర్కొంది. ప్రత్యేక న్యూరోసర్జరీ పర్యవేక్షణ, అధునాతన సెరెబ్రల్ యాంజియోగ్రఫీ, ఇంటర్వెన్షనల్ న్యూరోరేడియాలజీ సదుపాయాలు, ఐసీయూ మద్దతు, మరియు శస్త్రచికిత్స అనంతర సమగ్ర పునరావాస సేవలు ఈ విజయానికి కీలకంగా నిలిచాయి. రోగికి లెఫ్ట్ ూఊూ–వీజూూ బైపాస్ విత్ జుణూూమీతో పాటు రైట్ ఫ్రంటల్ జుణూూ శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించి మెదడుకు రక్తప్రసరణను మెరుగుపరచగలిగామని వైద్యులు తెలిపారు. అత్యాధునిక సాంకేతికత, అనుభవజ్ఞులైన న్యూరోసర్జన్స్, ఇంటర్వెన్షనల్ న్యూరోరేడియాలజిస్టులు, క్రిటికల్ కేర్ నిపుణులు మరియు రోగి– కేంద్రిత వైద్య విధానాలతో క్లిష్టమైన మెదడు రక్తనాళాల వ్యాధులను కూడా సమర్థవంతంగా చికిత్స చేయగల సామర్థ్యం తమ ఆసుపత్రికి ఉందని యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, మలక్పేట్ డైరెక్టర్ శ్రీ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ శ్రీ కె. శ్రీనివాస్ రెడ్డి, మరియు అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర తెలిపారు. అత్యున్నత ప్రమాణాలతో సురక్షితమైన, నాణ్యమైన మరియు సమయోచిత వైద్య సేవలను అందించడంలో తాము ఎల్లప్పుడూ కట్టుబడిఉన్నామని వారు స్పష్టం చేశారు.

## మెదక్ కోట పునరుద్ధరణ, పరిరక్షణపై పురావస్తు శాఖసమన్వయంతో పటిష్ట చర్యలు

### జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్



**మెదక్ జిల్లా (మీడియాటుడే) మే 21**

గురువారం కలెక్టర్ ఛాంబర్ లో మెదక్ కోట పునరుద్ధరణ, పరిరక్షణపై చర్చించేందుకు పురావస్తు శాఖ డైరెక్టర్సంబంధిత అధికారులతో గురువారం కలెక్టర్ సమావేశం అయ్యారు.ఈ సమావేశంలో ప్రొఫెసర్ అర్జున్ రావు, డాక్టర్ నాగరాజు, డిప్యూటీ డైరెక్టర్, శ్రీ ఎన్. నరసింగ్, డిప్యూటీ డైరెక్టర్ (ఇంజనీరింగ్), డిపిఆర్ఓ రామచంద్ర రాజు, యువజన క్రీడల నిర్వహణ అధికారి రమేష్, ఈడియం సందీప్ పాల్గొన్నారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కోట వద్ద పరిరక్షణ, పర్యాటక అభివృద్ధి మరియు మౌలిక సదుపాయాల మెరుగుదల పనులకు సంబంధించిన వివిధ అంశాలపై పురావస్తు శాఖ అధికారులతో చర్చించడం జరిగిందని తెలిపారు.మెదక్ కోట చారిత్రాత్మకంగా ప్రాముఖ్యత కలిగిన ఒక కొండ కోట. దీనిని మొదట 12-13వ శతాబ్దాలలో కాకతీయ కాలంలో నిర్మించగా, తదనంతరం కుతుబ్ షాహీ పాలకులు దీనిని మరింత పటిష్టం చేశారు. ఈ కోట దాని వ్యూహాత్మక ప్రదేశం, ప్రాచీన ద్వారాలు, ఫిరంగి స్థావరాలు, వాస్తు నిర్మాణ అవశేషాలు మరియు మెదక్ పట్టణం యొక్క విశాల దృశ్యానికి ప్రసిద్ధి చెందింది. ఇది తెలంగాణ యొక్క గొప్ప సాంస్కృతిక మరియు సైనిక చరిత్రను ప్రతిబింబించే ముఖ్యమైన వారసత్వ కట్టడాలలో ఒకటి.సమగ్ర అభివృద్ధి పనుల కోసం గతంలో ప్రతిపాదించిన ?6.20 కోట్ల అంచనాను ఇప్పుడు సుమారు ?10 కోట్లకు సవరించినట్లు తెలిపారు.మెదక్ కోట సమగ్ర అభివృద్ధి కోసం మాస్టర్ ప్లాన్ తయారీకి ఒక కన్సల్టెంట్ను నియమించాల్సిన ఆవశ్యకతను సమావేశం నిర్ణయించిందన్నారు.మెదక్ కోట యొక్క మొత్తం అభివృద్ధి కార్యక్రమాన్ని ఈ క్రింది మూడు వర్గాలుగా విభజించాలని పరిరక్షణ పనులు, ఆదాయ సృష్టి అంశాలు, భూదృశ్య అభివృద్ధి పనులు. సవరించిన అంచనాల తయారీ మరియు కోట వద్ద మార్గాలు, లైటింగ్, తాగునీటి సౌకర్యాలు, కూర్చునే ఏర్పాట్లు, సూచికలు మరియు పారిశుధ్య సౌకర్యాలతో సహా సందర్శకుల సౌకర్యాల కల్పనపై చర్చించడం జరిగిందని తెలిపారు.మెరుగైన సందర్శకుల నిర్వహణ, వారసత్వ వివరణ, భద్రత మరియు పర్యాటక ప్రోత్సాహం కోసం టూరిస్ట్ గైడ్లు మరియు టూరిస్ట్ పోలీసులను నియమించాల్సిన సంవత్సరానికి అనుగుణంగా చర్యలు చేపడతామన్నారు. పురావస్తు శాఖ సైంటిస్ట్ అర్జున్ రావు మెదక్ ను ఒక ప్రధాన పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి, దాని అభివృద్ధిని గుర్తించి, ప్రణాళిక రూపొందించేందుకు గాను, పురావస్తు శాఖ డైరెక్టర్ను మరియు పర్యాటక శాఖ డైరెక్టర్ను మెదక్ జిల్లాను సందర్శించవలసిందిగా మెదక్ కలెక్టర్ను అభ్యర్థించారు.మెదక్ కోట అభివృద్ధి, పరిరక్షణ కోసం వీలైనంత త్వరగా వివరణాత్మక అంచనాను సమర్పించాల్సిందిగా కలెక్టర్ పురావస్తు శాఖ డైరెక్టర్ను కోరారు.మెదక్ కోటను ఒక ప్రముఖ వారసత్వ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి, పరిరక్షించడానికి మరియు ప్రోత్సహించడానికి కార్పొరేట్ సామాజిక బాధ్యత (జూ=) నిధులను సమీకరించడంలో మద్దతు ఇస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న పేదోడి కుటుంబానికి పెద్ద కొడుకయ్యాడు యుగంధర్

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**



ఖమ్మం నగరంలోని 3 టౌన్ ప్రాంత 46 వ డివిజన్ లో నివసిస్తున్న సూధగాని యాదగిరి ప్రాంకిన్సిస్ వ్యాధితో బాధపడుతూ వైద్యం కోసం ఎదురుచూస్తున్న తరుణంలో 46 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బాణాల లక్ష్మణ్ స్వయంగా వారింటికి వెళ్ళి పరామర్శించి లక్షల్లో ఖర్చయ్యే ఈ వ్యాధి కి వైద్యం చేయించుకోలేని పరిస్తితి ని చూసి ఏం బాధపడకు బాబాయ్ మనకు యుగంధర్ ఉన్నారు అని, యువ నాయకుడు తుమ్మల యుగంధర్ కి పరిస్థితి వివరించగా మీ కుటుంబానికి అండగా నేనున్నానంటూ హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ లో ఆరోగ్యశ్రీ ద్వారా ఎనిమిది లక్షల రూపాయల తో సర్జరీ చేయించి, ఇంకా ఇతర ఆరోగ్య సమస్యలుంటే మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో ఎల్ ఓ సి ద్వారా మూడు లక్షల రూపాయలు మంజూరు చేయించి ఈ రోజు ఆ కుటుంబ సభ్యులకు అందచేయడం ద్వారా ఆ కుటుంబానికి పెద్ద కొడుకయ్యాడు యుగంధర్. ఇంకా ఏమైనా వైద్యపరంగా అవసరం ఉంటే నేను స్వయంగా వచ్చి అక్కడి డాక్టర్ తో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇచ్చాడు. నియోజకవర్గం తన కుటుంబం గా భావించి ప్రతి కుటుంబానికి పెద్దకొడుకుగా వ్యవరిస్తున్న తుమ్మల యుగంధర్. భవిష్యత్తులో పెద్ద నాయకుడిగా వర్ధిల్లుతాడని, పేదల పక్షపాతిగా నిలుస్తాడని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు 46వ డివిజన్లో ఎవరికి ఏ ఆపద వచ్చినా, ,కష్టమొచ్చినా, వెంటనే వారి కష్టాల్లో పాలు పంచుకుంటున్న లక్ష్మణ్ ను డివిజన్ ప్రజలు అక్కున చేర్చుకుంటున్నారు. 24/7 పేద ప్రజల కోసం ఆలోచించే మంచి మనిషి అని తుమ్మల గారు మంత్రి అయ్యాక ఎల్ ఓ సి ద్వారా డివిజన్ లో 39 లక్షల రూపాయల వైద్య సహాయం అందించాడని, తుమ్మల నాగేశ్వరరావు ద్వారా, యుగంధర్ ద్వారా డివిజన్ లో ఎంతో మందికి సహాయ సహకారాలు అందిస్తున్న బాణాల లక్ష్మణ్ అభినందనీయుడని ప్రతి ఒక్కరూ కొనియాడుతున్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యుల తో పాటు డీసీసీ ఖమ్మం కార్పొరేషన్ అధ్యక్షుడు నాగండ్ల దీపక్ చౌదరి,ూవీజ చైర్మన్ యారగర్ల హనుమంత రావు, డిసిసి ఖమ్మం కార్పొరేషన్ కార్యదర్శి దేవర వెంకన్న, డివిజన్ బీసీ సెల్ అధ్యక్షుడు తుపాకుల మధు, జై గౌడ రాష్ట్ర కార్యదర్శి వట్టికూటి వీర ప్రసాద్, నగర కాంగ్రెస్ నాయకులు మన్నే హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## దుబ్బపల్లి గ్రామ సేకరణకు రూ. 77 కోట్లు

**భూపాలపల్లి/గణపురం మీడియా టుడే మే 21**

గణపురం మండలం . దుబ్బపల్లి గ్రామ భూసేకరణకు తెలంగాణ జెన్కో చెల్లించిన రూ.77 కోట్లను, భూపాలపల్లి రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ ఒ ల్యాండ్ అక్విజిషన్ ఆఫీసర్ అవార్డులు జారీ చేసి, ప్రభావితమైన 247 కుటుంబాలకు 2023 వ సంవత్సరంలో పరిహార మొత్తాన్ని పంపిణీ చేశారు.ఆర్ ఒ ఆర్ ప్యాకేజ్ కోసం తెలంగాణ జెన్కో 07.05.2026 తేదీన కలెక్టర్ ఆఫీసులో రూ.68 కోట్లను మొత్తాన్ని జమ చేసింది.ఇప్పటివరకు దుబ్బపల్లి భూసేకరణ ఆర్ ఒ ఆర్ ప్యాకేజ్ కోసం తెలంగాణ జెన్కోచెల్లించాల్సిన మొత్తం రూ. 145 కోట్లను రెవెన్యూ అధికారుల వద్ద జమ చేసింది.

# కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో ప్రజావాణి కార్యక్రమం

**జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్**

**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**



ఖమ్మం : గురువారం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో ప్రజావాణి కార్యక్రమం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన నిర్వహించనైనది. ఈ కార్యక్రమంలో పలు సమస్యలపై విజ్ఞాపన పత్రాలు అందించేందుకు కొందరు వికలాంగులు రాగా వారికోసం స్వయంగా వారి వద్దకేవచ్చి దరఖాస్తులను నూతి సత్యనారాయణ గౌడ్ స్వీకరించారు. ఈ సందర్భంగా నూతి మాట్లాడుతూ ఈనాటి ప్రజావాణి కార్యక్రమంలో 20 దరఖాస్తులు అందాయని వాటిని త్వరలో పరిష్కరిస్తామని దరఖాస్తుదారులకు తెలిపారు. అదే విధంగా ఈ ప్రజావాణి కార్యక్రమం ప్రతి గురువారం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటుజిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్, జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా ఎస్ సి సెల్ అధ్యక్షులు బొడ్డ బొందయ్య,జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి కిలారి అనిల్ కుమార్, దామా స్వరూప, ఇజ్జగాని శ్రీలత, బ్రహ్మారెడ్డి,ప్రతిభారెడ్డి,ఆరెంపుల రవి, ముక్రం అలీ ఖాన్,భవాని , కాపా సుధాకర్,గోవిందు శ్రీనివాస్,కిరణ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# జన గణన పక్రియను సమర్థవంతంగా నిర్వహించాలి

**తెలంగాణ జనగణన కార్యకలాపాల సంచాలకులు భారతి హోలికేరి, ఐఏఎస్**

**వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి**




**ములుగు జిల్లా మే21(మీడియా టుడే)**

2027 జనగణన ఫేస్ 1 ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని తెలంగాణ జనగణ కార్యకలాపాల సంచాలకులు భారతి హోలీకేరి తెలిపారు. గురువారం హైదరాబాద్ నుంచి తెలంగాణ జనగణ కార్యకలాపాల సంచాలకులు భారతి హోలీకేరి తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న సెన్సస్--2027 ఫేజ్-- కార్యక్రమాల పురోగతిపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష సమావేశానికి నిర్వహించారు. ఈ సమావేశానికి ములుగు కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ జనగణ కార్యకలాపాల సంచాలకులు భారతి హోలీకేరి రాష్ట్రంలో ప్రస్తుతం కొనసాగుతున్న సెన్సస్--2027 ఫేజ్-- కార్యక్రమాల అమలు, ప్రగతి, ఫీల్డ్ స్థాయిలో చేపడుతున్న చర్యలపై సమావేశంలో సమీక్షించారు. జనగణన కార్యక్రమాలను వేగవంతంగా, ఖచ్చితంగా పూర్తి చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. ఈ సమావేశంలో సిపిఓ ప్రకాష్, మునిసిపల్ కమిషనర్ సంపత్, జనాభా లెక్కల సూపరిండెంట్ మంజుల,ఎస్ ఓ లాల్, ఎమ్మార్వోలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం

**ఖేడ్ మున్సిపల్ చైర్మన్ నగేష్ షేట్కార్**



**నారాయణఖేడ్, మే 21:**

భారత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ దేశ అభివృద్ధికి అందించిన సేవలు చిరస్మరణీయమని నారాయణఖేడ్ పురపాలక సంఘ అధ్యక్షుడు నగేష్ షేట్కార్ అన్నారు. గురువారం జహీరాబాద్ పార్లమెంట్ సభ్యుడు సురేష్ కుమార్ షేట్కార్ నివాసంలో రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాన్ని ఆధునికీకరణ దిశగా నడిపించడంలో రాజీవ్ గాంధీ కీలక పాత్ర పోషించారని తెలిపారు. యువతకు సాంకేతిక విజ్ఞానాన్ని చేరువ చేయడంలో, సమాచార సాంకేతిక రంగానికి బలమైన పునాది వేయడంలో ఆయన చేసిన కృషి దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ సహ సభ్యుడు రషీద్, ఖేడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాహిర్ అలీ, వెనుకబడిన వర్గాల విభాగం అధ్యక్షుడు సాయిలు పటేల్, పురపాలక సభ్యుడు వివేకానంద మహేందర్, లక్ష్మణ్, మైతబ్, అంత్వర్ గ్రామ సర్పంచ్ చెన్ను పటేల్, మాజీ జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యుడు చందర్ నాయక్, అంబేద్కర్ పూలే సమితి అధ్యక్షుడు రహీమ్, సుభాష్ సర్పంచ్, సంగమేష్ షెట్, రేగోడ్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు సుభాష్ రెడ్డి, నారాయణ రెడ్డి, బక్షిరాం, లింగప్ప పటేల్, గౌస్ చిస్తీ, సాయి చరణ్, మూడ శ్రీను, సంగమేష్ షెట్ ర్యాకల్, విట్టల్ రెడ్డి, కృష్ణ, మారుతీ మాజీ సర్పంచ్, మాజీ సర్పంచ్ నారాయణ, ఫయాజ్, గౌలి మేఘరం, సర్పంచ్ బోలు నాయక్, మాజీ సర్పంచ్ అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# "ప్రభుత్వంలోవిలీనంతీసుకోవలసిన జాగ్రత్తలు"పుస్తకావిష్కరణ

**తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్ 2న విలీనం అపాయింటెడ్ డేట్ ను ప్రకటించాలి.**

**-డిపోస్పేర్,సస్పెన్షన్,రిమూవల్,ఇంక్రిమెంట్ల కోతలు లేని సంపూర్ణ ఉద్యోగ భద్రత కల్పించాలి**

**-ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఉప ప్రధాన కార్యదర్శి గడ్డం లింగమూర్తి విజ్ఞప్తి**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

తెలంగాణ ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేస్తూ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జూన్ రెండవ తేదీన అపాయింటెడ్ డేట్ ను ప్రకటించాలని డిపో స్పేర్,సస్పెన్షన్లు,రిమూవల్స్, ఇంక్రిమెంట్ల కోతలు లేని సంపూర్ణ ఉద్యోగ భద్రత ఆర్టీసీ కార్మికులకు కల్పించాలని తెలంగాణ ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు అనుబంధం) రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి గడ్డం లింగమూర్తి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం ఉదయం ఖమ్మం బస్ డిపో వద్ద ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఖమ్మం డిపో కార్యదర్శి గుగ్గిళ్ల రోశయ్య అధ్యక్షతన ఏర్పాటైన కార్యక్రమంలో గడ్డం లింగమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర కేంద్రం అనేక అధ్యయనాలు చేసి రూపొందించిన "ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం-తీసుకోవలసిన జాగ్రత్తలు" అనే పుస్తకాన్ని ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఖమ్మం రీజియన్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు గుండుమాధవరావు,పిట్టల సుధాకర్ కోశాధికారి పగిళ్ళపల్లి నరసింహారావు లతో కలిసిలింగమూర్తిఆవిష్కరించారు. పుస్తకావిష్కరణ చేసిన లింగమూర్తి ప్రసంగిస్తూ ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేసే సందర్భంగా ఎదురయ్యే సమస్యలను వచ్చే నష్టాలు. ఇబ్బందులు ముందే గుర్తించి వాటిని ముందే పరిష్కారం చేయాలని ముందు చూపుతో అధ్యయన బృందాలతో అధ్యయనం చేసి తాజా పరిస్థితులను ఆర్టీసీ యాజమాన్యానికి,ఆఫీసర్స్ కమిటీకి,ప్రభుత్వానికి అభిప్రాయాలు తెలిపిన ఏకైక సంఘం ఎస్ డబ్ల్యూఎఫ్ ఒక్కటేనని పేర్కొన్నారు. టిజిఎస్ ఆర్టీసీ కార్మికులను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వంలో విలీనం చేయాలని,విలీన ప్రక్రియలో వచ్చే అనేక సమస్యలు పరిష్కారం చేసుకునేందుకు వీలుగా అన్ని రిజిస్టర్డ్ కార్మిక సంఘాల ప్రతినిధులను విలీన ప్రక్రియలో భాగస్వామ్యులను చేయాలని జూన్ 2వ తేదీన అపాయింటెట్ డేట్ ను ప్రకటించి అమలు చేయాలని, విలీనం ప్రక్రియ ప్రారంభం కంటే ముందే పరిష్కారం కావలసినసమస్యలు,లయబులిటీస్ ను వెంటనే పరిష్కరించేలా కృషి చేయాలని,ఆర్టీసీలో ప్రజాతంత్ర హక్కులనుపునరు ద్ధరించాలని ,అందుకోసం మెజార్టీ యూనియన్ ను నిర్ణయించడానికి గుర్తింపు సంఘం ఎన్నికలునిర్వహించాలని,కార్మికుల కోసం కార్మికులే నిర్వహించుకుంటున్న ఆర్టీసీ ఉద్యోగుల పొదుపు మరియు పరపతి సహకార సంఘం (సిసిఎస్) ఎన్నికలు నిర్వహించుకునేందుకు ప్రభుత్వం,ఆర్టీసీ యాజమాన్యం సహకరించాలని,ఆర్టీసీ కార్మికులకు పెన్షన్ సదుపాయం లేనందున ప్రత్యామ్నాయంలో భాగంగా ఉన్న సంక్షేమ పథకాలైన స్టాఫ్ రిటైర్మెంట్ బెనిఫిట్ స్కీమ్ (ఎస్ ఆర్ బి ఎస్),సర్వీస్ లో ఉండి చనిపోయిన వారి కుటుంబ ప్రయోజనం కోసం నిర్వహిస్తున్న స్టాఫ్ బెన్వలెంట్ అండ్ త్రిఫ్ట్ పండ్ (ఎస్ బిటి) లను విలీనం అనంతరంకూడాకొనసాగించాలని, విలీనం అనంతరం కూడా ఆర్టీసీ విస్తరణ,అభివృద్ధి కోసం ఆలోచన చేయాలని,ఆర్టీసీ ఉద్యోగులకు సంపూర్ణ ఉద్యోగ భద్రత కల్పించాలని,విలీనం అనంతరం కూడా ప్రస్తుత వైద్యసదుపాయాలు కొనసాగించాలని,రిటైర్ అయిన వారిసమస్యలుపరిష్కరించాలని,కార్మికులకు అనుకూలంగా సర్వీస్ కండిషన్లు మార్పు చేయాలని, మెడికల్ అన్ ఫిట్ అవుతున్న డ్రైవర్లకు ప్రత్యామ్నాయ ఉద్యోగం కల్పించాలని,అదనపు మానిటరీ బెనిఫిట్ స్కీమ్ ను విలీనం అనంతరంకూడాకొనసాగించాలని, ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న అన్ని రకాల అప్పీళ్లను సత్వరమే సానుకూలంగా పరిష్కరించాలని,మహిళా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని,విలీన ప్రక్రియ కొనసాగుతున్న క్రమంలో మరికొన్ని సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశం ఉన్నందున ఆయా సందర్భాల్లో యూనియన్ల అభిప్రాయాలను పరిశీలించి విలీన ప్రక్రియను పూర్తి చేయాలని లింగమూర్తి ప్రభుత్వానికి,యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు. రీజయన్ అధ్యక్ష కార్యదర్శులు గుండు మాధవరావు,పిట్టల సుధాకర్ లు మాట్లాడుతూ ఏప్రిల్ 22వ తేదీ నుండి 24 వరకు ఆర్టీసీలో కార్మికులు సంపూర్ణ ఐక్యతతో సమ్మె చేశారని,ప్రభుత్వం కూడా వెంటనే స్పందించి అన్ని కార్మిక సంఘాలను చర్చలకు పిలిచి 11% వేతన సవరణ చేస్తూ,యూనియన్ల పై ఉన్న ఆంక్షలు ఎత్తివేసి గుర్తింపు సంఘం ఎన్నికల నిర్వహణకు అంగీకారం తెలిపుతూ,ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేయటానికి సిద్ధంగా ఉన్నట్లు స్పష్టమైన ప్రకటన చేస్తూ సమ్మె విరమణ చర్యలు తీసుకున్నందుకు వారు ప్రభుత్వానికి,ఆర్టీసీ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్ డబ్ల్యూ ఎఫ్ )రాష్ట్ర కమిటీ తరపున ఆర్టీసీ కార్మికుల విలీనంపై అనేక అధ్యయనాలు చేసి రూపొందించిన పుస్తకాన్ని కార్మికులందరూ తప్పకుండా చదవాలని మాధవరావు సుధాకర్ లు విజ్ఞప్తి చేశారు. ఖమ్మం డిపో మేనేజర్ కార్యాలయం,గ్యారేజీ సెక్షన్ ట్రాఫిక్ సెక్షన్ అధికారులకు,సూపర్వైజర్లకు ఆర్టీసీ కార్మికులందరికీ పుస్తకాలు పంపిణీ చేసిన ఈ కార్యక్రమంలో ఎస్ డబ్ల్యూ ఎఫ్ రీజియన్ కోశాధికారి పగిళ్ళపల్లి నరసింహారావు డిపో కమిటీ అధ్యక్ష కార్యదర్శులు గడ్డం వెంకటయ్య గుగ్గిళ్ల రోశయ్య గ్యారేజ్ నాయకులు ఎన్.వీరా చారి,ఏ. శ్రీనివాస్,బాలాజీ,ఉషారాణి జి. బాబుశేషగిరి,ఎం. బాబు,యాకూబ్,పి. వి. చారి,మల్లికార్జున్,బుగ్గవీటి ంగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యపు కుప్పలపైనే రైతన్నల కన్నీరు

**ములుగు జిల్లా అధికారుల ఘోర నిర్లక్ష్యం**

**లారీలు రాక కల్లాల్లోనే ములుగుతున్న వడ్లు**

**వర్ష సూచనతో గుండెల్లో రైళ్లు పరిగెడుతున్న వైనం**

**దిక్కుతోచక సొంత ఖర్చులతో ట్రాక్టర్లలో తరలిస్తున్న రైతులు**

**ములుగు జిల్లా మే21(మీడియా టుడే)**

రెక్కలు ముక్కలు చేసుకుని, కంటికి రెప్పలా కాపాడుకుంటూ పండించిన పంటను అమ్ముకోవడానికి ములుగు జిల్లా రైతులు నరకయాతన అనుభవిస్తున్నారు. అన్నం పెట్టే రైతన్నకు మళ్లీ కష్టాలు మొదలయ్యాయి. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తూకాలు పూర్తయినా, వాటిని మిల్లులకు తరలించడానికి కావలసిన లారీలను ఏర్పాటు చేయడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారు.

**సొంత ఖర్చులతో ట్రాక్టర్లలో తరలింపు:**

మరోవైపు వర్షాకాలం ముంచుకొస్తోంది. ఆకాశం ఎప్పుడు మేఘావృతమౌతుందో, ఎప్పుడు వర్షం పడుతుందో తెలియని ఆందోళనకర పరిస్థితి నెలకొంది. వడ్లు కల్లాల మీదనే ఉండిపోతే వర్షానికి తడిసి ముద్దయి తీవ్రంగా నష్టపోతామని రైతులు భయపడుతున్నారు. అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం లేకపోవడంతో, విసిగిపోయిన రైతులు చివరకు తమ సొంత ఖర్చులతో ట్రాక్టర్లను మాట్లాడుకుని ధాన్యాన్ని తరలించుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది.

**సమన్వయ లోపం.. పట్టింపు లేని అధికారులు:**





ధాన్యం సేకరణ ప్రక్రియను పర్యవేక్షించాల్సిన అధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతుల పట్ల అత్యంత నిర్లక్ష్యంగా, బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నారు. వీరి మధ్య కనీస సమన్వయం లేకపోవడం వల్లే ఈ లారీల కొరత ఏర్పడిందని రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో రైతులు పడుతున్న ఇబ్బందులను పట్టించుకునే నాథుడే కరువయ్యాడు.

**ప్రభుత్వానికి రైతుల విన్నపం:**

రెక్కలు ముక్కలు చేసుకుని పండించిన పంట కళ్ల ముందే పాడైపోతుంటే చూడలేకపోతున్నాం. అటు లారీలు రావు, ఇటు వర్షం పడితే కొనేవారుండరు. అందుకే అప్పులు చేసి మరీ సొంతంగా ట్రాక్టర్లు పెట్టి వడ్లను పంపుతున్నాం" అని రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, కొనుగోలు కేంద్రానికి సరిపడా లారీలను పంపి ధాన్యాన్ని వేగంగా తరలించాలని, తద్వారా తమను నష్టాల బారి నుండి కాపాడాలని రైతాంగం డిమాండ్ చేస్తోంది

# తెలంగాణలో భగ్గుమంటున్న ఎండలు

**తీవ్ర ఎండలతో ప్రజల ఇబ్బందులు**



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 21 :**

కరీంనగర్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా భానుడి ప్రతాపానికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉదయం పూట నుంచే ఎండ తీవ్రత అధికంగా ఉండటంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. దీంతో ప్రజల నిత్య దైనందిన జీవనం అస్తవ్యస్తంగా తయారైంది. ముఖ్యంగా కూరగాయలు అమ్మేవారు, కూలీలు, ప్రైవేటు ఉద్యోగులు, ప్రభుత్వ సిబ్బంది, ట్రాఫిక్ పోలీసులు, రోజువారీ పనులు చేసుకునే వివిధ రంగాల్లో కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గురువారం తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లో నమోదైన ఉష్ణోగ్రతలు...దిలావర్‌పూర్, నిర్మల్ 46.5లీజ ధర్మసాగర్, హన్మకొండ 46.4 చొప్పదండి, కరీంనగర్ 46.4 ఓదెల, పెద్దపల్లి 46.4 రాయికల్, జగిత్యాల 46.3 వడ్లకొండ, జనగాం 46.3 పెనుబలి, ఖమ్మం 46.3 కెబి ఆసిఫాబాద్ 46.3 కోటపల్లి, మంచిర్యాల 46.3 బాల్కొండ, నిజామాబాద్ 46.3 జైనద్, ఆదిలాబాద్ 46.2 పినపాక, బి-కొత్తగూడెం 46.2 తొర్రూర్, మహబూబాబాద్ 46.2 కోహెడ, సిద్దిపేట 46.2 మేళ్లచెరువు, సూర్యాపేట 46.2 ఏటూరునాగారం, ములుగు 46.1 కోనరావుపేట, సిరిసిల్ల 46.1 కట్టంగూర్, నల్గొండ 46 నల్లబెల్లి, వరంగల్ 46 మొగులపల్లి, భూపాలపల్లి 45.8

## చామన్ వాలే బాబా దర్గాను సందర్శించిన ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి



**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ మే 21**

ఆదిలాబాద్ పట్టణంలోని వినాయక చౌక్‌లో గల చామన్ వాలే బాబా దర్గాను ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా దర్గా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొని భక్తులతో కలిసి ప్రసాదాన్ని స్వీకరించారు.అనంతరం దర్గా కమిటీ సభ్యులు బోరంచు శ్రీకాంత్ రెడ్డి తో పాటు వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గండ్ర సుజాత,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తన్వీర్ అహ్మద్, పట్టణ అధ్యక్షులు కిజర్ పాషా,దర్గా కమిటీ ప్రతినిధులు, మార్కెట్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సమగ్ర వికాసానికి సమ్మర్ క్యాంపులు ఎంతో దోహదం

### సమగ్ర శిక్ష సహాయ సంచాలకుడు శంకర్



**నారాయణఖేడ్, మే 21:**

విద్యార్థుల మానసిక, శారీరక వికాసానికి సమ్మర్ క్యాంపులు ఎంతో ఉపయోగపడతాయని సంగారెడ్డి జిల్లా సమగ్ర శిక్ష సహాయ సంచాలకుడు శంకర్ అన్నారు. గురువారం నారాయణఖేడ్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపును ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి సెలవులను విద్యార్థులు వృథా చేసుకోకుండా తమలోని సృజనాత్మకతను వెలికితీయాలని సూచించారు. క్రీడలు, చిత్రలేఖనం, యోగా, సంగీతం, బ్యూటీ శిక్షణ వంటి విభాగాల్లో ఉచిత శిక్షణ అందించేందుకు సమ్మర్ క్యాంపులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పిల్లలను క్యాంపులకు పంపించాలని కోరారు. నారాయణఖేడ్‌లో నిర్వహిస్తున్న క్యాంపులో విద్యార్థులు చూపుతున్న ప్రతిభను శంకర్ అభినందించారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష విద్యా పర్యవేక్షణ అధికారి బాలయ్య, కార్యాలయ అధికారి రాజు, మండల విద్యాధికారి విశ్వనాథ్, పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు యాదగిరి, ఉపాధ్యాయులు అశోక్ గౌడ్, రాజయ్య, చంద్రశేఖర్ ఆచార్య, గురునాథ్, ధన్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారులతో కలిసి కర్రె గుట్టలను సందర్శించిన ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్, ఐపీఎస్

**మురుమూరు నుండి తాడపాల వరకు నిర్మిస్తున్న రహదారి పనుల పరిశీలన**

**పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులు ఆదేశాలు..**



**ములుగు జిల్లా వెంకటాపురం మండలం మే21(మీడియా టుడే)**

ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్ ఐపీఎస్ పోలీస్ అధికారులతో కలిసి వెంకటాపురం మండల పరిధిలోని కర్రె గుట్టలను సందర్శించారు. మురుమూరు నుండి పామునూరు, జల్ల, డోలీ మీదుగా తాడపాల వరకు నిర్మాణంలో ఉన్న రహదారి పనులను పరిశీలించారు. రహదారి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, అలాగే పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పకుండా పాటించాలని సంబంధిత కాంట్రాక్టర్‌కు ఆదేశించిన జిల్లా ఎస్పీరహదారి నిర్మాణ పనుల నిమిత్తం రాత్రింబవళ్లు కష్టపడి బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందితో ఎస్పీ మాట్లాడి, వారికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ పర్యటనలో ఏటూరు నాగారం ఏ ఎస్ పి మనన్ భట్ ఐపీఎస్, ములుగు డీఎస్పీ రవీందర్, ఎస్బీ ఇన్స్పెక్టర్ శంకర్, వెంకటాపురం సీఐ రమేష్, వెంకటాపురం ఎస్ఐ తిరుపతి, సిబ్బంది పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ రేగొండ ఎమ్మార్వోకి వినతి పత్రం




**భూపాలపల్లి/ రేగొండ మీడియా టుడే మే 21**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం వరి,మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లో నెలకొన్న తీవ్ర జాప్యం మౌలిక వసతుల లేమి. తరుగు. తేమ. పేరుతో జరుగుతున్న దోపిడిని అరికట్టి యుద్ధ ప్రాతిపదికన రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేపట్టాలని భారతీయ జనతా పార్టీ రేగొండ మండల అధ్యక్షులు బండి శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక రేగొండ ఎమ్మార్వో కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపయ్య కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పోల్సాని తిరుపతిరావు హాజరైనారు వెన్నంపల్లి పాపన్న మాట్లాడుతూ . ఆరుగాలం చెమటోడ్చి. కంటికి రెప్పలా కాపాడుకుంటున్న పంట పండించిన రైతన్న పరిస్థితి రోజురోజుకి దయనీయంగా మారుతుంది అని తమ పండించిన పంటను అమ్ముకోవడానికి కొనుగోలు కేంద్రాల చుట్టూ వారాలు తరబడి తిరుగుతూ రైతులు నరకయాతన అనుభవిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం మరియు ముందస్తు ప్రణాళిక లోపం కారణంగా అన్నదాతలు రోడ్డుపై కూర్చునే పరిస్థితి నెలకొందని వారు పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల్లో తక్షణమే కాంటాలు గన్ని బ్యాగులు, హమాలీలు లారీలను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తెచ్చి ప్రతి గింజను వెంటనే కొనుగోలు చేయాలని. తరుగు. తేమ. మరియు తాలు .పేరుతో రైతులను ఇబ్బంది పెట్టే దళారులపై కొనుగోలులో అవకతవకలకు పాల్పడుతున్న అధికారులపై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చట్టపరమైన. చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాలకు దాన్యం వచ్చిన నెల రోజులు గడుస్తున్నా తినకపోవడం దురదృష్టకరమని. ఇకనైనా కానీ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు మెతుకుపల్లి బుచ్చిరెడ్డి, గన్ రెడ్డి లింగారెడ్డి, వెంకట్ రెడ్డి, బీజేవైఎం జిల్లా నాయకులు కనిపర్తి ఉప సర్పంచ్ గుర్రం రమేష్, కౌడగానే రాకేష్, ఎస్టీ మోర్చా నాయకులు బానోతు రాజేందర్, ఆయా గ్రామాల భూత్ అధ్యక్షులు పొన్నగంటి శ్రీను, పగడాల మనోహర్, గువ్వ సురేష్, పున్నం రఘు, తదితరులు పాల్గొన్నారు

## జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా జరిగిన రాజీవ్ గాంధీ వర్ధంతి

**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన భారతరత్న, మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం పురస్కరించుకొని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగంధర్, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,శాసనసభ మాజీ సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఖాదర్ బాబా, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్, జిల్లా ఎస్ సి సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య, జిల్లా ఓ బి సి సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం,మైనారిటీ జిల్లా అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్ మరియు జిల్లా కాంగ్రెస్ నాయకులు,శ్రేణులతో కలిసి ముందుగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించినారు.అనంతరం మయూరి సెంటర్ నందు గల స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహానికి నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి ఆధ్వర్యంలో నాగండ్ల దీపక్ చౌదరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగంధర్ లతో కలిసి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించినారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ స్వర్గీయ రాజీవ్ గాంధీ గారు నూతన ఆర్థిక ఒ సాంకేతిక సంస్కరణల పితామహులని,అదేవిధంగా యూత్ ఐకాన్ గా అత్యంత పిన్న వయసులో భారతదేశ ప్రధానిగా చేపట్టి దేశ సాంకేతిక ప్రగతికి బలమైన పునాదులు వేసి నేడు మనం అనుభవిస్తున్న డిజిటల్ విప్లవానికి, టెలికమ్యూనికేషన్ రంగానికి ఆయన ఆద్యులని,సాంకేతిక పరిజ్ఞానం భారతదేశ భవిష్యత్ కు అత్యంత అవసరం అని నమ్మి వాటిని ప్రజల చెంతకు చేర్చినదూరదృష్టి గల గొప్ప దార్శనికుడని, అదే విధంగా భారతదేశ ప్రజాస్వామ్యాన్ని అట్టడుగు వర్గాల ప్రజల స్థాయికి చేర్చాలనే లక్ష్యంతో



పంచాయితీరాజ్ వ్యవస్థను బలోపేతంచేసి,యువతకు 18 సంవత్సరాలకు ఓటు హక్కు కల్పించి యువతకు రాజకీయ అవకాశం కల్పించిన ప్రజాస్వామికవాది అని దేశ సమగ్రతకు , ఐక్యతకోసం తన ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహనీయుడని, రాజీవ్ గాంధీ ఆశయాలైన శాంతి,అభివృద్ధి లౌకికవాద సూత్రాలను ముందుకు తీసుకెళ్లటమే మనం వారికిచ్చే నిజమైన నివాళి అని ఈ స్ఫూర్తిదాయకమైన రోజున దేశ అభివృద్ధికి పాటు పడతామని ప్రతిజ్ఞ చేయుంచిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భానోత్ బాలాజీ నాయక్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి కిలారి అనిల్ కుమార్,జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, గజ్జి సూర్యనారాయణ, జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ బండి మాధవరావు, నగర ఓబీసీ సెల్,మైనారిటీ అధ్యక్షులు బాజాల లక్ష్మణ్, షేక్ కైసర్ అబ్బాస్ బేగ్,నగర కాంగ్రెస్ నాయకులు పల్లెబోయిన చంద్రం, శంకర్ నాయక్,జహీర్ భాయ్,ఫజల్,వెంకట్రావు నాయక్,బీరెడ్డి రమేష్,నూకారపు వెంకటేశ్వర్లు,నారపోగు సుదర్శన్,రమణ, బండి నాగేశ్వరరావు,కమతం రామకృష్ణ, షేక్ రషీద్,అష్రఫ్,నాళం సతీష్, సాధే శంకర్, ఆశబోయిన శ్రీశైలం, కాశీని శ్రీనివాస్,బొమ్మ ఉదయ్ ,లక్ష్మీ,ప్రతిభారెడ్డి, భవాని, పుష్ప,చంద్రిక తదితర నాయకులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా నివాళు లర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.

**త్రిపురారం మండలం: నల్లగొండ జిల్లా (మీడియా టుడే)**

త్రిపురారం మండల కేంద్రంలోని భారత మాజీ ప్రధాని ,యువ భారత్ శిల్పి శ్రీ రాజీవ్ గాంధీ గారి వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహిళలు , కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.రాజీవ్ గాంధీ గారి సేవలను స్మరించుకుంటూ దేశ అభివృద్ధికి ఆయన చేసిన కృషిని గుర్తు చేసుకుంటూ ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ గారు భారతదేశానికి నూతన దిశను చూపిన మహానాయకుడు. భారతానికి తగిన సాంకేతికత, ఐటీ విప్లవం యువతలో నూతన ఆశలు నూరిపోసిన వ్యక్తి. గ్రామీణ అభివృద్ధి, విద్య, ఆరోగ్యం



రంగాల్లో ఆయన దూరదృష్టితో అమలు చేసిన పథకాలు ఇవాళా కూడా దేశానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయి.ప్రజాస్వామ్యాన్ని గౌరవించిన రాజీవ్ గాంధీ గారు గ్రామ పంచాయతీ వ్యవస్థను బలపరిచారు. ఆయన చూపిన మార్గాన్ని అనుసరిస్తూ ,కాంగ్రెస్ పార్టీ ఆయన కలలను సాకారం చేయడంలో ముందుండి నడుస్తోంది.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు రాజీవ్ గాంధీ గారి జీవితం స్వప్నాలు దేశాభివృద్ధికి చేసిన సేవలపై ప్రసంగించారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి సమావేశ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బోర్డే హేమంత్ సహదేవరావు

**ములుగు జిల్లా మే21(మీడియా టుడే)**

99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయి సమావేశ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ బోర్డే హేమంత్ సహదేవరావు పరిశీలించారు. గురువారం ములుగు జిల్లా లీలా గార్డెన్ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం ఉదయం 10 గంటలకు నిర్వహించనున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి సమావేశ కార్యక్రమ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించి నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ప్రారంభం నుండి జిల్లా స్థాయిలో వివిధ శాఖల నుండి అనేక కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించామని, వాటన్నింటినీ డాక్యుమెంటరీ రూపంలో ప్రదర్శించాలని సూచించారు. ప్రతి శాఖకు సంబంధించిన ప్రగతి పై పది నిమిషాల సమాచారం సిద్ధం చేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకాలు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రూ.500 కే సబ్సిడీ గ్యాస్



సిలిండర్, గృహజ్యోతి, సన్న రకం వరికి బోనస్, చేయూత పెన్షన్లు, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, ఇందిరా మహిళా శక్తి బ్యాంక్ లింకేజీ, వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరలు, కొత్త రేషన్ కార్డుల లబ్ధిదారుల వివరాలు సభలో వివరించాలని తెలిపారు.సాధించిన విజయాలపై శాఖలు ద్వారా సమాచారం ఇవ్వాలని, లబ్ధిదారుల అభిప్రాయాలు, అనుభవాలు చెప్పడం వంటివి జిల్లా స్థాయి సభలో నిర్వహించాలని అన్నారు. ఇప్పటి దాకా అమలు చేస్తున్న కార్యక్రమాలపై చర్చించాలని, భవిష్యత్తో చేపట్టనున్న పనులపై వివరించాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లా స్థాయి సభను విజయవంతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావు, ఆర్డీవో వెంకటేష్,తహసిల్దార్ విజయభాస్కర్, ఎంపీఓ రహీం సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ నివాసంలో ఘనంగా వేముల మారయ్య పుట్టినరోజు వేడుకలు

**వేముల మారయ్యను శాలువాతో ఘనంగా సత్కరించిన కేటీఆర్**

**కుటుంబ సభ్యులతో కలిసి కేటీఆర్ ఆశీర్వాదం తీసుకున్న ఆటో యూనియన్ అధ్యక్షుడు వేముల మారయ్య**

**ఉప్పల్, మే 6 (మీడియా టుడే ప్రతినిధి):**



తెలంగాణ ఆటో మోటార్ డ్రైవర్స్ ట్రేడ్ యూనియన్ (బి ఆర్ టి యు) రాష్ట్ర అధ్యక్షుడు వేముల మారయ్య పుట్టినరోజు సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులతో కలిసి భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా వేముల మారయ్య పుట్టినరోజు పురస్కరించుకుని కేటీఆర్ ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం స్వీట్లు తినిపించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేముల మారయ్య కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వైరా బిఆర్ఎస్ ఇన్చార్జిగా ఆర్ జె సి కృష్ణ

**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**



ఖమ్మం : రాష్ట్రంలో బిఆర్ఎస్ సభ్యత్వ నమోదు డిజిటల్ ప్రక్రియను వేగవంతం చేసేందుకు పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కీలక నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలకు పార్టీ పరంగా ఇన్చార్జీలను ప్రకటిస్తూ గురువారం అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో భాగంగా వైరా నియోజకవర్గ ఇన్చార్జి గా ఆర్ జె సి కృష్ణను నియమించారు. నియోజకవర్గంలో డిజిటల్ సభ్యత్వాన్ని విజయవంతం చేయాలని ఆర్ జె సి కృష్ణకు సూచనలు ఇచ్చారు. వైరా ఇన్చార్జిగా నియమించినందుకు ఆర్ జె సి కృష్ణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## యువకుడి బలవన్మరణం



**రాయికల్-మీడియా టుడే-మే 21:**

రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామానికి చెందిన మంగళారపు లక్ష్మణ్(29) ఆత్మహత్య చేసుకొని మృతి చెందినట్లు ఏఎస్సై దేవేందర్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం లక్ష్మణ్ గత కొంతకాలంగా స్థిరమైన ఉద్యోగం లేక...పెళ్లి సంబంధాలు కుదరక పోవడంతో జీవితంపై విరక్తి చెంది బుధవారం రాత్రి ఇంట్లో ఉరి వేసుకుని మృతి చెందినట్లు తెలిపారు. మృతుని తండ్రి మంగళారపు లింగన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై తెలిపినారు.



## చీకటిలోనే స్నానాలు

**రాయికల్-మీడియా టుడే-మే 21:**

రాయికల్ సామూహిక స్మశాన వాటికలో మున్సిపల్ అధికారులు పూర్తి స్థాయిలో లైట్లు ఏర్పాటు చేయకపోవడంతో దహన సంస్కారాలకు వెళ్లిన వాళ్లు చీకటిలోనే స్నానాలు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. గురువారం బ్రహ్మానందం అనే వ్యక్తి మృతి చెందగా...సెల్ ఫోన్ లైట్ల వెలుగులో స్నానాలు చేయాల్సిన పరిస్థితి వచ్చింది. స్నానాల గదులలో చెట్లు, చెత్త చెదారం ఉండటంతో విష పురుగుల బారిన పడే ప్రమాదం ఉందని....మున్సిపల్ అధికారులు స్పందించి రాత్రి వేళ దహన సంస్కారాలకు వచ్చే వారికి ఇబ్బంది కలుగకుండా ఉండేందుకు స్మశాన వాటికలో పూర్తి స్థాయిలో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## కారుఅదుపు తప్పి కల్వర్టును ఢీకొన్న కారు.. ఇద్దరికీ తీవ్ర గాయాలు

**చిన్నంబావి మీడియా టుడే మే 21**



చిన్నంబావి మండల పరిధిలోని చిన్నదగడ గ్రామ సమీపంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. వనపర్తి నుంచి పెబ్బేరు మీదుగా స్వగ్రామమైన చుక్కపల్లికి వెళ్తున్న టీఎస్ 09 ఈఆర్ 7999 నంబర్ గల కారు అదుపు తప్పి కల్వర్టును బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న రమేష్‌బాబు, ఆయన భార్య అనిత తీవ్రంగా గాయపడ్డారు. ఇద్దరి కాళ్లు విరిగినట్లు సమాచారం. ప్రమాద సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన వారికి ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం వారిని మెరుగైన చికిత్స కోసం వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయాన్ని ఈఎంటీ మేకల శ్రీధర్, పైలెట్ రాఘవేందర్ తెలిపారు. ప్రమాద ఘటనపై సమాచారం అందిన వెంటనే వేగంగా స్పందించి బాధితులను ఆసుపత్రికి తరలించిన అంబులెన్స్ సిబ్బందిని దగడపల్లి గ్రామస్తులు అభినందించారు.

## రాజీవ్ గాంధీ ఆశయాలు యువతకు స్ఫూర్తి - బోరంచు శ్రీకాంత్ రెడ్డి

**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాబాద్ మే 21**



రాజీవ్ గాంధీ ఆశయాలు యువతకు చాలా స్ఫూర్తి దయాకం అని ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డిబోరంచు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. గురువారం మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆదిలాబాద్ పట్టణంలోని డీసీసీ కార్యాలయంలో అయాన ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ కాంగ్రెస్ నేషనల్ కోఆర్డినేటర్ కుసుమ్ ఆలం, డీసీసీ అధ్యక్షుడు నరేష్ జాదవ్, మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష, మాజీ టీపీసీసీ జనరల్ సెక్రటరీ గంగ్రత్ సుజాత తో కలిసి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ ఆధునీకరణకు, యువత సాధికారతకు రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. సమాచార సాంకేతిక రంగ అభివృద్ధికి ఆయన వేసిన బాటే నేటి భారతదేశ పురోగతికి పునాది అని తెలిపారు. యువత రాజీవ్ గాంధీ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

**అనంతగిరి ఏప్రిల్ 21 మీడియా టుడే -:**



కోదాడ-ఖమ్మం ప్రధాన రహదారిలో తమ్మర చేపల మార్కెట్ సమీపంలో ఓ వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. మృతుడి నోటిలో నుంచి నురుగు రావడంతో ఫిట్స్ లా లేక, అనారోగ్యం లేదా ఇతర కారణాలతో మృతి చెందినట్లు అనుమానాలు వ్యక్తమవు తున్నాయి. ఘటనపై సమాచారం అందుకున్న అనంతగిరి మండలం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. మృతుడి పూర్తి వివరాలు, మరణానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

## ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్, అల్పాహారం పంపిణీ చేసిన సర్పంచ్ కేతపాగ జయమ్మ లక్ష్మయ్య



**చిన్నంబావి మీడియా టుడే మే 21**

పెద్దమారూర్ గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను గురువారం సర్పంచ్ కేతపగ జయమ్మ లక్ష్మయ్య సందర్శించారు. ఎండల తీవ్రత దృష్ట్యా కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అల్పాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి కూలీకి చేతినిండా పని కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఎండలు అధికంగా ఉండటంతో కూలీలు ఉదయం వేళల్లోనే పనులకు హాజరై 10 గంటలలోపు పనులు ముగించుకునేలా చూడాలని సూచించారు. పని ప్రదేశాల్లో త్రాగునీటి సౌకర్యం తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. గ్రామంలోని అధిక సంఖ్యలో ప్రజలు ఉపాధి హామీ పనుల్లో పాల్గొని పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉపాధి హామీ పనుల వద్ద కూలీలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన వసతులు కల్పించాలని, హాజరు వివరాలు, పనుల కొలతలు కచ్చితంగా నమోదు చేయాలని అధికారులకు సూచించారు. పని ప్రదేశాల్లో నీడ, త్రాగునీరు వంటి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి బి.శ్రీనివాసులు, ఉపసర్పంచ్ నరేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హనుమంతరావు, కే.లక్ష్మయ్య, కల్వకోలు ఉషెనయ్య, గడ్డం నరహరి, సురేందర్ నాయుడు, మూలే రామకృష్ణ, సురేష్, గడ్డం నరసింహ, మద్దిలేటి శివ, శివకృష్ణ, వెంకటేశ్వర్లు, నారాయణరావు, బత్తుల వెంకటరాముడు, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమంతో పాటు అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

**రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి**

**రూ.4.02 కోట్లతో 3.6 కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన**

**తెల్దారుపల్లిలో ఇప్పటికే 9 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలు అమలు**



**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**

ఖమ్మం : ఎదులాపురం మునిసిపల్ ప్రాంతం తెల్లారుపల్లిలో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ప్రజల సంక్షేమంతో పాటు అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి తెలిపారు. ఏదులాపురం మున్సిపాలిటీ 14వ వార్డు పరిధిలోని తెల్దారుపల్లి నుంచి ఖమ్మం- కోదాడ రోడ్డు వరకు వయా రాముడు చెరువు మార్గంలో 4 కోట్ల 2 లక్షల వ్యయంతో చేపట్టనున్న 3.6 కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణ పనులకు రాష్ట్ర మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి ముందుకు సాగుతోందన్నారు. తెల్దారుపల్లి ప్రాంతంలో ఇప్పటివరకు సుమారు 9 కోట్లతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసినట్లు తెలిపారు. 4 కోట్ల 2 లక్షల వ్యయంతో 3.6 కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణ పనులకు నేడు శ్రీకారం చుట్టినట్లు మంత్రి తెలిపారు. ఈ రోడ్డు నిర్మాణంతో ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డుల జారీ వంటి పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. గురుకులాల్లో డైట్ ఛార్జీలను 40 శాతం పెంచడంతో పాటు కాస్మొటిక్ ఛార్జీలను 200 శాతం పెంచినట్లు తెలిపారు. యువతకు 72 వేల ఉద్యోగాలు కల్పించామని, రైతులకు 2 లక్షల వరకు రుణమాఫీ అమలు చేశామని మంత్రి పేర్కొన్నారు. సన్న ధాన్యానికి 500 రూపాయలు బోనస్ అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర కేబినెట్ సమావేశంలో కొత్త ఆసరా పెన్షన్లపై నిర్ణయం తీసుకోనున్నట్లు మంత్రి వెల్లడించారు. అనంతరం లబ్ధిదారులకు ఇంటి స్థలం అప్పగింత పట్టా ధృవీకరణ పత్రాలను మంత్రి, జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎదులాపురం మునిసిపల్ చైర్ పర్సన్ అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, ఎదులాపురం మునిసిపల్ కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఈ పంచాయతీ రాజ్ వెంకట్ రెడ్డి, ఆర్డీఓ శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీ భవన్‌లో ఘన నివాళులు

**- రాజీవ్ గాంధీ ఆశయాల సాధనకే కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంటుంది : కవ్వంపల్లి సత్యనారాయణ**



**ఉప్పల్, మే 21 (మీడియా టుడే ప్రతినిధి):**

స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి, భారతరత్న రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్ గాంధీ భవన్‌లో ఘన నివాళి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, దళిత విభాగ నాయకులు పెద్ద ఎత్తున హాజరై రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఆర్ మోహన్, అధికార ప్రతినిధి, టీపీసీసీ ఎస్సీఎల్ కోఆర్డినేటర్ ఆరెపల్లి రాజేందర్, గడ్డం శ్రీనివాస్ తదితర దళిత విభాగ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, రాజీవ్ గాంధీ ఆధునిక భారత నిర్మాణ శిల్పి అని పేర్కొన్నారు. దేశాన్ని ఇరవై ఒకటో శతాబ్దం వైపు తీసుకెళ్లిన దూరదృష్టి గల నాయకుడిగా ఆయన సేవలను కొనియాడారు. దేశంలో సమాచార సాంకేతిక రంగ అభివృద్ధికి పునాది వేసింది రాజీవ్ గాంధీనేనని తెలిపారు. కంప్యూటర్ వ్యవస్థను దేశానికి పరిచయం చేసి యువతకు సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి తీసుకువచ్చిన మహానేత అని అన్నారు. 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించి యువతకు రాజకీయ హక్కులను అందించిన ఘనత రాజీవ్ గాంధీదేనని పేర్కొన్నారు. గ్రామీణాభివృద్ధే దేశాభివృద్ధి అన్న నమ్మకంతో పంచాయతీరాజ్ వ్యవస్థకు బలమైన పునాదులు వేసి గ్రామ స్వరాజ్య సాధనకు కృషి చేశారని తెలిపారు. దేశ సమగ్ర అభివృద్ధి, సాంకేతిక విప్లవం, గ్రామీణ స్వయంపాలన, యువత సాధికారత కోసం రాజీవ్ గాంధీ చేసిన సేవలు భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ రాజీవ్ గాంధీ ఆశయాల సాధనకే కట్టుబడి ఉంటుందని తెలిపారు.

## మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకి ఘన నివాళి

**ఫరూక్ నగర్ మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద నివాళులు..**

**కార్యక్రమంలో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు**



**రంగారెడ్డి జిల్లా మీడియా టుడే ప్రతినిధి మే21**

ప్రధానమంత్రిగా దేశాన్ని సాంకేతికంగా ఎంతో ముందుకు నడిపి ప్రజలలో తనదైన ముద్ర వేసిన మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ నాయకులు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ తోపాటు కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున తరలివెళ్లి ఫరూక్ నగర్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల వద్దగల రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దేశానికి ఆయన అందించిన సేవలు, దేశం కోసం చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వాం, వైస్ చైర్మన్ అందే మోహన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, పట్టణ అధ్యక్షుడు నలమోని శ్రీధర్ సీనియర్ నేతలు ఆగిర్యాల కృష్ణారెడ్డి, గంగన్న గూడ దామోదర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాయికల్ శ్రీనివాస్, పురుషోత్తం రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, కౌన్సిలర్ల రాజు నాయక్, మురళి మోహన్ అప్పి , పెంటయ్య, దిలీప్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నేతలు దంగు శ్రీనివాస్ యాదవ్, ఇబ్రహీం, జితేందర్ రెడ్డి, ఆగిర్ రవి కుమార్ గుప్తా, శ్రీను నాయక్, జాంగారి రవి, మధవులు యాదవ్, జమాల్ పూర్ చందూలాల్, ముభరక్ ,జెపి జయప్రకాష్, దాకం మనీష్,సర్పంచులు శ్రీనివాస్, ఆర్ బాబు నాయక్ , రమేష్, సింగిల్ విండో చైర్మన్ లు అశోక్, పద్మరావు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరణాకర్, నేతలు సయ్యద్ ఖదీర్, లింగారెడ్డి గూడ అశోక్, నడి కూడ యాదగిరి యాదవ్, మధుర పూర్ శ్రీనివాస్, చేగురు శ్రీశైలం, సీతారాం, మంగ మధు, బుడ్డ నర్సింహులు, ఎలికట్ట శ్రీశైలము, మోహన్ నాయక్, వినయ్ గౌడ్, సుమన్ నాయక్, మార్గం రాజేష్ రోమియో రమేష్, మహబూబ్, శ్రీనాథ్, మహేందర్, విర్లపల్లి అన్వర్, ఆర్ల యాదయ్య, జుట్టు అనిల్, కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఆల్కాపూర్ టౌన్‌షిప్, ప్రశాంతి నగర్ కాలనీకి చెందిన కార్తిక్ EAPCET లో 30వ ర్యాంక్ సాధించడం ఎంతో గర్వకారణం.



**రంగారెడ్డి జిల్లా మీడియా టుడే ప్రతినిధి మే21**

ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ కస్తూరి నరేందర్ గారు, పార్టీ అధ్యక్షుడు జితేందర్ గారు, కిరణ్ గారు, పురుషోత్తం గారు, యలాల నరేష్ గారు, ముత్యాలు గారు కలిసి కార్తిక్ వారి తల్లిదండ్రులను స్వయంగా కలిసి అభినందించి, భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్తిక్ సాధించిన ఈ ఘనత యువతకు ఆదర్శంగా నిలవాలని కోరుకుంటూ, అతని ఉన్నత భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఉట్నూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి వేడుకలు



**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ మే 21**

ఉట్నూర్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నిర్మల్ డిసిసి అధ్యక్షులు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ గారి 35వ వర్ధంతి ఘనంగా నిర్వావహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పులు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు దాసండ్ల ప్రభాకర్ మాట్లాడుతూ భారత దేశంలో మొట్ట మొదటిగా టెక్నాలజీ ని పరిచయం చేశారని,సమాచార సాంకేతిక పితామహుడిగా పేరు పొందారు అన్నారు. యువత రాజకీయాల్లో రాణించాలి అని, ఆయన ఆకాంక్షించారు, దేశ భవిష్యత్ కోసం గాంధీ కుటుంబం త్యాగాలు చేసింది అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నిసార్, ఆర్టీఏ మెంబర్ దూట రాజేశ్వర్ జిల్లా కాంగ్రెస్ నాయకులు ఇక్బాల్, భాగ్యలక్ష్మి,జగదీష్ ,ఎస్పీ రెడ్డి, మహేందర్,తిరుపతి ,తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే శంకర్ చేతుల మీదగా కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు అందజేత

రంగారెడ్డి జిల్లా మీడియా టుడే ప్రతినిధి మే21



షాద్‌నగర్ నియోజకవర్గం లోని గూడూరు గ్రామానికి చెందిన మంగలి అర్చన రఘుపతి విజయలక్ష్మి లక్ష్మయ్య అమీనా మహమ్మద్ జహంగీర్ కుటుంబ సభ్యులకు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను షాద్నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ ఆధ్వర్యంలో షాద్నగర్ లోని క్యాంప్ ఆఫీస్ దగ్గర చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు నిరుపేదలకు ఎల్లప్పుడూ కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు గ్రామ సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కొత్తూరు మండల అధ్యక్షుడు శేఖర్ రెడ్డి అంబాటి ప్రభాకర్ గూడూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కల్వకోలు సిద్ధులు గౌడ్ మరియు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# రామయ్యపల్లిలో వేగంగా ఈ-కేవైసీ ప్రక్రియ - సర్పంచ్ మూల మంగ మల్లేశం

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, మే 21 (మీడియా టుడే ):



ధర్మారం మండలం రామయ్యపల్లి గ్రామంలో చేయూత పథకం కింద ఫించన్ పొందుతున్న లబ్దిదారుల ఈ-కేవైసీ ప్రక్రియ కొనసాగుతోంది. గ్రామ సర్పంచ్ మూల మంగ మల్లేశం, పంచాయతీ కార్యదర్శి శైలజ రాణి నేరుగా లబ్ధిదారుల ఇండ్లకు వెళ్లి ఫేస్ రికగ్నిషన్ ద్వారా ఈ-కేవైసీ ప్రక్రియను పూర్తి చేస్తున్నారు. వేసవి ఎండలు మండుతున్న నేపథ్యంలో లబ్దిదారులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా స్వయంగా వారి ఇండ్ల వద్దకే వెళ్లి ఈ-కేవైసీ నిర్వహిస్తున్నామని గ్రామ సర్పంచ్ మూల మంగ, కార్యదర్శి శైలజ రాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ జిల్లాల్లో నకిలీ ఎరువుల ముఠా గుట్టు రట్టు

**60 నకిలీ ఎరువుల బస్తాలు, కార్, బైక్, సెల్ ఫోన్లు, బిల్ బుక్స్ స్వాధీనం**

**నల్గొండ జిల్లాకు చెందిన ప్రధాన నిందితుడిపై జైనథ్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు**

**ఇద్దరిపై కేసు,అరెస్టు, రిమాండ్**

**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ మే 21**



ఆదిలాబాద్ జిల్లాల్లో నకిలీ ఎరువుల ముఠా గుట్టును రట్టు చెషారు జిల్లా పోలీస్ యాత్రాంగం ఈ సందర్బంగా 60 నకిలీ ఎరువుల బస్తాలు, కార్, బైక్, సెల్ ఫోన్లు, బిల్ బుక్స్ జైనాథ్. పోలీస్ల స్వాధీనం చెసుకున్నారు .నల్గొండ జిల్లాకు చెందిన ప్రధాన నిందితుడిపై జైనథ్ పోలీస్ స్టేషన్లో కేసు చెసి ఇద్దరిపై అరెస్టు, రిమాండ్. చెషారు. జైనథ్ మండలం కంట గ్రామం మరియు చందా గ్రామానికి వెళ్లే రహదారి సమీప ప్రాంతాలలో నకిలీ ఎరువుల నిల్వ, విక్రయాలపై జైనథ్ పోలీసులు దాడులు నిర్వహించి భారీగా నకిలీ ఎరువులను స్వాధీనం చేసుకున్నట్లు జైనథ్ సీఐ జి శ్రావణ్ తెలిపారు.ఈ కేసులో నిందితుల వివరాలు 1) ఎపురి కృష్ణయ్య ం/శీ నరసింహ, నివాసం: గనూరిపల్లి, నాంపల్లి మండలం, నల్గొండ జిల్లా.2) బట్ట మహేందర్ ం/శీ అశోక్, నివాసం: కంట గ్రామం, జైనథ్ మండలం.అనే వ్యక్తులను నిందితులుగా గుర్తించినట్లు తెలిపారు.విచారణలో ప్రధాన నిందితుడు ఎపురి కృష్ణయ్య తన స్నేహితులతో కలిసి ఎరువుల వ్యాపారం నిర్వహిస్తున్నట్లు, నల్గొండ జిల్లాలో ఎరువుల విక్రయాలకు లైసెన్స్ ఉన్నప్పటికీ ఆదిలాబాద్ జిల్లాలో అనుమతి లేకుండానే నకిలీ ఎరువులను విక్రయిస్తున్నట్లు తెలిపారు. అధిక లాభాల కోసం జై కిషన్ ఆర్గానిక్ ఆర్గో టెక్నాలజీస్ పేరుతో నకిలీ ఎరువులను తీసుకువచ్చి, జైనథ్ మండలంలోని రైతులను లక్ష్యంగా చేసుకొని బట్ట మహేందర్ ద్వారా గత రెండు నెలలుగా విక్రయాలు చేస్తున్నట్లు తెలిపాడు.రైతులకు మార్కెట్ ధర కంటే తక్కువకు ఎరువులు విక్రయిస్తూ ఒక్కో బ్యాగ్‌కు రూ.1000 నుండి రూ.1200 వరకు వసూలు చేసినట్లు, ఇప్పటి వరకు సుమారు 400 బ్యాగులు విక్రయించినట్లు విచారణలో వెల్లడైంది అని తెలిపారు. నిందితుడు చందా గ్రామం వెళ్లే రోడ్డుదగ్గర గోదాం అద్దెకు తీసుకొని అందులో నకిలీ ఎరువులను నిల్వ ఉంచినట్లు గుర్తించారు.దాడుల సందర్భంగా (60) నకిలీ ఎరువుల బస్తాలు, ఒక ఖౌూ కార్, ఒక హీరో గ్లామర్ మోటార్ సైకిల్, ఆపిల్, రియల్ మీ సెల్ ఫోన్లు, (6) బిల్ బుక్స్ స్వాధీనం చేసుకొని జప్తు చేసినట్లు తెలిపారు.నకిలీ ఎరువుల వల్ల పంట దిగుబడి తగ్గడమే కాకుండా భూమి సహజ సారాన్ని కోల్పోయే ప్రమాదం ఉందని, రైతులు తప్పనిసరిగా బిల్లులు తీసుకొని ధృవీకరించిన డీలర్ల వద్ద నుంచే ఎరువులు కొనుగోలు చేయాలని జైనథ్ సీఐ జి శ్రావణ్ సూచించారు.ఎలాంటి సమాచారమైన వెంటనే పోలీసులకు తెలియజేయాలని తెలిపారు.

# ఉద్యమకారులకు ఇండ్ల స్థలాలు మరియు పెన్షన్ ఇవ్వాలి



**ఆసిఫాబాద్, మే21( మీడియా టుడే ):**

తెలంగాణ ఉద్యమకారులకు ఇండ్ల స్థలాలు ,పెన్షన్ ఇవ్వాలని తెలంగాణ ఉద్యమకారుల కమిటీ కన్వీనర్ కొండ్ర రాజేశ్వర్ అన్నరు, గురువారం జిల్లాకేంద్రలోని అమరవీరుల స్థూపం వద్ద పత్రిక విలేకరుల సమావేశంలో తెలంగాణ మలిదశ తొలిదశ ఉద్యమకారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఉద్యమకారుల జీవితాలను బాగు చేయడానికి 679 జీవో ప్రకటించడం శుభ పరిణామం. అదేవిధంగా తొలి మలిదశలో పాల్గొన్న ఉద్యమకారులను వెంటనే ఆదుకోవాలని పెన్షన్ స్కీం అమలు చేయాలని 25000/-,250 గజాల ఇంటి స్థలము ఉచిత బస్సు పాసు హెల్త్ కార్డు మంజూరు చేయాలని అన్నరు, ఇది సమావేశంలో 1969 లో తెలంగాణ ఉద్యమం లో పాల్గొన్న ఉద్యమకారుడు మోతి రాజన్న. పాల్గొని నాటి అనుభవాలను వివరించారు ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, కనుకయ్య, జియా బాయ్, నాగరాజ్ పొన్నాల నారాయణ, శ్రీకాంత్, జాడీ అశోక్ పాల్గొన్నారు జిల్లా ఉద్యమకారుల కన్వీనర్ కొండ్రా రాజేశ్వర్ .

# ఐపీఎల్ మ్యాచ్ సందర్భంగా ఉప్పల్ పరిసరాల్లో భారీ ట్రాఫిక్ ఆంక్షలు

**- మే 22న మధ్యాహ్నం 12 గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు డైవర్షన్లు అమలు**



**ఉప్పల్, మే 21 (మీడియా టుడే ప్రతినిధి):** భారత ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)--2026 క్రికెట్ మ్యాచ్‌లలో చివరి మ్యాచ్ మే 22న ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరగనున్న నేపథ్యంలో ఉప్పల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో భారీ ట్రాఫిక్ డైవర్షన్లు అమలు చేయనున్నట్లు మల్కాజ్గిరి ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.సన్‌రైజర్స్ హైదరాబాద్ -- రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య జరిగే మ్యాచ్‌కు భారీగా ప్రేక్షకులు హాజరయ్యే అవకాశం ఉండటంతో మధ్యాహ్నం 12 గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు నాగోల్ -- హబ్సిగూడ, ఉప్పల్ జంక్షన్, బోడుప్పల్ -- అంబర్‌పేట్, రామంతాపూర్ మార్గాల్లో ట్రాఫిక్ రద్దీ ఉండే అవకాశం ఉందని పేర్కొన్నారు.లారీలు, డంపర్లు, ట్రక్కులు, టిప్పర్లు, వాటర్ ట్యాంకర్లు, ఆర్ఎంసీ వాహనాలు, జేసీబీలు, ఐచర్ వాన్లు, ప్రైవేట్ బస్సులు, ట్రాక్టర్లు తదితర హెవీ వాహనాలకు ప్రత్యేక డైవర్షన్లు అమలు చేస్తామని వెల్లడించారు.ఘట్‌కేసర్ నుంచి ఉప్పల్ వైపు వచ్చే హెవీ వాహనాలను మెహఫిల్ హోటల్ వద్ద నుంచి నాగోల్ -- ఎల్‌బీనగర్ వైపు మళ్లించనున్నట్లు తెలిపారు. ఎల్‌బీనగర్ నుంచి వచ్చే వాహనాలను నాగోల్ మెట్రో స్టేషన్ వద్ద యూటర్న్ తీసుకుని బోడుప్పల్ -- చెంగిచెర్ల -- చెర్లపల్లి మార్గంలో పంపించనున్నట్లు పేర్కొన్నారు.తార్నాక, హబ్సిగూడ, రామంతాపూర్ ప్రాంతాల నుంచి ఉప్పల్‌కు వచ్చే హెవీ వాహనాలను నాచారం -- ఎన్ఎఫ్‌సీ రోటరీ -- చెర్లపల్లి -- ఘట్‌కేసర్ మార్గాల్లో మళ్లించనున్నట్లు తెలిపారు.ఉప్పల్ జంక్షన్ వద్ద ఎలివేటెడ్ కారిడార్ పనులు కొనసాగుతున్న కారణంగా వరంగల్ రహదారి కొంతమేర మూసివేయబడిందని, సికింద్రాబాద్ నుంచి వరంగల్ వెళ్లే వాహనాలను సర్వే ఆఫ్ ఇండియా -- బీరప్పగడ్డ -- బోడుప్పల్ -- ఘట్‌కేసర్ మార్గంలో పంపిస్తున్నట్లు వెల్లడించారు.వరంగల్ నుంచి హైదరాబాద్ వచ్చే హెవీ వాహనాలు ఘట్‌కేసర్ వద్ద ఓఆర్ఆర్ ఎక్కి అబ్దుల్లాపూర్‌మెట్ -- ఎల్‌బీనగర్ మార్గంలో రావాలని, హైదరాబాద్ నుంచి వరంగల్ వెళ్లే వాహనాలు హయత్‌నగర్ -- అబ్దుల్లాపూర్‌మెట్ ఓఆర్ఆర్ మార్గాన్ని వినియోగించాలని సూచించారు.మ్యాచ్ సందర్భంగా మొత్తం ఐదు ప్రధాన పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పెంగ్విన్, టీజీఐఏఎల్ఏ, డీఎస్ఎల్ ఓపెన్ ప్రదేశం, మోడర్న్ బేకరీ ప్రాంతాల్లో సాధారణ ప్రేక్షకులకు పార్కింగ్ సౌకర్యం కల్పించగా, స్టేడియం లోపల ఉన్న ఏ గ్రౌండ్ పార్కింగ్‌ను కేవలం వీవీఐపీ, వీఐపీ పాస్ హోల్డర్లకు మాత్రమే అనుమతిస్తామని పేర్కొన్నారు.చెల్లుబాటు అయ్యే పాస్ లేని వాహనాలను ఈకే మినార్, ఎల్‌జీ గోదాం చెక్‌పోస్టుల దాటి అనుమతించబోమని పోలీసులు స్పష్టం చేశారు.ప్రజలు తమ ప్రయాణాలను ముందుగానే ప్రణాళిక చేసుకుని వీలైనంతవరకు ఆర్టీసీ బస్సులు, మెట్రో రైలు వంటి పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ వినియోగించాలని మల్కాజ్గిరి ట్రాఫిక్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# ప్రమాదాన్ని మర్చిపోదామా... "మనకెందుకులే" అని ఊరుకుందామా

**- కార్మికుల రక్షణ, సంస్థ మనుగడ, ఉత్పత్తి లక్ష్యాలపై యూనియన్ల వైఖరి ఏంటి?**


**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,మే21(మీడియా టుడే):**

గనుల్లో వరుసగా జరుగుతున్న ప్రమాదాలు, భారీ యంత్రాల దగ్ధ ఘటనలు, సాంకేతిక లోపాలపై చర్చ జరుగుతున్నా కొద్ది రోజుల తర్వాత అవన్నీ మరిచిపోవడం పరిపాటిగా మారుతోందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రమాదం జరిగిన వెంటనే ఆందోళనలు, చర్చలు, విచారణలు మొదలవుతున్నా... కాలక్రమేణా విచారణ సాగుతుంది అనే మాటకే పరిమితమవుతుంది.ఒక యంత్రం దగ్ధమైతే అది కేవలం ఆస్తి నష్టమే కాదు... సంస్థ ఉత్పత్తి సామర్థ్యం, కార్మికుల భద్రత, భవిష్యత్ పనితీరుపై కూడా ప్రభావం చూపే అంశం. అయినప్పటికీ "మనకెందుకులే" అనే భావనతో వదిలేస్తే భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం అయ్యే అవకాశం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి ఇదిలా ఉండగా, గనుల్లో జరిగే ప్రమాదాలపై పూర్తి స్థాయి సాంకేతిక విశ్లేషణ, రక్షణ పరమైన సమీక్ష అవసరమనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ప్రమాదం జరిగిన తర్వాత కారణాలు ఏవి? ఎలాంటి పరిస్థితుల్లో మంటలు చెలరేగాయి? భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఎలాంటి చర్యలు తీసుకోబోతున్నారు? అనే అంశాలపై స్పష్టమైన నివేదిక రావాల్సిన అవసరం ఉందని కార్మికులు పేర్కొంటున్నారు. ఉత్పత్తి లక్ష్యాల సాధనతో పాటు భారీ యంత్రాలకు అవసరమైన మెయింటెనెన్స్, భద్రతా వ్యవస్థలు, ముందస్తు తనిఖీలకు కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం ఈ ఘటనపై విచారణ కొనసాగుతుండగా, పూర్తి నివేదిక వెలువడిన తర్వాత అసలు కారణాలు ఏంటన్నది తేలే అవకాశం ఉంది.

**యూనియన్ల స్పందన ఎక్కడ..మౌనమెందుకు?**

**కార్మికుల కోసం యూనియన్లు ఏ దిశగా అడుగులు వేస్తాయి?**

కార్మికుల హక్కులు, రక్షణ, సంక్షేమం కోసం పనిచేస్తున్నామని చెప్పుకునే యూనియన్లు ఇప్పుడు ఏ వైఖరి తీసుకుంటాయి? ప్రమాదం జరిగిన తర్వాత కేవలం సానుభూతి ప్రకటనలకే పరిమితం అవుతున్నాయి.పూర్తి స్థాయి సాంకేతిక విచారణ, రక్షణ వ్యవస్థల సమీక్ష, భారీ యంత్రాల మెయింటెనెన్స్‌పై సమగ్ర నివేదిక కోతీఆల్సిన అవసరం ఉన్నా ... యూనియన్లు యాజమాన్యానికి తొత్తులుగా మారుతున్నాయన్న అన్న ప్రశ్నలు కార్మికుల్లో వినిపిస్తున్నాయి.కార్మికుల ప్రాణ భద్రత విషయంలో యూనియన్లు పోరాడల్సింది పోయి పరిహారం కోసం చర్చలు జరపడం,భీమా డబ్బులు వర్తిస్తాయి అనే ఆలోచనతో కార్మికుల పటేల్ నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నాయి.రక్షణ లోపాలు ఉంటే వాటిపై అధికారులను నిలదీయాల్సిన యూనియన్లు భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సంయుక్త సమావేశాలు, రక్షణ సమీక్షలు కోరుతాయా? లేక ఈ ఘటన కూడా కొద్ది రోజుల చర్చకే పరిమితం అవుతుందా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.ప్రమాదం జరిగాక స్పందించడం ఒకటి... ప్రమాదం జరగకుండా ముందే చర్యలు తీసుకోవడం మరోటి. కార్మికుల రక్షణ, భారీ యంత్రాల భద్రత, అత్యవసర వ్యవస్థల పనితీరు, ముందస్తు తనిఖీలపై యూనియన్లు ఎలాంటి అజెండాతో ముందుకు వస్తాయో ఇప్పుడు కార్మిక వర్గాలు గమనిస్తున్నాయి




కార్మికుల హక్కులు, రక్షణ, సంక్షేమం కోసం పనిచేసే యూనియన్లు ఈ అంశాలపై ఎలాంటి కార్యాచరణ చేపడతాయి? ప్రమాదాలపై పూర్తి స్థాయి విచారణ కోరుతాయా?భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు జరగకుండా ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటాయి అన్నది ఇప్పుడు కార్మిక వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.సంస్థ మనుగడకు ఉత్పత్తి ఎంత ముఖ్యమో... కార్మికుల రక్షణ కూడా అంతే ముఖ్యం.సంస్థ అభివృద్ధి, ఉత్పత్తి లక్ష్యాల సాధనలో కార్మికులే ప్రధాన బలం. ఉత్పత్తి పెంపు, లక్ష్యాల సాధన కోసం భారీ యంత్రాలు, సాంకేతిక వనరులు ఎంత అవసరమో... వాటిని నడిపే కార్మికుల రక్షణ కూడా అంతే అవసరం. రక్షణ లేని ఉత్పత్తి, స్థిరమైన అభివృద్ధికి దోహదం చేయదన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

**ఉత్పత్తి లక్ష్యాల సాధనకు ముందుగా భద్రతా వ్యవస్థల బలోపేతం అవసరం.**


2026--27 ఉత్పత్తి లక్ష్యాల సాధన కోసం సంస్థ ముందుకు సాగుతున్న వేళ, భారీ యంత్రాల నిర్వహణ, ముందస్తు తనిఖీలు, రక్షణ వ్యవస్థలు, అత్యవసర స్పందన ఏర్పాట్లపై మరింత దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని కార్మికులు అభిప్రాయపడుతున్నారు.కోట్ల రూపాయల యంత్రం దగ్ధమైతే అది ఆస్తి నష్టం మాత్రమే కాదు... భవిష్యత్‌లో మరింత అప్రమత్తంగా ఉండాలనే సందేశం కూడా.ఉత్పత్తి లక్ష్యాల సాధన ఎంత ముఖ్యమో... కార్మికుల ప్రాణ భద్రత కూడా అంతే ముఖ్యమన్న విషయాన్ని మరచిపోకూడదు. యూనియన్లు, అధికారులు, కార్మికులు కలిసి ఈ ఘటనపై సమగ్రంగా చర్చించి భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

# ఐపీఎల్ ప్రేక్షకులకు పోలీసుల కీలక సూచనలు

**- ఫేక్ టికెట్ వెబ్‌సైట్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక**

**ఉప్పల్, మే 21 (మీడియా టుడే ప్రతినిధి):**

ఉప్పల్ రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో నిర్వహించనున్న ఐపీఎల్ మ్యాచ్‌కు హాజరయ్యే ప్రేక్షకులు నిర్ణీత సమయానికి కనీసం గంట ముందుగానే స్టేడియానికి చేరుకోవాలని పోలీసులు సూచించారు. ప్రేక్షకులు తమకు కేటాయించిన సీట్లలో ముందుగానే కూర్చోవాలని తెలిపారు.జొమాటో డిస్ట్రిక్ట్ యాప్‌లో అందుబాటులో ఉన్న గూగుల్ మ్యాప్ సదుపాయాన్ని ఉపయోగించి తమ గేటు, సీట్ నంబర్‌కు సులభంగా చేరుకోవచ్చని పేర్కొన్నారు. స్టేడియం పరిసరాల్లో ఏర్పాటు చేసిన సైన్ బోర్డులను తప్పనిసరిగా ఫాలో కావాలని సూచించారు.సైన్ బోర్డులపై ఉన్న క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేసి గూగుల్ మ్యాప్ ద్వారా సంబంధిత గేటుకు



సులభంగా చేరుకోవచ్చని వెల్లడించారు.టికెట్ల విక్రయాల పేరుతో కొన్ని ఫేక్ వెబ్‌సైట్లు పనిచేస్తున్నట్లు పోలీసుల దృష్టికి వచ్చిందని, ప్రేక్షకులు అలాంటి మోసపూరిత వెబ్‌సైట్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించుకునేందుకు స్టేడియంలో ఎమర్జెన్సీ ఎగ్జిట్ మ్యాప్ ప్రదర్శించామని తెలిపారు. ఎలాంటి అత్యవసర పరిస్థితులు ఎదురైనా వెంటనే డయల్ 100కు కాల్ చేసి పోలీసుల సహాయం పొందాలని సూచించారు.

# మోదీ కొత్త టీంలో అరుణమ్మ?

**భారీ ఎత్తున మార్పులు, చేర్పులు - పోటీలో ఈటల, అర్వింద్ సైతం**



**రంగారెడ్డి జిల్లా మీడియా టుడే మే21**

తెలంగాణ బీజేపీలో కీలక అప్డేట్. కేంద్ర మంత్రివర్గ విస్తరణ దిశగా కసరత్తు జరుగుతోంది. ప్రధాని మోదీ కేబినెట్ లోని అందరు మంత్రులతో ఈ రోజు భేటీ కానున్నారు. అందరూ ఢిల్లీలో ఉండాలని నిర్దేశించారు. ప్రభుత్వం- పార్టీలో కీలక మార్పుల దిశగా అడుగులు వేస్తున్నారు. తెలంగాణలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల పైన గురి పెట్టిన బీజేపీ.. అందుకు అనుగుణంగా నిర్ణయాలకు సిద్ధం అవుతోంది. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిని ఢిల్లీలో అందుబాటులో ఉండాలని సూచించింది. కేంద్ర కేబినెట్ లో తెలంగాణ నుంచి మార్పులు - చేర్పులు ఖాయంగా కనిపిస్తోంది. కేంద్ర కేబినెట్ ప్రక్షాళనకు రంగం సిద్దం అవుతోంది. తెలంగాణ నుంచి కీలక మార్పులు జరిగే అవకాశం కనిపిస్తోంది. ప్రస్తుతం కేంద్ర కేబినెట్ లో దాదాపు 30 మంది మంత్రులకు ఉద్వాసన తప్పదనే చర్చ జరుగుతోంది. కొందరికి పార్టీ బాధ్యతలు అప్పగించనున్నారు. వచ్చే ఏడాది ఎన్నిక లు జరిగే రాష్ట్రాలకు ప్రాధాన్యత దక్కనుంది. తెలంగాణ నుంచి ప్రస్తుతం కిషన్ రెడ్డి, బండి కేంద్ర మంత్రులుగా ఉన్నారు. వీరిలో ఒకరిని పార్టీ సేవలకు వినియోగించుకునే ఆలోచనలో పార్టీ అధి నాయకత్వం ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. అదే విధంగా తెలంగాణ సామాజిక - రాజకీయ సమీకరణాలను పరిగణలోకి తీసుకొని మరో ఇద్దరికి కొత్తగా అవకాశం ఇస్తారని తెలుస్తోంది. పార్టీకి చెందిన సీనియర్ నేతకు గవర్నర్ పదవి ఇవ్వటం దాదాపు ఖాయమైంది. కొత్తగా మంత్రుల రేసు లో డీకే అరుణ, ఈటల రాజేందర్, ధర్మపురి అర్వింద్ ఉన్నారు. అయితే.. బండి సంజయ్ మంత్రి గా కొనసాగితే అర్వింద్ కు అవకాశం ఉండదని చెబుతున్నారు. అదే విధంగా కిషన్ రెడ్డికి పార్టీ బాధ్యతలు అప్పగిస్తే డీకే అరుణకు మంత్రిగా ఛాన్స్ దక్కుతుందని అంచనా వేస్తున్నారు. ఈటల రాజేందర్ సైతం మంత్రి పదవి రేసులో ఉన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా మార్పులు చేర్పులు ఉండనున్నాయి. ఇక.. ప్రధాని మోదీ తెలంగాణ పైన ప్రత్యేకంగా ఫోకస్ చేసారు. బండి సంజయ్ స్థానం పైన ఉత్కంఠ కొనసాగుతోంది. బండి సంజయ్ కు పార్టీ బాధ్యతలు అప్పగిస్తే ప్రయోజనం ఉంటుందనే అంచనాలు ఉన్నాయి. అయితే, తాజా ఘటనల వలన బండి పైన ఎలాంటి ప్రభావం ఉండదని పార్టీ నేతలు స్పష్టం చేస్తున్నారు. కాగా.. కిషన్ రెడ్డిని కొనసాగిస్తే.. శాఖ మార్పు ఉంటుందని ఢిల్లీ నేతల సమాచారం. అయితే.. ప్రస్తుతం ఉన్న ఇద్దరు మంత్రుల సంఖ్య మార్పులు.. చేర్పులతో మూడుకు చేరుతుందని చెబుతున్నారు. దీంతో.. ఈ రోజు ఢిల్లీలో ప్రధాని మోదీ మంత్రులతో భేటీ తరువాత.. తాజా ఆలోచనల పైన పూర్తి స్థాయిలో స్పష్టత వచ్చే అవకాశం కనిపిస్తోంది.

# కరివిరాలలో నిమ్మ తోటకు అగ్నిప్రమాదం

**నడిగూడెం,మే 21 (మీడియా టుడే)-:**

నడిగూడెం మండల పరిధిలోని కరివిరాల గ్రామ శివారులో గురువారం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. కుందూరు రమణారెడ్డికి చెందిన నిమ్మ తోటలో సుమారు 20 నిమ్మ చెట్లు కాలిపోయినట్లు బాధితుడు తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తులు పొలానికి నిప్పు పెట్టడంతో మంటలు వ్యాపించి నిమ్మ తోటకు అంటుకున్నాయని పేర్కొన్నారు. ఈ ఘటనలో సుమారు రూ.2 లక్షల మేర నష్టం వాటిల్లినట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.



Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103